సంస్థాపకులు
కీ॥శే॥ వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి. లీలావతి
రాఘవయ్య

జులై 1981

సంపుటి 19 | సంచిక 6

విషయసూచిక


ఈ నెల నవలానుబంధం


శారద

రచన: పి. వరలక్ష్మి

ముఖచిత్రం : చిరంజీవి; వెనకఅట్ట : పర్వీన్‌బాబీ

జ్యోతి, 1-8-4/1/1 చిక్కడపల్లి, హైదరాబాదు 500 020
సంవత్సర చందా (ప్రత్యేక సంచికతో సహా) రు. 50


లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
ఎంచుకుంటారు.
లిమ్కా మీ ఇంటిల్లిపాదినీ రంజింపజేసే అన్ని వేళలా
మీ సేదతీర్చే పానీయం—ఇంటా, బయటా కూడా
ఈతకొట్టి పైకొచ్చాక,
ఇష్టంతో తాగేది లిమ్కా.
బాక్సింగ్ వీరులు మెచ్చే
లిమ్కా వారికి నచ్చే
సైకిలు తొక్కే సమయం,
లిమ్కా పానం రసమయం.
పిక్నిక్ సరదా కిలకిల
లిమ్కా నవ్వుల గలగల
Limca
కేంటీన్ కబుర్ల సమయంలో,
మెదులును లిమ్కా మదిలో.
లిమ్కా
నిమ్మ కాయ నీరులా మజా నివ్వగల పానీయం


ప్రేమకానుక
కె. రాఘవేంద్రరావు
వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని

అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత




ఇతర అన్ని డిటర్జెంట్ బార్‌లకంటే ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది.

నీలి రంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 9 A/80 Tel

కొందరే
మహానుభావులు
కొందరికే.....



తొలిమాట

ప్రస్తుతం మహానుభావుల సంఖ్య తగ్గిపోతోంది. సాంఘిక సేవ సాగించకుండా దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌నీ, విరిసిన మందారాన్ని చెట్టుకుంచకుండా నర్గీస్‌నీ, గంగా ఝురీ సమాన మృదంగ దివ్యనాదం నుంచి పాల్‌ఘాట్ మణి అయ్యర్‌నీ, రాజకీయంనుంచి రాజారామ్‌నీ తీసుకెళ్ళిపోయింది కాలం నిర్దాక్షిణ్యంగా.


ఈ మధ్య జంటనగరాల్లో ఎండల్లాగే గూండాలు మండి పడ్డారు-కారణాంతరాలచేత గూండాలకి విశ్రాంతి దొరికింది. ఇదిలావుంటే "శాంతములేక సౌఖ్యములే" దన్నారని ఓ పాతికమంది గోండులు హుష్‌కాకి అయ్యారు. ఎక్కడ, ఎప్పుడు, ఏం జరుగుతుందో గప్‌చిప్....


ధరలు శతఘ్నుల్లా పేలిపోతున్నాయి న్యూస్‌ప్రింట్ ధర కనుచూపు మేర దాటి ఎదిగి పోయింది. పబ్లిషింగ్ అండ్ ప్రింటింగ్‌కు సంబంధించిన సమస్త ధరలూ ఎదిగి కూర్చున్నాయి. ఈ పరిస్థితిలో "జ్యోతి" ధర ఆగష్టు సంచిక నుంచి 4రూ॥లు చేయక తప్పడంలేదు. అంచేత మీ అందరి సహకారాన్ని కోరుతోంది జ్యోతి.

ఇక పదండి ముందుకు....



నిర్మాతలు
కె.మురారి · విజయబాపినీడు
సంగీతం
కె.వి.మహదేవన్
దర్శకత్వం
ఎస్.శ్రీనివాసరావు


పిరికివాళ్ళకు ప్రేమించే హక్కులేదు
ప్రేమ కోరేది త్యాగాన్ని
ఒక బంధం కోసం ఎన్నో సంబంధాల్ని
తెంచుకోవాల్సి వస్తుంది
ఒక మనసు కోసం ఎన్నో మనసుల్ని
బాధ పెట్టాల్సి వస్తుంది
ఆ సాహసం ఉన్నప్పుడే
ప్రేమ సహవాసం అవుతుంది
జ్యోతిచిత్ర



ఉత్తరాలు

'చీమ మనుషులు' చాలా బాగుంది. చదువుతున్నంత సేపూ రచయిత శ్రీ కె. చిరంజీవి ఈకథకు క్లయిమాక్స్ ఎలా ఇచ్చి వుంటారు? అనే ఉత్సుకతతో చదివానూ అంటే నమ్మండి. కథ చిత్రీకరణ చాలా బాగుంది. ఇక ఈ నెలలో మిగిలిన కథలలో "అరవింద' గారి 'ఎందుకిట్లా జరిగింది' కథలో భార్యా భర్తల్లో ఏ ఒక్కరిలో 'అహంకారం' తలెత్తినా వారి జీవితాలు నాశనం అవుతాయి అంటూ చక్కగా వివరించారు. ఈ నెలనుంచి ప్రారంభం అయిన "డబ్బు టుది పవర్ ఆఫ్ డబ్బు" మొదట్లోనే బాగుంది. ఈ సమాజంలో మనిషి తనప్రక్కవారి బలహీనతలపై ఆడుకొంటూ, వాళ్ళ బాధలను అవసరానికి ఆధారంచేసుకొని డబ్బుఎలా సంపాదిస్తున్నాడో రచయిత శ్రీయండమూరి చక్కగా వివరిస్తున్నారు.

యస్. పురుషోత్తమ్ దాసు
పాలకొల్లు

ఈసారి రాజ్యలక్ష్మి ముఖ చిత్రం స్మార్ట్‌గా వుంది. క్రితం నాలుగయిదు నెలల నుంచి మీరు ముఖచిత్రాల పట్ల చూపిస్తున్న శ్రద్ధ ప్రశంసనీయం. ఈసారి మా అభిమాన రచయిత "యండమూరి" గారి "సీరియల్" ప్రారంభించినందుకు థాంక్స్. మొదటి భాగం ఏమంత ఎట్రాక్షన్‌గా లేకున్నా ఇకముందు ఇంట్రెస్టింగ్‌గా వుంటుందని మాకు తెలుసు. కవితలు మినీ కథలు ఎక్కువగా అందిస్తున్నందుకు సంతోషం!


విజేంద్రనాథ్ ప్రసాద్.
ఆదోని.

జ్యోతి జూన్ సంచికలో ప్రచురింపబడ్డ "హింస" కథ బాగుంది. యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్ "డబ్బు టు ది పవర్ ఆఫ్ డబ్బు" కొత్తపంథాలో మొదలయింది. హింస కథలో చెప్పడానికి నిజం బాగుంటుంది. ఆచరణలో పి. శ్రీనివాస శాస్త్రి చాలా చక్కగా వివరించారు. "పెట్టుబడీ-లాభమూ" కథలో వ్యాపారం కోసం స్త్రీని ఎలాదోచుకుంటున్నారు, వారిమంచి చెడ్డలు సంబంధంలేనట్లుగా వుంటుందని వివరించారు రచయిత కంఠంనేని రాధాకృష్ణమూర్తిగారు.

కళాసన శ్రీ సప్తగిరి
ఆదోని

'జూన్' జ్యోతిలో చేతవెన్నముద్ద (వాకాటి) "మార్టిన్ లూథర్ కింగ్" వంటి అహింసాయుధుని నీగ్రోజాతి నైతిక విలువలకై పోరాడిన శాంతి సింహాన్ని, గాంధీజీతో పోల్చడం చాలా సముచితంగాఉంది. నవలానుబంధం "చీమ మనుషులు"-పాత కథే అయినా కొత్తదనాన్ని చూపించి, పోలీసుశాఖ తీరు తెన్నులను సంస్కరించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదన్న సత్యాన్ని చెప్పిన రచయిత-కె. చిరంజీవి గారికి నాధన్యవాదాలు. ప్రత్యేక బహుమతి పొందిన రెండుకథలు వాస్తవానికి దగ్గరగా ఉండి క్షణం నన్ను సంఘంలో ఒక పౌరుడుగా నిలవేసినవి.

బి. మల్లి.
చింతలపూడి.



అతడికి 3 నెలలు నిండాక, పాలు మాత్రమే ఇస్తే సరిపోదు

మీ పాపాయికి కావలసినది ఫారెక్స్

పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

3 నెలల వయస్సు-ఘన ఆహారం ప్రారంభించవలసిన సమయం.

3 నెలలు నిండాక, పాపాయి పెరిగే అవసరాలకు కేవలం పాలు మాత్రమే సరిపోవు. పాపాయి చురుకుగా, తొందరగా పెరుగుతూంటాడు. అంచేత కేవలం పాలు ఇవ్వగలిగే వాటికన్నా ఎక్కువ కాలరీలు మరియు ఐరన్ అతడికి కావాలి. పాలు తాగడాన్ని తగ్గించి, హెచ్చు కాలరీలు ఇచ్చేదీ, నమలడం అలవాటు చేసేదీ అయిన ఘన ఆహారం పాపాయికి అవసరం.

డాక్టర్లు ఫారెక్స్ ఎందుకు సిఫార్సు చేస్తారు?

ఘన ఆహారాలు ప్రారంభించడం కోసం, ప్రత్యేకంగా తయారుచేయబడిన ఆహారం ఫారెక్స్. దీనిలో కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, కాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు ఉన్నాయి. పాపాయి పెరుగుదలకు అత్యావశ్యకమైన ఐరన్ కూడా ఫారెక్స్‌లో పుష్కలంగా వుంది. వీటన్నిటివల్లా ఫారెక్స్, పాపాయి సంపూర్ణమైన పెరుగుదలకు ఆదర్శవంతమైన ఘన ఆహారం.



డాక్టర్లు సిఫార్సు చేస్తారు ఫారెక్స్

[illegible] సంపూర్ణమైన పెరుగుదల కోసం పాపాయికి ఆదర్శవంతమైన ఘన ఆహారం

[illegible]

శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ గారి సీరియల్ "డబ్బు" మొదటిలోనే మమ్మల్ని ఎంతో ఆ కట్టుకొంటూంది.

డబ్బుతో నిర్మించబడే ఈ కుత్సిత లోకంలో డబ్బుకుగల విలువ ఎంతో చాలా చక్కగా నిరూపిస్తున్నారు రచయిత-వారి రచనలో.

—యాదవ్. ఎల్కె
మంథని.

సభలు-సమావేశాలు

కళాకృతి పండగ

ఈ మధ్యనే కళాకృతి కొల్లూరుల్లో సాంస్కృతిక ఉత్సవం జరుపుకుంది.

శ్రీ సుంకర అప్పారావు, శ్రీ మన్నె ఉమామహేశ్వరరావు, శ్రీ డా॥ కొత్తపల్లి రామకృష్ణారావు గారు వేదిక నలంకరించారు. కళాకృతి ఎంబ్లమ్‌ని ఆవిష్కరించారు రామకృష్ణారావుగారు.

శ్రీ వాసు కళారంగం విలువల గురించి ప్రసంగించారు. శ్రీ రామకృష్ణారావు గారు కాలేజీ ఆవశ్యకత గురించీ, కళపట్ల యువకుల దృక్పథం గురించీ మాట్లాడారు. కళాకృతి కోశాధికారి శ్రీ వెంకటేశ్వర్లు కళాకృతి లక్ష్యాలని సాధించిన తీరును వివరించి, సహాయకార్యక్రమం గురించికూడా వివరించారు. డా॥ రామకృష్ణారావు గారికీ, సుంకర అప్పారావుగారికీ సన్మానం జరిగింది.

ఆ సందర్భంలో కాలేజిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుయిన బీద విద్యార్థి సహాయార్థం ఇవ్వదలచిన సహాయాన్నీ, ప్రణాళికనూ వివరించారు శ్రీ సుధాకర్, కళాకృతి తరఫున.

అనంతరం సినీ నటులు శ్రీ రాళ్ళపల్లి చే "ముగింపు లేనికథ" నాటక ప్రదర్శన జరిగింది—ఆయన కళాకృతి జ్యోతిని వెలిగించారు వేదికపై.

శ్రీ వెంకటేశ్వర్లు సన్మానితులకూ, ఆహ్వానితులకూ, కళాకారులకూ కృతజ్ఞతలు చెప్పారు.

సాహితీ వనంలో భావచిత్ర పుష్పం

పువ్వులేనితోట, ఇమేజరీలేని కావ్యం నిస్సారం-ఆధునిక సాహిత్యంలో ఇమేజరీ పాత్ర, ప్రయోజనం, ఆవిర్భావం చెప్పటం కష్టసాధ్యం - కారణం ఇమేజరీకీ, మెటఫర్ కీ, సిమిలీకీ, సింబల్ కీ, వ్యాఖ్యం చెయ్యడంలో అతి సూక్ష్మమైన పరిధులున్నాయి.

కాగా, చేతనత్వంలోంచీ, అచేతనత్వంలోంచీ వచ్చే మానసిక రూప నిర్ణయం సులభంగాదు. నిజానికి సర్రియలిస్ట్ ఆకృతీ సింబలిస్ట్ ఆకృతీ అవగాహనలో తప్పించి ప్రత్యక్షరూపంలో ఇదమిద్ధం తేల్చడం మానసిక స్థాయికి గడు ప్రశ్న - ఈ విషయాన్నంతటినీ విశదంగా వివరించిన శ్రీ 'సుధామ' గారికి ఉస్మానియా యూనివర్సిటీ వారు ఎం. ఫిల్ పట్టా ఇచ్చారు. ఆధునిక సాహిత్యంలో ఇమేజరీ శ్రీ ధామ్ చేసిన ఉత్తమ కృషి - ఉత్తమ ఫలితం. సాహితీ విలువల గురించి తపనపడేవారు తెలుసుకోతగ్గ కృషి ఆ పుస్తకం.

"నాటక రచన పోటీలు"

'ఇండియన్ నేషనల్ థియేటర్, (హైదరాబాదు) వారు నాటక రచనల పోటీ నిర్వహిస్తున్నారు.

ఉత్తమ నాటక రచనకు మొదటి బహుమతి 1116/-
రెండవ బహుమతి 516/-
రచనలు చేరవలసిన ఆఖరు తేది 25-7-81. మిగతా వివరాలకు

ఇండియన్ నేషనల్ థియేటర్స్
1-1-338/111 వివేక్ నగర్
హైదరాబాదు-10 కి రాయండి.

తెలుగు సినీ పత్రికారంగంలో అగ్రగామి

జ్యోతిచిత్ర


కన్నుల కింపైన వర్ణ
చిత్రాలతో

కవ్వించి నవ్వించే
సెట్సుపై కబుర్లతో

ముచ్చట గొలిపే
తారల ముచ్చట్లతో

ఇంటింటా
తారాతోరణంగా
వెలువడుతున్న
రంగుల హరివిల్లు






చిరంజీవి కాట్రగడ్డ రవీంద్రనాథ్ టాగూర్ (లక్ష్మీచిత్ర-సికిందరాబాద్)
చి॥ సౌ॥ గీతాపావని (శ్రీ జగదీస్ చంద్రబోస్-లక్ష్మీఫిలింస్ - సికింద్రాబాద్
మేనేజర్ గారి పుత్రిక) తో వివాహం జరిగినప్పటి చిత్రం.



శ్రీ డి. రామానాయుడుగారు, లక్ష్మణరావుగారు తెలుగు టాకీ ఛాయా
చిత్రం ప్రారంభోత్సవం చేసిన సందర్భం


మనోహరమైన
సరికొత్త రూపంలో...
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
ఇప్పుడు
20 గ్రాం, 40 గ్రాముల
రెండు నాజూకయిన
ట్యూబ్‌లలో పాండ్స్
వ్యానిషింగ్ క్రీమ్ *
బయటకు సన్నగా కనిపిస్తే లోపల తక్కువ క్రీమ్ వున్నట్లు అర్థంకాదు. 70 గ్రాం, 40 గ్రాం, 20 గ్రాం సైజ్‌లలో జాడీలు వస్తున్నాయి. అందమైన అట్టపెట్టెలో వస్తున్న ఈ జాడీలు విరగవు మరియు తేలికయినవి.
మీ చర్మాన్ని ఎప్పుడు మృదువుగానూ, నున్నగానూ, తాజాగాను వుంచేటట్లు పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ అందించే వాగ్దానం. అది ఎప్పుడు కాపాడుతున్నది.
* కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది.
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
HTM-PIL-2474

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

మల్లాది సుబ్బమ్మ



'పురుషులందు పుణ్య పురుషులు వేరయా' అన్నట్లు మనిషిగా జన్మించిన దుర్గాబాయ్ మహామనీషిగా పరిఢవిల్లారు. తన జీవితాని కొక సార్థకత గడించిన విదుషీమణి. 72 సం॥రాల జీవితరంగంలో 60 సం॥రాలు (డైమండ్ జూబ్లీ) సంఘసేవ కంకితంచేసి జీవితానికి గణ్యత గడించిన అపూర్వ సాధ్వీమ తల్లి దుర్గాబాయ్‌గారు బ్రతికినా, పోయినా ఏనుగులాంటి మహోన్నత శిఖరాన్నధిష్టించిన మాననీయురాలామె.

ఆంధ్ర మహిళాసభ స్థాపించినా, వయోజనవిద్యా కార్యక్రమం చేపట్టినా, సోషల్ వెల్‌ఫేర్ బోర్డు వ్యవస్థాపకులైనా ప్లానింగు కమీషన్ సభ్యురాలైనా రాజ్యాంగ నిర్ణయసభ మెంబరైనా ఆమె ధ్యేయం, లక్ష్యం స్త్రీ జనాభ్యుదయాన్నే కాంక్షించేది. చట్టరీత్యా స్త్రీల హక్కుల కోసం బ్రతికినన్నాళ్ళూ పోరాడింది. హిందూకోడ్ బిల్లును కరపత్ర స్వామీజీతో పాటు స్త్రీలు సైతం వొద్దని పోరాడినప్పుడు ఆ పేనల్ చైర్మన్‌గా వుండి హిందూ మ్యారేజి యాక్టు, హిందూ సక్‌సెషన్ యాక్టు, హిందూ ఎడాప్షన్ యాక్టులు చాలా పట్టుదలతో పాస్ చేయించిన దయాశీలి దుర్గాబాయమ్మ. పట్టుదలతో ఆమె స్థాపించిన మహిళాసభ భవనాలు శాఖోపశాఖలైనై. ఆమె ఒక కామధేనువైంది ఆశ్రితులకు.

తన 24వ ఏట విద్య ప్రారంభించి లా పాసై క్రిమినల్ లాయరుగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదనా గడిస్తున్న సమయంలో నెహ్రూ పిలిచి ప్లానింగు కమీషన్‌లో సోషల్ సర్వీసెస్ బాధ్యత ఆమె కప్పగించారు. వెంటనే 4 కోట్లు సంపాయించి రాష్ట్రశాఖలు పెట్టి అనాథలకు భర్తృవిహీనలకు, భర్తృతిరస్కృతులకు కండెన్స్‌డ్ కోర్సులు, చేతిపనులు, నర్సింగు కోర్సు పెట్టి వారిభవిష్యత్తుకు బాటలు వేసింది. స్వచ్ఛందసంస్థలనుగుర్తించి బోర్డు ద్వారా సహాయ సహకారాలందించింది. అనేక సంఘాలు స్థాపించి కార్యకర్తలను నియమించింది. వార్ని చిత్తశుద్ధి, కార్యదక్షత కలవార్నిగా తీర్చిదిద్దేది. ఆమెతో పని చెయ్యాలంటే కత్తిమీదసాము; అదొక మహదవకాశం కూడాను. వ్యక్తిలో శక్తి, నిజాయితీని ఇట్టే పసిగట్టేది. ఆమె

ఆధిపత్యంలో 4 కండెన్స్‌డ్ కోర్సులు నడపటం వల్లనే నా బోంట్లకు ఉత్సాహం సేవా దృక్పథాల లవడ్డాయేమో? ఆమె నాదర్శంగా ఆమె ఏకలవ్య గురుత్వంలో అనేకమంది వయోజనులం డిగ్రీ హోల్డర్సుగా మలచబడ్డాం. ఆమె ఎవరికీ లొంగదు. అందర్నీ లొంగతీసుకునే నిపుణత, శక్తి ఆమెలో వున్నై. స్వార్థం లేదు కనుక చందాలు, గ్రాంట్లు కుప్పతిప్పలుగా వచ్చి పడేవి. మర్రిచెట్టు క్రింద మరో మొక్క బ్రతకదు. కాని దుర్గాబాయమ్మ ఎందరెందరోన్నో కార్యరంగంలోకి దింపింది. వార్ని సహ కార్యకర్తలంటూ అభిమానించేది.

సంఘసేవతోపాటు సంస్కరణ కార్యక్రమాలు చేపట్టేది. తాను పూర్తి సంస్కరణ వివాహం చేసు కొన్నది. తన తల్లికి 25వ ఏట వైధవ్యం వచ్చినప్పుడు ఆమె తల వెంట్రుకలు తియ్యాలని పట్టుబట్టిన సనాతనులపై ధ్వజమెత్తి మీకెవరిచ్చారీ అధికారం అని పోరాడి మాన్పించిందా దుర్నీతిని.

ఆ రోజుల్లో కాకినాడలో దేవదాసి వృత్తి అమల్లోవుండేది. వార్ని పిలిపించి ఈ నీచ జీవనాధారాన్ని మాని చేతి వృత్తులలో జీవించమని, హితబోధ చేసింది. వారు గాంధీని స్త్రీల సభకు తెప్పించమని కోరినప్పుడు, గాంధీని 5నిముషాలు మాట్లాడమని కోరింది. 5వేలు ఇస్తే గాంధీని పంపుతామని బులుసు సాంబమూర్తిగారు అన్న వెంటనే వెళ్ళి 5వేలు చందాలు సంపాయించి ఇచ్చింది. ఆనాడుగాంధీ 50 ని.లు ఉపన్యసిస్తే దుర్గాబాయ్ తర్జుమాచేశారు. తర్వాత గాంధీ దక్షిణదేశ మీటింగులన్నీ ఈమె చేత తర్జుమా చేయబడ్డాయి.

14 సం॥గల దుర్గాబాయి కాంగ్రెస్ వాలంటీరుగా గేటువద్ద నిలబడి నెహ్రూను ఉసుం ఇమ్మని దబాయిస్తే కొండా వెంకటప్పయ్య 'మొండిపిల్ల' అని వెళ్ళిటిక్కెట్టు తెచ్చాడట. జీవితాంతం పిసరంత బంగారం



పట్టు చీరె ధరించని ఆ నిరాడంబర జీవి ఎదుట ఎవరేనా నగలతో పోవాలంటే హడలుపుట్టుకొచ్చేది. దేశస్వాతంత్ర్యానికై 3 సం॥ కారాగార శిక్షను అనుభవించింది.

77 లో దేశముఖ్ గారికి జబ్బుచేసి బొంబేలో వున్నప్పుడు "CHINTAMANI AND I" అనే స్వీయచరిత్ర వ్రాసింది. "ఈ జీవితం చాలా శాశ్వతమైనదని మాకు తెలుసు. ఈ కొద్దికాలంలో చిత్తశుద్ధితో బాధితులకు సహాయం చెయ్యాలనేదే మా ధ్యేయం. బాహ్య శత్రువులతో పోరాటం తేలిక. కాని అంతః శత్రువులైన కామ, క్రోధ, లోభాలను సాధించుటకై పోరాటం సాగించాలి. ఇందుకోసం జీవితకాలమంతా కృషి చేస్తున్నామని రెండవ సూత్రంగా వ్రాశారు.

"మీరేదైనా తలపెడితే దానికి కాలం కలిసి రావాలని, భగవంతుని అనుగ్రహం వుండాలనుకుంటారా?" అని ఒక ఇంటర్వ్యూలో అడిగినప్పుడు

"భగవంతుడెక్కడున్నాడు తల్లీ! నాకు అంతరాత్మే వుంది. ఏదైనా ప్రయత్నంచేసే

దానిలోనే నా నమ్మకం. పని చేసుకుంటూ పోవాలి. కాని ఫలితం కొరకు బాధపడ రాదు. నే చెయ్యగలిగిందంతా చేసానను కునేదాన్ని. నా ప్రయత్నంలో లోపం లేనప్పుడు, నా సంకల్పం మంచిదైనప్పుడు, నా కో వర్కర్స్ అంతా కలిసి చేస్తే మనం సాధించలేనిదిలేదు. సాధించలేదంటే అది మన ప్రయత్నలోపమే" అంటూ చాలా నిష్కామిగా సమాధానం చెప్పారు. కొన్ని రచనలు ముఖ్యంగా సోషల్ వర్కర్స్ చదవాల్సినవి రచించారు- మధుర జైల్లో ఆమెను క్రిమినల్ ప్రిజనర్స్‌తో వుంచారు. అప్పుడామె వారి కష్టాలకు కన్నీరు కార్చేదట. తన ప్రక్క సెల్‌లో మరణశిక్షఅమలుకు ముందు రాత్రి వుంచేవారట. ఆ స్త్రీల ఆర్తనాదాలు విని హృదయం ద్రవించి తల్లడిల్లి పొయ్యేదాన్నని వ్రాశారు.

స్వాతంత్ర్య సమర వీరాంగన, త్యాగమూర్తి, సంఘ సంస్కర్త, ఆంధ్రమహిళా సభ వ్యవస్థాపకులు సంఘసేవా ధురణ, విద్యాపిపాసి, స్త్రీ జన సేవా కార్యకర్త పద్మవిభూషణ, శ్రీమతి దుర్గాబాయ్ స్మృతికి జోహార్లు.

ఆమె ఈ దేశంలో పుట్టటం ఆమె దురదృష్టం: మన అదృష్టం. మరోదేశమైతే నోబుల్ బహుమానమిచ్చేవారు. ఇప్పుడైనా ఆపని చెయ్యాలి. ఆమె శిలా విగ్రహాలు ప్రతిష్ఠించే కన్నా ఆమె తుది కోర్కెలైన నిరక్షరాస్యతా నిర్మూలన, ప్రతిగ్రామానికొక డాక్టరు, గ్రామస్తులకు మొబైల్ హెల్త్ సర్వీసులను మనం పట్టుపట్టి నెరవేర్చగల్గితే గొప్పసేవచేసినవారం కాగలం. అదే వార్ని గౌరవించటం. జయంతులు, వర్ధంతులు జరిపేకన్నా వారి అడుగుజాడల్లో నారీలక్ష్యాలను నెరవేర్చటం మన ప్రథమ కర్తవ్యం. వాటికై మనమంతా పూనుకోగల స్థాయిరావాలి—రాగలమని ఆశిద్దాం. ■

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు
డబ్బు

(గత సంచిక తరువాయి)

గాంధీ చెప్పినదంతా వార్డ్‌బోయ్ శ్రద్ధగా విన్నాడు. ఆతరువాత కారుదగ్గిర నిలబడ్డ హారిక వద్దకు వెళ్ళాడు.

"గుడ్ ఈవెనింగ్ మాడమ్"

హారిక తలెత్తి చూసింది. మాట్లాడలేదు.

"మీ అమ్మగారికి తగ్గిపోతుంది. పర్లేదు."

ఆ సమయంలో ఆమాత్రం మాటసాయపు అవసరం చాలా వున్నట్టు ఆమె "థాంక్స్" అంది అస్పష్టంగా.

"మీ అమ్మగారికి స్వస్థత తొందరగా చేకూరాలని మీతరఫున దేముణ్ణి ప్రార్థిస్తారు ఆయన" అన్నాడు వార్డ్‌బోయ్. ఆమాటలు ఆమె విని ఆశ్చర్యంగా తలతిప్పి చూసింది. చీకట్లో గాంధీ, మొహాన్ని కాళ్ళమీదకు మరింత లోపలికి దాచుకున్నాడు. పాపుల్ని రక్షించే క్రిస్టియన్ ఫాదర్ లాకనుపించేడు ఆమె కళ్ళకి అతడు.

వార్డ్‌బోయ్ "దేముడితో డైరెక్టుగా మాట్లాడే దివ్యవాణి ఆయనకున్నది" అన్నాడు "....ఈ సమయంలో ఆయన ఇక్కడ వుండటం మన అదృష్టం."

చూసిరమ్మంటే కాల్చివచ్చే దూతలంటే ఎలా వుంటారో గాంధీకి తెలుస్తోంది. ఈ వార్డ్‌బోయ్ బ్రహ్మాండంగా తన పోర్షను పోషిస్తున్నాడు.

"....ఆలస్యం చెయ్యకండి. ఆయన్ని వేడుకోండి. మీ తల్లిగారి గురించి దేముడితో మాట్లాడమని ఆయన్ని ప్రార్థించండి. ఫీజుకూడా ఎక్కువేమీకాదు. పాతిక రూపాయలు మాత్రమే...."

ఓరి దౌర్భాగ్యుడా—తొందర పడ్డావు కదరా—అనుకున్నాడు గాంధీ. డబ్బు ప్రసక్తి వచ్చేసరికి హారిక అంతా అర్థమయి పోయినట్టు తల అడ్డంగా వూపి 'సారీ' అని లోపలికి వెళ్ళబోయింది. గాంధీని ఒక్కసారిగా నిరాశగా ఆవరించింది. బోయ్ డబ్బు గురించి ఇప్పుడే మాట్లాడకుండా వుండవలసింది. ప్లానంతా పాడయి పోయింది. ఆమె వెళ్ళిపోతూంది.

ఆమె ఆస్పత్రిలోకి వెళ్ళబోతుంటే వార్డ్‌బోయ్ వెనుకనుంచి నెమ్మదిగా అన్నాడు "....ఆయన దివ్యవాణివల్ల దేముడితో మాట్లాడి మీరు ఎప్పుడు పుట్టిందీ తెలుసుకోగలరు." అని ఆమె మంత్ర ముగ్ధురాలైనట్టు ఆగిపోయింది. వార్డ్‌బోయ్ నవ్వేడు "కావాలంటే మీరు ఆయన్ని పరీక్షించుకోవచ్చు."

ఆమె చీకట్లోవున్న గాంధీకేసి పరీక్షగా చూసింది.

"నెలకెన్ని రోజులు మేడమ్—సాధారణంగా" గాంధీ తరుఫున వార్డ్‌బోయ్ అడిగేడు.

"ముప్పైఒకటి" అంది హారిక.


"సంవత్సరానికెన్ని నెలలు"

"పన్నెండు" అంది హారిక.

"మీ పుట్టినరోజుని పన్నెండుతోనూ, మీరు పుట్టిన నెలని ముప్పైఒకటితోనూ హెచ్చవేయండి—రెండూ కలిపి చెప్పండి—ఎంత ?"

"నూటడెభ్భై" అంది హారిక, మనసులోనే లెఖ్ఖ వేసుకొని.

గాంధీ మోకాళ్ళ మీదనుంచి నెమ్మదిగా తలెత్తాడు. ఇద్దరూ ప్రేక్షకులై అతడిని చూస్తున్నారు.



"దివ్యవాణి సాయంతో చెప్పండిసార్. అమ్మాయిగారు ఏ రోజున పుట్టారు?"
"ఫిబ్రవరి తొమ్మిది" అన్నాడు గాంధీ.

వార్డ్ బోయ్ మొహంమీద చిరునవ్వు మాయమైంది. ఏదో అద్భుతాన్ని చూస్తున్నట్టు, గాంధీవంక విస్తుబోయి చూసేడు. మసక చీకట్లో హారిక మొహంమీద కూడా క్షణంపాటు విస్మయం కదలాడింది. . ఇతగాడికి నిజంగానే దివ్యవాణి వుందా అని ఆశ్చర్యపోతున్న వార్డ్ బోయ్, కర్తవ్యం గుర్తొచ్చి చప్పున తేరుకొన్నాడు. "చూసేరా మేడమ్. ఇప్పటికైనా మీకు నమ్మకం కుందిరిందను కుంటాను. సర్వశక్తి సంపన్నమైన ఈ గాంధీ - బాబా మీ తల్లిగారి గురించి దేముడిని ప్రార్థిస్తారు."

ఆమె కదిలి వెళుతుంటే వెనుక పడ్డాడు వార్డ్ బోయ్.

"ఆయన పేరేమిటన్నావ్"

"గాంధీ"

"ఈ అర్థరాత్రి ఇక్కడెందుకు కూర్చున్నాడు ?"

ఆయన తల్లి శవం లోపల మార్చురిలో పెట్టాలి."

ఆమె ఆగింది. ఆమాటలు వినగానే ఆమె మొహంలో రక్తం అంతా ఇంకి పోయినట్టు పాలిపోయింది. వార్డ్ బోయ్ ఈ అవకాశాన్ని వదులుకోదల్చు కోలేదు. గొంతుని జాలిగా మార్చి అన్నాడు, "....ఆయన తల్లి మరణించింది. మీ తల్లిగారి గురించి ఆయన దేముణ్ణి ప్రార్థిస్తారు. ఆయన తన అద్భుతశక్తుల్తో...." అతడి మాటలు మధ్యలో ఆగిపోయేయి. హారిక లోపలికి వెళ్ళిపోయింది. వెనుకే స్ప్రింగ్ తలుపు మూసుకు పోయింది. వార్డ్ బోయ్, మొహంనిండా నిరాశ నిండగా గాంధీ దగ్గరకు వచ్చాడు.

"ఏమైంది" అడిగేడు గాంధీ.

"ఈ డబ్బున్నవాళ్ళు చిల్లిగవ్వకూడా రాల్చరు సార్"

గాంధీ మాట్లాడలేదు. వార్డ్ బోయే అన్నాడు— "మీ తల్లిగారి సంగతి నాకు వదిలిపెట్టండి సార్. నేను చూసుకుంటాను."

గాంధీ నమ్మలేనట్టు తలెత్తాడు.

"అవున్సార్, ఆవిడేది ఇస్తే అది పుచ్చుకుని మీకు సాయం చేద్దామను కున్నాను. ఆవిడేమీ ఇవ్వలేదు. అందుకని పూరికనే మీకు సాయం చేస్తాను....ఒక్కవిషయం చెప్పండి సార్. మీకు నిజంగా దివ్యవాణి వున్నదా ?"


గాంధీ అంత విషాదంలోనూ నవ్వేడు.

—ఇక్కడ ఈ సంభాషణ జరుగుతూ వుండగా లోపల హారిక డాక్టర్ని "ఎలా వుంది అమ్మకి" అని అడుగుతూంది.

డాక్టర్ శ్రీపతి నవ్వి "మీనాన్నగారికి కంగారెక్కువ అమ్మాయ్, రాత్రి డిన్నర్ కొద్దిగా ఎక్కువ అయినట్టుంది. దాంతో మా అందర్నీ లేపి డైరెక్టుగా ఆస్పత్రి కొచ్చెయ్యమన్నాడు." అని లోపలికి వెళ్ళబోతూ, "ఒక అరగంట ఆగితే అందరూ వెళ్ళిపోవచ్చు" అన్నాడు.

హారిక తేలిగ్గా గాలి పీల్చుకొంది. తల్లికి ఏమీ కాలేదన్న విషయం తెలియగానే మనసంతా తేలికయింది. ఈలోపులో తండ్రి లోపల్నుంచి వచ్చి. "ఒక ఇంజెక్షన్ చేస్తారట. అది ఇవ్వగానే వెళ్ళిపోదాం" అని అంత హడావుడిగానూ లోపలికి వెళ్ళిపోయాడు. ఆమెకి నవ్వొచ్చింది. కోట్ల కోట్ల వ్యాపారాన్ని చేతివేళ్ళమీద ఆడించే తన తండ్రి చాలా చిన్న చిన్న విషయాల్లో విపరీతంగా కంగారు పడిపోతుం వుంటాడు.

—ఆలోచన్లతోనే ఆమె బల్లపక్కన కూర్చొంది. బల్లమీద చిన్నపాడ్, కలమూ వున్నాయి. ఆమెకి గాంధీ తాలూకు దివ్యవాణి జ్ఞాపకంవచ్చి మరోసారి నవ్వొచ్చింది.



కలంతో అప్రయత్నంగా కాగితంమీద వ్రాసింది.

12X+ 31Y = 170

కేవలం ఒక్క ఈక్వేషన్‌తో ఎక్స్‌నీ వైనీ సాధించటం ఎలా ? ఆమెకో క్షణం అర్థం కాలేదు. దాదాపు పదిహేను నిముషాల తరువాత తండ్రి "వెళదాం రా అమ్మాయ్" అనటంతో కాగితన్ని మూసి, లేచింది—వెనుకే తల్లి ఆపసోపాలు పడుతూ రావటంచూసి నవ్వొచ్చింది. "కొంచం తిండి తగ్గించకూడదా అమ్మా" అందామనుకుంది గానీ, మానేసింది.

హారిక వయసు పదహారు, ఆవయసులోనే ఆమె చాలా బాలెన్స్‌డ్‌గా ప్రవర్తిస్తుంది. ఇంటా బయటా కూడా....మితంగా మాట్లాడటం, మనసులోని భావాన్ని ఎక్కువగా బహిర్గత పర్చకపోవటం ఆమె స్వభావం. డబ్బు ఆమెని ఏమీ మార్చలేదు.

చాలా అరిస్టోక్రటిక్, పింపోక్రటిక్ ప్రపంచం ఆమె చుట్టూ వుంది. అయితే ఆమె నడవడిలో నమ్రత, ప్రవర్తనలో మెత్తదనం కొట్టొచ్చినట్టు కనబడ్తూ వుంటాయి. చిత్రమేమిటంటే ఆమె నమ్రతలోకూడా ఓ హుందాతనం వుంది. అది ఆ ఇంటి నౌకర్లని శాసిస్తుంది. తండ్రి దగ్గర అల్లరిగా ప్రవర్తిస్తుంది. ఎవర్నీ లెక్కచేయని తల్లికూడా కూతురంటే భయపడుతుంది.

తల్లికి సీరియస్‌గా వుందనుకున్నప్పుడు ఆమె తొణకలేదు. మొహంలో కొద్దిగా విచారం తొంగిచూసిందంతే. ఇప్పుడు తల్లికి ఏమీ కాలేదన్నప్పుడుకూడా ఆమె మామూలుగానే వుంది. ఇలా భావాల్ని బైటకు ప్రదర్శించకపోవటం, తమ ఆలోచనల పట్ల ఎంతో కమేండ్ వున్నవాళ్ళకి గానీ సాధ్యంకాదు.

....తండ్రితో కలిసి ఆమె బైటకి వచ్చింది. తల్లి వెళ్ళి కార్లో కూర్చుంది. తండ్రి దూరంగా డాక్టర్లతో మాట్లాడుతున్నాడు. ఆమె చుట్టూ చూసింది. తననే చూస్తున్న

వార్డ్ బోయ్, గాంధీ కనబడ్డారు.

శత్రు సైనికులు తమ వాళ్ళందర్నీ చంపేసి, ఇద్దర్నే మిగిలిస్తే, తమ రాజ్యాన్ని వాళ్ళు ఆక్రమించుకోవటాన్ని నిస్సహాయంగా చూస్తూన్న వాళ్ళలా వున్నారు ఆ ఇద్దరూ. ఒకరు కసిగా, ఒకరు రోషంగా చూస్తున్నారు.

హారికకి నవ్వొచ్చింది.

ఇలా రమ్మన్నట్టు తలూపింది. దానికోసమే చూస్తున్నట్టు వార్డ్ బోయ్ పరుగెత్తుకు వచ్చాడు, అతడి చేతిలో తను వ్రాసిన కాగితం పెట్టి—బ్యాగ్‌లోంచి కవర్ తీసి అతడికిచ్చి, కారులోకి వెళ్ళి కూర్చుంది.

వరుసగా అన్ని కార్లూ కదిలివెళ్ళిపోయినాయి.

గాంధీ వార్డ్ బోయ్ దగ్గిరకి వచ్చాడు. హారిక తనకిచ్చిన కాగితాన్ని వార్డ్ బోయ్ గాంధీ చేతిలో పెట్టేడు. ఆత్రుతగా దాన్ని చదివేడు గాంధీ—అది ఇలావుంది.

$$12x + 31y = 170$$

$$x = \frac{170 - 31y}{12} = 14 - 3y + \frac{2 + 5y}{12} = 14 - 3y + t$$

$$2 + 5y = 12t,$$

$$y = \frac{-2 + 12t}{5} = 2t - 2\frac{1 - t}{5} = 2t - 2t_1$$

$$1 - t = 5t_1, \quad t = 1 - 5t_1$$

$$y = 2(1 - 5t_1) - 2t_1 = 2 - 12t_1$$

$$x = 14 - 3(2 - 12t_1) + 1 - 5t_1 = 9 + 31t_1$$

$$31 \geqslant x > 0 \quad ; \quad 12 \geqslant y > 0$$

$$-\frac{9}{31} < t_1 < \frac{1}{9}$$

$$t_1 = 0, \quad x = 9, \quad y = 2$$


కాబట్టి పుట్టినరోజు తొమ్మిదవ తారీఖు ఫిబ్రవరి(2) నెల.

కాగితంమీద లెక్కని చూడగానే గాంధీ మొహం వాడిపోయింది. అతడివైపే చూస్తున్న వార్డ్ బోయ్, "ఏమిటిసార్, ఏమైంది" అని అడుగుతున్నాడు.

"ఆ అమ్మాయికి దివ్యవాణి వుందట. మనం వేసిన ఎత్తు అంతా ఆ వాణి ఆమెకి చెప్పేసింది" అన్నాడు. అంతకష్టమైన లెక్కని అంతసులభంగా ఆ అమ్మాయి చెప్తుందని అతను అనుకోలేదు.

"దురదృష్టం సార్. మనది దురదృష్టం" అంటూ రెండో కవర్ విప్పి, వార్డ్ బోయ్ ఉలిక్కిపడి, ఆనందంతో కెవ్వున కేకపెట్టాడు. కవర్లో అయిదువంద రూపాయల నోట్లూ,

శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యవంతమైన గట్టి పళ్ళు



కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకోండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.

మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అటుపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.


అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:

- మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
- కోల్గేట్ యొక్క సాటిలేని తరంగాల నురుగు బాగా లోతుకుపోయి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.
- ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయం నుంచి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా మింటు రుచివలన బ్రష్ చేసుకుంటున్నప్పుడు ఎంతో హాయి.

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!



DC.G.74 TL

క రూపాయీ వున్నాయి. చిన్న కాగితం కూడా వుంది. ఆ కాగితంలో నాలుగేలైన్లు వ్రాసివున్నాయి. గాంధీ ఆవుత్తరాన్ని చదివేడు.

"నమస్తే. కాగితం కలం సాయంతోనే పదినిముషాలు పట్టిన లెక్కని అవి లేకుండా ఒరనిముషంలో చేసినందుకు మీ దివ్యవాణికి ఈ రూపాయి బహుమతి. జీవితంలో కోల్పోతే కొరకనిది తల్లి ఒకతే—మీ తల్లిగారి అంత్యక్రియలకి—ఈ అయిదొందలు"

ఇద్దరూ ఒకరికొకరు అభినందనలు చూపుల్తోనే తెల్పుకున్నారు.

ఉత్తరం మడుస్తూ "ఏదీ డబ్బు?" అన్నాడు గాంధీ.

"ఏం డబ్బు?"

గాంధీ ఆశ్చర్యంగా తలెత్తి "ఆ అమ్మాయి ఇచ్చింది" అన్నాడు.

"అదంతా నాదే కదా". అన్నాడు బోయ్.

"అన్యాయం." అన్నాడు గాంధీ. "నీకు పదిహేను రూపాయలిద్దామనుకున్నాను."

"అది ముందు కాంట్రాక్టు సార్". అన్నాడు బోయ్ "మీకు డబ్బేమీ ఆమె వద్ద నుంచి రాదని తెలిపినపుడు నేనన్న మాటలు గుర్తు తెచ్చుకోండి...." ఆవిడేదిస్తే అది పుచ్చుకొని సాయం చేద్దామనుకున్నాను. ఆవిడేమీ ఇవ్వలేదు కాబట్టి ఫ్రీగా చేస్తాను అన్నాను. దానికి మీరు నవ్వుకొన్నారు. కాబట్టి ఇప్పుడు ఆమె ఇచ్చిందంతా నాకే చెందుతుంది. ఆమె ఏమీ ఇవ్వనప్పుడు నేను ఫ్రీగా చేసివుండేవాణ్ణి కాదా—అది లాజిక్కు, అదిగాక ఒక అగ్రిమెంటులోకి ఎంటర్ అయినప్పుడు, అంతకు పూర్వపు కాంట్రాక్టు...." అంటూన్న మాటల్ని గాంధీ వెళ్ళిపోవటానికి ఉద్యుక్తుడవుతూ ఆపుచేసి "సరే అయితే" అన్నాడు. "వెళ్ళొస్తాను. రేపొద్దున్నొస్తాను ఆడబ్బు నువ్వే వుంచుకో"

"....సార్"

అతడు ఆగేడు.

"నేను....నేను చెడ్డవాణ్ణి కాదు సార్. నామీద కోపం పెట్టుకోకండి...."

"అటువంటిదేమీ లేదు" అని గాంధీ వెనుదిరిగేడు-నిజంగా అటువంటిదేమీ లేదు.

ఎవరూ చెడ్డవాళ్ళు కారు. ఆటోవాడు, వార్డ్‌బోయ్, మెడికల్ షాపువాడు- ఎవడూ చెడ్డవాడు కాదు. కేవలం ఆవతలివాడి నరాన్ని తమ తెలివితేటల్తో "న్యాయబద్ధం"గా డబ్బుగా మార్చుకుంటారు. ఇందులో న్యాయం ప్రసక్తి లేదు. అంతా చట్టబద్ధమే. కాంట్రాక్ట్ ఆక్ట్....సెక్షన్ 2(h)...."ఏన్ ఎగ్రిమెంట్ ఎన్‌ఫోర్స్‌యబుల్ బై లా"....లా....'లం గాడిదలాంటిది' అన్నాడో మేధావి. ...వు తీసుకుంటే ఇవ్వాలి అంటుంది న్యాయం. మూడు సంవత్సరాలయితే ఇవ్వక్కర్లేదంటుంది చట్టం. మిస్టేక్....మిస్‌రిప్రజెంటేషన్.... ...మెర్షన్....అన్‌డ్యూ ఇన్‌ఫ్లుయెన్స్....క్రిమినల్....పీనల్ కోడ్........మనిషి తెలివితేటల్ని మరింత బాగా వుపయోగించుకోవటానికి నిషి నిర్మించుకున్న ఆయుధాలు.

అయితే ఒకటి....

మిగతా వాళ్ళకన్నా వార్డ్‌బోయ్ నయం. నైతిక విలువల పట్ల కొద్దిగా నమ్మకం వున్నవాడు.

ఆలోచనల్తోనే గాంధీ ఇల్లు చేరుకున్నాడు. ఇంటికొచ్చే సరికి నాలుగున్నర యింది, తాళం తీసి లోపలికి ప్రవేశించేడు. పేరుకి అది ఇల్లు, ఉన్నది ఒకగది. కుక్కి మంచం విరిగిపోవటానికి సిద్ధంగా వుంది. రెండు మూడు సిల్వర్ గిన్నెలున్నాయి. పొయ్యి వెలిగించి ఎంత కాలమయిందో—

ఆ గదిలోనే అతడూ—అతడితల్లీ కొన్ని సంవత్సరాలు—అతడికి ఏదైనా పని దొరుకుతుందని—తమ జీవితాల్లో కొద్దిగానైనా వసంతం తొంగిచూస్తుందని ఆశతో—



జీవచ్ఛవాల్లా బ్రతికేరు. ఆశతగ్గిపోయిన తల్లి అవతలి తీరానికి వెళ్ళిపోయింది. అతను మిగలేడు.

ఆ శూన్యమైన గదిలో, ఆనీరవపు నిశీధిలో, ఆ గది మధ్యలో అతడు కొంచంసేపు అలానే నిలబడ్డాడు. ఆతరువాత బైటకొచ్చేడు.

అతడి మొహంలో ఏభావమూలేదు. చాలా మామూలుగా మామూలుకన్నా ఎక్కువ ప్రశాంతంగా వుంది.

పక్కింటికెళ్ళి తలుపు తట్టేడు. ఇంటాయన కళ్ళు నులుముకుంటూ వచ్చి తలుపు తీసేడు. గాంధీని చూసి మొహం చిట్లించి "ఏంకావాలి" అని అడిగేడు. అంత ప్రొద్దున్నే వచ్చినందుకు చిరాకు అతడి మొహంలో కొట్టొచ్చినట్టు కనబడ్తూంది.

"నిన్నసాయంత్రం నేను మాట్లాడింది—" అన్నాడు గాంధీ.

యజమాని మొహం విప్పారింది. "నీతల్లి—" అనబోతూంటే గాంధీ మధ్యలో ఆపుచేసేడు.

"—చచ్చిపోయింది".

"హమ్మయ్య" అన్నభావాన్ని మొహంలోనే దాచుకొని "అయ్యో పాపం" అన్నాడు యజమాని. గాంధీ ఓ క్షణం మౌనంగా వూరుకొని, 'పోదామా' అన్నాడు.

ఇద్దరూ గాంధీ గదికివచ్చారు. యజమాని ఒకో వస్తువునీ చూస్తూంటే గాంధీ మౌనంగా నిలబడ్డాడు. ఆ క్రితంరోజే వాటి అమ్మకం గురించి అతడితో మాట్లాడేడు గాంధీ. పెద్దవస్తువులు ఏవీ లేవు. గిన్నెలు - బట్టలు, మంచం, పది పన్నెండు పుస్తకాలు, విరిగినపొయ్యి, బాల్చి........ తల్లి మంగళసూత్రం ఒకటే కొద్దిగా విలువైనది.


యజమాని మనసులోనే లెఖ్ఖకట్టి, "మూడొందలు" అన్నాడు.

"అన్నింటికీ కలిపా?"

"అవును"



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

రైతులకేమో ఎక్కువ లాభం
మీకూ, నాకూ మరింత లాభం

మన రాష్ట్రంలో జీవ నదులున్నాయి. సిరులు పండే భూములున్నాయి. కష్టించి పని చేసే రైతు బిడ్డలున్నారు. వీటన్నిటినీ సమన్వయ పరిచి ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తోంది.

ఆయకట్టు ప్రాంతాల అభివృద్ధి చేపట్టడం ద్వారా వ్యవసాయం ఆధునికం చేయబడుతోంది. నాగార్జున సాగర్ కుడికాల్వ, నాగార్జున సాగర్ ఎడమ కాల్వ, శ్రీరాం సాగర్, తుంగభద్ర సముదాయం, [illegible] ఆయకట్టు ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నారు.

* వంతుల వారీగా నీటిని సరఫరా చేసే వారబంది విధానం రైతుల ఆదరణ పొందుతోంది.

* పొలాలకు కాల్వల ఏర్పాటు.

* క్రమబద్ధంగా భూమిని అభివృద్ధి పరచడం.

* రైతులకు పరపతి సౌకర్యాల కల్పన.

* సమగ్ర వ్యవసాయ విస్తరణ కార్యక్రమం.

పథకాలు అమలు జరిపేందుకు 1981-82 సం.లో రూ. 897 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఈనాడు అధికంగా ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటలు పండిస్తున్నారు.

రైతుల ఆనందం : మనకూ ఆనందమే

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

నెం: 23

"అన్యాయం. అన్యాయం.......అవసరం-అవసరం."

"-సరే అయితే."

"డబ్బు ఇప్పుడే కావాలా?"

"కావాలి."

తీసుకొచ్చి ఇచ్చేడు యజమాని. ట్రంకుపెట్టినీ, పెట్టెలోవున్న సూత్రాల్నీ ఇచ్చే షు గాంధీ అతడికి. గదిలో వస్తువుల్ని అలానే వదిలిపెట్టేడు.

"ఇంటికి శవాన్ని తీసుకొస్తావా?"

"తీసుకురాను" అన్నాడు గాంధీ. "గది ఖాళీచేస్తున్నాను"

కట్టు బట్టల్తో బైటపడటం అంటే అదే.

o o o o o

దాదాపు పని అవుతుండగా శవంలేచింది. మనిషికి ఇరవై రూపాయలు చొప్పున మగురు శవవాహకులు - పూజారికి ముప్పై అయిదు రూపాయలు. పాడె నలభై పాయలు. పూవులు అయిదు. నెయ్యి ఇరవై అయిదు రూపాయలు, గంధం, ఊదొత్తులు వ రూపాయలు....పుట్టటం చావటం అనే ఖర్చులమధ్య జీవితం ఖర్చవుతూంది.

కాల్తున్న శవం - ఎగిసిపడే మంటలు - తీక్షణతని సంతరించు కుంటున్న సూర్యుడు మవారిన చెట్టు-

మొదట్లో కూర్చుని వున్నాడు గాంధీ.

"ఇక లేవాబూ. ఇక్కడ కూర్చుని చేసేది ఏమీలేదు"

ప్రపంచంలోకి వెళ్ళి చేసేదికూడా ఏమీలేదు. అనుకుంటూ లేచాడు.

కాటికాపరి వచ్చి చెయ్యి చాపేడు.

"అదేమిటి-ఇవ్వవలసింది రేటు ప్రకారం ఇచ్చానుగా" గాంధీ విస్తుబోతూ అసహ గా అన్నాడు.

"బక్షీస్ సాబ్"

"లేదు"

"శవం కాల్చినందుకు"

"దానికి ఇచ్చేనుగా"


"అది మామూలుగా కాల్చినందుకు సాబ్! శవాన్ని మధ్యలో తిప్పాలి. పుళ్ళ డవాలి. లేకపోతే పూర్తిగా కాలదు. ఒక చెయ్యి గాలిలోకి లేచిపోతుంది. అది కాల డా వుండిపోతే రాత్రి ఏనక్కో పీక్కుపోతుంది. అందుకని ఎంత పేదవాళ్ళయినా డ డబ్బుకోసం చూసుకోరు సాబ్-స్పెషల్ గానే కాలిపిస్తారు........

శవాన్ని కాల్చటంలోకూడా ఆర్డనరీ, స్పెషల్ రేట్లు పెట్ట గలిగిన కాటి కాపరి- వతి దేముడి స్పెషల్ దర్శనానికి నూట పదహార్లు వసూలు చేసే ప్రభుత్వపు ఏజెంటు లేన్నాడు.

అతడి బక్షీస్ అతడికిచ్చి స్మశానంనుంచి ప్రపంచంఅనే స్మశానంలోకి బయల్దేరేడు ంధీ,

3

ఆ తరువాత అన్నాళ్ళపాటు గాంధీ జీవితం చాలా ఘోరంగా గడిచింది. ఘోరం టే అతడేమీ బాధతో విలవిల లాడిపోలేదు. జీవితం పట్ల అవగాహన వున్నవాడు నిస్సా గా కాలం గడపటం కన్నా ఘోరం ఇంకేమీ లేదు.



హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది...
అమిత తెల్లగా, క్షేమంగా.

హై పవర్ సర్ఫ్‌లోని హెచ్చు డిటర్జెంట్ శక్తి
మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం
చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని
కూడా, తెల్లగా మిలమిల మెరిసేలా
చేస్తుంది సర్ఫ్. ఎక్కువ మంది
తల్లులు మరే ఇతర వాషింగ్
పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే
వాడటంలో ఆశ్చర్యం
ఏముంది గనక !



ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పాదన

ఫుట్‌పాత్ మీద నిద్ర-కొండయినీళ్ళు బాధపెట్టడంలేదు. ఒకందుకు సంతోషంగానే వుండేది. తల్లి వున్నప్పుడు నిలువనీడ కావల్సి వచ్చేది. అందుకోసం బస్‌స్టాండ్‌లో ఒరుపులు పడాల్సి వచ్చేది. ఇప్పుడు అటువంటిదేమీ లేదు. కేవలం డిప్రెషన్ తప్ప ఇంకేమీ లేదు.

నిరాసక్తత

ప్రతీ విషయంపట్లా నిరాసక్తతే.

అది పెరిగి- పెరిగి-ఒకరోజు అతడో నిర్ణయానికి వచ్చాడు. ప్రతి విషయాన్ని లాభం నష్టం బేరీజు వేసుకొని జీవించే ఈ మనుష్యుల్లాగే, అతడూ బ్రతకటం వల్ల వచ్చే లాభాన్ని అంచనా వేసి చూసుకున్నీ, దానివల్ల ఏమీ లాభంలేదని తెలిసి-

ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు.

దానికతడేమీ కష్టపడలేదు. తన పద్దతిలో ఎంతో సహజంగా, నెమ్మదిగా, కష్టపడకుండా...

ఆత్మహత్యా పరికరాన్ని కూడా సమకూర్చుకున్నాడు. ... నిరాసక్తంగా కాలికి ... కట్టుకున్నాడు.

తనకోసం ... తనను ఈ ... ప్రపంచంలోకి తిరిగి పడెయ్యకుండా ఆ రాయి!

అది కట్టుకున్నాక అతడు చిన్న ఎత్తుఎక్కి వడివడిగా ప్రవహించే నీళ్ళలోకి ధగ్గున దూకేడు.

నీటి అడుగుకి నీళ్ళతోయే సహజమైన ప్రాణం మీదిలేపి, పైకి రావటానికి ప్రయత్నం చేసింది. కానీ రాయి అడుగుకి ... పట్టి వుంచింది. అతడికి ఆనందం వేసింది. రాయి తన పనిని తను చేస్తున్నందుకు.... ... ఇంకా ... పథ్యాలుగు-పది ... తాగితే చాలు.

గుడ్‌బై.

ఊపిరి ఆడక ... గుక్క ... పుండగా అతడని రాసుకుంటూ ఒక శరీరం ప్రవాహంలో కొట్టుకుపోయి అతడు తగలటంతో అతడని పట్టుకొంది. అతడు ముందు ... అయినా ... జలగ ... ము ... కాదని, మనిషి చెయ్యి అనీ, పైగా ఆ దేహానికి ప్రాణం వుందనీ తెలుసుకొని, ... ఉద్యమ్యాల్లో ... కొట్టుమిట్టాడేటు ప్రాణం రక్షించుకోవాలన్న తపన అవతలి శరీరం తాలూకా ... ంది. దాని సాయం చేయటం మనిషిగా కర్తవ్యం. ... రాయి విడిపించుకోటానికి రెండు నిముషాలు పట్టింది.

నీళ్ళలాగేసి ... ప్రయత్నంలో వున్న ఆ శరీరాన్ని ... ఒడ్డున ... పెట్టాడు.

ఆ శరీరం ఓ అమ్మాయిది.

ఆ అమ్మాయి పేరు లక్ష్మి.

o o o o

"నేను ఆత్మహత్య చేసుకోవటమా-మన పుస్తకంలోనే లేదది-" అంది లక్ష్మి ఒంటరిగా వున్నానని ఎలా తెలుసుకున్నారో ... ముగ్గురూ—... ... ముట్టీరు పరుగెత్తాను. వెనుకే వాళ్ళు, ఎటూ దారిదొరక్క పరుగెత్తక ... మయింది. అందుకని ఆత్మహత్య చేసుకోవటం ఏమిటి- బేవార్సు గాళ్ళు చేసే పని అది-"

"గాంధీగారు తుక్కమనీ," అంతలోనే సర్దుకొని-"... ..." అన్నాడు. ఆ తరువాత పాకచుట్టూ చూస్తూ "... ..." అని ...

"... ... తినే."

"నిరుద్యోగం"

ఆమె ఫక్కున నవ్వి "అదేమిటీ?" అంది.

"అవును. ఉద్యోగం దొరకలేదు."

"అదెక్కడైనా పెట్లో వుంటుందా దొరకటానికి-? మనమే సంపాదించాలి".

గాడ్యుయేట్ లయి ఇళ్ళల్లో పానిపని ఉద్యోగం సంపాదించుకొన్న ఆమె లేబర్ డిగ్నిటీ గురించి తెలిసిన అతడు-దానికి జవాబు చెప్పలేదు.

"ఏ ఉద్యోగం అయినా చెయ్యొచ్చు-దొరక్కపోవటం అన్న ప్రశ్నే లేదు. బార్లో వెయిటరు—హోటలో మాలి, ఇంటి ముందు, గూర్ఖా-కారుకి డ్రైవరు-"

చెయ్యొచ్చు లక్ష్మిలాటి డ్రైవింగ్ ఫోర్స్ వెనుకవుంటే ఏదైనా చెయ్యొచ్చు. అతడు మళ్ళీ ఆలోచనలో పడటం చూసి ఆమె నవ్వింది.

"నీలో వుండే పెద్ద డిఫెక్టు-అది డిఫెక్టేఅయినా నాకు ఇప్పుడిప్పుడే నచ్చుతున్న అఫెక్టూ ఏమిటో తెలుసా?"

"ఏమిటి?"

"తక్కువ మాట్లాడటం-మాట్లాడుతూ మాట్లాడుతూ ఆలోచనల్లోకి జారిపోవటం?"

అతడు నవ్వి వూరు కొన్నాడు.

"ఇప్పుడు మనం ఏదైనా తినటం మీద నీ అభిప్రాయం ఏమిటి?"

"తినటానికి ఏమీ లేదుకాబట్టి వీటో చేయటమైనది."

ఆమెలేచి "ఎక్కడో వేరుశనక్కాయలు పెట్టినట్టు గుర్తు" అని చూరు వెతికి పొట్లం తీసింది పొట్లం చూస్తూ "మన సామ్రాజ్యంలోకి చీమలు దండెత్తినయ్ ఏంచేద్దాం మహారాజా" అంది.

"వాటి దుమ్ము దులుపుదు" అన్నాడు.

దులిపి, కొన్ని గింజలు అతడిచేతిలో పోసింది "బెల్లంవుంటే బావుణ్ణు వేరుశనగతో కలిపితింటే బావుంటుంది"

"చెరుకు పంటకి దగ్గరగా చిన్న చిన్న పరిశ్రమలు బాగుపడాలని షుగర్ మీద లెవీ పెంచింది ప్రభుత్వం. ఖండసారి ఫ్యాక్టరీలు బాగుపడ్డాయి కాని ఉత్పత్తి తక్కువ అవటం వల్ల పంచదార ధర పెరిగిపోయింది. చేసిన తప్పు తెలుసుకొని, తన విధానాన్ని మార్చు కొంది ప్రభుత్వం. ఆదెబ్బతో కొత్తగావచ్చిన ఖండసారి మిల్లు యజమాన్లు దివాలా తీసేసేరు. మొత్తంమీద పంచదార ధర పెరుగుతునే వుంది."

"నేను బెల్లం గురించి చెప్తే నువ్వు పంచదారగురించి మాట్లాడతావేమిటి-"అని—"ఆరె-ఇదిగో ఇటుచూడు" అంది.

వేరుశనగ పొట్లం కట్టిన న్యూస్ పేపర్ వైపు చూసేడు గాంధీ—పెద్ద అక్షరాల్తో సూాడు అడ్వర్టైయిజ్ మెంట్లు కనిపించాయి.

కావలెను

ఒక కోటీశ్వరుడి ఒక్కగాను ఒక్క కూతుర్ని వివాహమాడి ఆస్థి వ్యవహారాలు చూసుకోవటానికి ఒక యువకుడు కావలెను. కుర్రవాడు గ్రాడ్యుయేటు అయితే చాలు. గుణవంతుడూ, పెద్ద పెద్ద కోర్కెలు లేనివాడూ అయివుండాలి. – అప్లైయి-బాక్స్ నెం 918.

దానికింద ఇంకో అడ్వర్టైయిజ్ మెంటు పడింది.


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు.
నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో,
తురుకైన, పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని
నవవారిగా రూపొందిస్తుంది.
లిరిల్
హిందూస్తాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

కావలెను

ఒక పెద్ద బిజినెస్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేయుటకు ఒక గ్రాడ్యుయేటు కావలెను. పూర్వానుభవం అవసరం లేదు. జీతం నెలకు రెండు వేలరూపాయలు. ఇల్లు, కారు కంపెనీయే భరిస్తుంది. అప్లైయి బాక్స్ నెం 919.

దానికింద మరో అడ్వర్టైయిజ్‌మెంటు.

కావలెను

ఒకచిన్న కంపెనీలో అకౌంటెంటుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన గ్రాడ్యుయేట్లు కావలెను. జీతం రెండువందలయాభై, ఇంక్రిమెంటు సంవత్సరానికి ఇరవై రూపాయలు. వెంటనే వ్రాయండి-బాక్స్ నెం. 920

o o o o o

"ఏమిటి నాన్నా ఇదంతా" అంది హారిక పేపరు వైపు చూస్తూ.

"ఏమైందమ్మా" అన్నాడు రాజారామమోహనరావు.

"నేనంత వ్యక్తిత్వం లేనిదాన్లాగా కనబడుతున్నానా—ఈ ప్రకటన ఏమిటి ?"

"అది ఎవరిగురించో అందులో వ్రాయలేదు కదమ్మా"

"అయినా ఇలాటి అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం ఏమొచ్చింది"

"పిచ్చి పదహారు రకాలు. ఇదోరకందీ-అయినా ఇందులో వున్న మెలిక అర్థం కాలేదా ?

o o o o o

"ఇందులో ఏదో మెలికుంది" అంది లక్ష్మి ఆ అడ్వర్టైయిజ్‌మెంట్ల వంక చూస్తూ.

"ఏమిటీ?" అన్నాడు గాంధీ

"కోటీశ్వరుడి కుమార్తె వివాహానికి అప్లయి చేసేవాడికి పెద్ద పెద్ద కోర్కెలుండ కూడదట....అసలు నా వుద్దేశ్యం ఈ మూడు అడ్వర్టయిజ్‌మెంట్లూ ఒకరే ఇచ్చి వుంటారని! నా ఇంకో అభిప్రాయం కూడా ఏమిటంటే ఇదంతా జనాల్ని వెధవల్ని చేయటానికి ఎవడో డబ్బున్నవాడు వేసిన ప్రకటన"

o o o o o

"ప్రజలు మూర్ఖులు—" అన్నాడు రాజా రామమోహనరావు

"ఎందుకని నాన్నా—"

"ఈ కుర్రవాళ్ళు మరీనూ"

"అసలు విషయం ఏమిటో చెప్పకూడదా ఏమిటి" అంది హారిక.

"అప్పనంగా వచ్చేదానికి ఎంత ఆశ పడ్తారో చూడు. బాక్సునెం. 919కి పన్నెండు వేలపైగా అప్లికేషన్లు వచ్చాయి. బాక్స్‌నెం 919కి ఆరువేల వుత్తరాలు వచ్చాయి—ప్రతివాడికీ కోటీశ్వరుడి అల్లుడినో, పెద్ద బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌నోఅయిపోదామన్న కోర్కెగానీ, చిన్న ఉద్యోగం చెయ్యాలని పించదు కదా"

"నీకు నిజంగా కావల్సింది రెండువందలాయాభై జీతం మీద అకౌంటెంటా నాన్నా -

"మరంతే కదమ్మా-"

"దానికి ఇన్ని అడ్వర్టైయిజ్‌మెంట్లు ఎందుకిచ్చావ్ నాన్నా"

"తాము దేనికి అర్హులో సిన్సియర్‌గా ఆలోచించే కుర్రవాళ్ళు ఎంతమంది వున్నారా అని"

"మరి బాక్స్ నెం. 920కి ఎన్ని అప్లికేషన్లు వచ్చినయ్ నాన్నా?"



"ఒకటి కూడా రాలేదమ్మా-" నవ్వేడాయన-తన అంచనా నిజమన్న గర్వంతో.

○ ○ ○ ○

"మూడో ప్రకటనకి అప్లెయి చేసిన వాళ్ళనే ఇంటర్వ్యూకి పిలుస్తారని నా నమ్మకం" అంది లక్ష్మి. "చాలా తెలివిగా ఇచ్చిన ప్రకటన ఇది. ప్రకటన లెవెల్లోకే సగం మంది ఫిల్టర్ చేసే వీలు కలిగిస్తుంది".

"ఏది ఏమైనా నేను అప్లెయి చేయను" అన్నాడు గాంధీ.

"ఎందుకు-"

"ఇలా నిరుద్యోగులమీద ప్రాక్టికల్ జోకులు వేసేవారి కోసం పోస్టు డబ్బులు ఖర్చు పెట్టటం కూడా వృధాయే"

"మనమూ వాళ్ళమీద ఓ ప్రాక్టికల్ జోకు వేద్దాం" అంది లక్ష్మి.

"ఎలా?"

○ ○ ○ ○

"మొదటి రెండు బాక్సులకీ మరో రెండువేల అప్లికేషన్‌లు వచ్చాయిసార్" అన్నాడు గుమస్తా కట్ట పట్టుకొస్తూ.

రాజాగారు నవ్వేరు "మూడోబాక్సుకి ఏమీ రాలేదా?"

గుమస్తా నసుగుతూ "వచ్చిందిసార్. ఒకటే అప్లికేషను—కానీ...." అన్నాడు.

"కానీ?"

"అది బేరింగు లెటరు. స్టాంపులు అంటించలేదు. మనదగ్గిర్నుంచే వసూలు చేసేరు"

వింటూన్న హారిక ఫక్కునవ్వి, తండ్రి కోపంగా చూసేసరికి నవ్వుని పెదవుల మధ్యే దాచుకొంది.

"ఆ బేరింగ్ వాడు అడ్రసు ఇచ్చాడా?"

"ఇచ్చాడు సార్"

"అతగాణ్ణి ఇంటర్వ్యూకి పిలవండి. ఆ పొగరేమిటో-నేనే ఇంటర్వ్యూ చేస్తాను"

(ఇంకావుంది)

డబ్బెవరికి చేదు?

మినీ కథ

మల్లాది వెంకట కృష్ణమూర్తి

హైద్రాబాద్‌లోని ఓ బేంక్‌ని పట్టపగలే దోచుకున్నాడో దొంగ. నాటుబాంబులు, తుపాకీతో కేషియర్లని బెదిరించి ఇరవై ఆరు లక్షల రూపాయలతో పరారీ అయ్యాడు.

క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సి. ఐ. డి)కి చెందిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పిళ్ళై ఆ కేసు టేకప్ చేసాడు. బేంక్ కౌంటర్ల మీద దొరికిన వేలిముద్రలని, ఫింగర్ ప్రింట్స్ బ్యూరోలోని అంతకు ముందేవున్న వేలిముద్రలతో పోల్చి చూసి, అవి పంజాబ్ రాష్ట్రానికి చెందిన గజదొంగ హార్‌భజన్‌సింగ్‌వని గుర్తించాడు. హార్‌భజన్‌సింగ్‌కి సంబంధించిన ఫైల్‌ని తిరగేసాడు.

హార్‌భజన్‌సింగ్ ఆచూకీ తేలికగా కనుకున్నాడు పిళ్ళై. వెంటనే చండీఘర్‌కి అరవై ఆరు కిలోమీటర్ల దూరంలోవున్న ఓచిన్న పల్లెకి ప్రయాణమయ్యాడు. ఎలాగయినా ఆడబ్బు తనే కొట్టేయాలని.

ముందే ఫోటోలుచూసి వుండటంచేత హార్‌భజన్‌సింగ్‌ని ఆపల్లెటూరులోని నాలుగురోడ్ల కూడలిలోగల టీబంక్ ముందు తేలికగా గుర్తించాడు పిళ్ళై.

పిస్తోలు తీసి సింగ్ ఛాతిమీద గుచ్చాడు. దురదృష్టవశాత్తు పిళ్ళైకి పంజాబీ భాషరాదు. సింగ్‌కి తమిళంకాని, ఇంగ్లీష్‌కానీ రాదు. ఆ టీబంక్ యజమాని చాలాకాలం క్రితం తమిళనాడునించి వచ్చి అక్కడ సెటిల్ అయిన అరవవాడు. ఆయన్ని దుబాసీగా వ్యవహరించమని కోరాడు పిళ్ళై.

"ఇతనిపేరు హార్‌భజన్‌సింగ్ అవునో కాదో అడగండి."

టీబంక్ యజమాని సింగ్‌తో మాట్లాడి "అవు. హార్‌భజన్ సింగ్" చెప్పాడు.

"హైద్రాబాద్‌లోని బేంక్‌స్ట్రీట్‌లో ఎనిమిదిరోజుల క్రితం వున్నాడోలేడో అడగండి."

మళ్ళీ ఆయన మాట్లాడి "అవు. వున్నాడుట." చెప్పాడు.

"ఇరవై ఆరు లక్షలరూపాయలు దోచుకెళ్ళాడోలేదో అడగండి" చెప్పాడు పిళ్ళై. సింగ్‌తోమాట్లాడి "అవు. దోచుకున్నాడట" చెప్పాడు.

వెంటనే పిస్తోలు గొట్టాన్ని హార్‌భజన్‌సింగ్ ఛాతీలో ఇంకాస్త గుచ్చి "ఆ డబ్బు ఎక్కడదాచాడో చెప్పకపోతే ట్రిగర్ నొక్కి చంపుతానన్నానని చెప్పండి" చెప్పాడు.


ఆసంగతి చెప్పగానే హార్‌భజన్‌సింగ్ వళ్ళంతా చెమటలు పట్టాయి, పంజాబీ భాషలో గబగబా చెప్పాడు—టీబంక్ యజమానికి భయంగా.

"చంపద్దని చెప్పు. భార్యా, పిల్లలు గలవాణ్ణి. ఆడబ్బుని మా అత్తగారింటిలోని మర్రి చెట్టుకింద పాతి పెట్టాను."

ఏం చెప్పాడన్నట్లు ఆసక్తిగా చూసాడు పిళ్ళై.

టీ బంక్ యజమాని చెప్పాడు పిళ్ళైతో "చచ్చినట్టే వుంది; ఇంత కష్టపడింది మీకు చెప్పడానికా? కాల్చుతే కాల్చుకోపో" అంటున్నాడండి....నాకొద్దిగా పని వుంది. వెళతాను" చెప్పాడు టీ బంక్ యజమాని పిళ్ళైతో.

అంతర్జాతీయ మేధావుల ఆలోచనా మథనం !



చేతవెన్నముద్ద

— వాకాటి

ఒక నవల కోసం రచయిత పడే పురిటి నొప్పులు ఎలా వుంటాయి? నవల నా రచయిత తన మనోకోశంలో ఎంతకాలం మోస్తాడు? దానికి అంకురార్పణ ఎలా జరుగుతుంది? తీరా చేసి కూచున్నాక ఆ రాయడం అన్నదానిలో వున్న సాధక బాధకాలు ఏమిటి?—అన్నవి చిరంజీవులయిన ప్రశ్నలు. ఎంతమంది రచయితలున్నారో ఈ ప్రశ్నలకు అన్ని జవాబులున్నాయి.

రాబర్ట్ లూయి స్టీవెన్‌సన్ "డా. జెకిల్ అండ్ మిష్టర్ హైడ్"ని మూడు రోజులలో రాయగా, "ది షిప్ ఆఫ్ ఫూల్స్"ని రాయడానికి కేథరిన్ ఆన్‌పోర్టర్‌కు ముప్పై సంవత్సరాలు పట్టింది! ఎర్నెస్ట్ హెమింగ్వే యొక్క "ది సన్ ఆల్సో రైసెస్"కు ఆరు వారాలు పట్టగా "మదాంబోవరీ" రాయడానికి గస్తావ్ ఫ్లాబర్ట్ 15 సంవత్సరాలు తీసుకున్నాడు.

సుప్రసిద్ధ అమెరికన్ రచయిత ఇర్వింగ్ వాలస్ తన విశిష్టమైన నవల "ది ప్రైజ్" రాయడానికి 15 సంవత్సరాలు కృషి చేశాడు. నోబెల్ పురస్కారాల తెర వెనుక భాగోతాలను నిశితంగా విమర్శించి, స్వీడన్ దేశంలో నిషేధింపబడిన ఈ గొప్ప నవల బీజం వాలస్ మనస్సులో 1946లో నాటుకోగా, నవల మొదటి చిత్తు ప్రతి రాయడం 1961లో పూర్తి అయింది! 62 జూన్‌లో 47,000 ప్రతులు వెల్వడనున్నాయని ప్రకటించగానే మొత్తం 55000 ప్రతులకు అడ్వాన్స్ ఆర్డర్లు వచ్చాయి. ఆగస్టులో మరొక 7500, సెప్టెంబర్‌లో 7500, నవంబర్‌లో 7500 ప్రతులు అచ్చువేయవలసి వచ్చింది. నవంబర్ నాటికి 82000 వేల ప్రతులు అమ్ముడయ్యాయి. ఆ తర్వాత సంవత్సరంలో మొత్తం 17 లక్షల ప్రతులు చెల్లిపోయాయి. ఈ నవల తర్జుమాలు అటు ఫ్రెంచినుంచి ఇటు జపానీస్‌దాకా కాకుండా అంధుల భాష అయిన 'బ్రెయిల్'లో కూడా అచ్చయింది.

రచయిత నవల వ్రాతప్రతిని పంపగానే ప్రచారణ కర్తలయిన సైమన్ అండ్ షుస్టర్ అతడికి వ్వాల్సివచ్చే రాయల్టీకి అడ్వాన్సుగా రు. 5, 60, 000 ఇచ్చారు.

నిరంతర అన్వేషణలో మహా పరిశోధకుడు ఇర్వింగ్ వాలస్

చేయెత్తి జైకొట్టు తెలుగోడా!

మీ విజయమే మా లక్ష్యం - మా పూర్వ విద్యార్థులే మీకు సాక్ష్యం.

1980లో మావద్ద చదివి మెడికల్, ఇంజనీరింగ్ ఎంట్రన్సుపరీక్షలో నెగ్గినవారి వివరాలు చూడండి.

1980 మెడికల్ ఎంట్రన్సు ఫలితాలు

100011	100094	100137	100142	100203	100227	100235	100236	100230
100292	200328	100352	100363	100372	100386	100405	100407	100422
100453	100454	100471	100478	100487	100496	100546	100571	100586
100590	100595	100597	100640	100698	100743	100788	100799	100885
100892	100910	100916	100942	101020	101103	101190	101213	101250
101258	101390	101606	101661	101773	101793	101840	102018	102072
102187	200021	200179	200190	200275	200323	200341	200441	200584
200686	200769	200874	200380	201004	201146	201168	201400	201512
201581	201579	201637	300003	300037	300054	300071	300096	300105
300128	300248	300303	300311	300381	300493	300500	300570	300672
300700	300721	300726	300732	300853	400987	301193	301217	301241
301243	301244	301262	301285	801393	301441	301474	301555	301577
301667	400072	400077	400120	400170	400258	400412	400433	400442
400466	400532	400577	400592	400300	400307	400330	400699	400751
400803	400812	400874	400977	400987	401004	401005	401033	401046
401039	500083	500087	500070	500072	500091	500106	500110	500115
500119	500122	500128	500133	500135	500138	500228	500286	500326
500357	500374	500398	500404	500421	500423	500514	500578	500662
500679	500711	500737	500749	500755	500771	500802	500826	500829
500888	500917	500987	501000	501035	501081	501093	501213	501245
501281	501302	501335	501391	501465	501489	501553	501682	501713
501808	501868	501377	501880	502052	502123	502232	502404	502431
502435	502477	502602	502769	502839	600001	600020	600034	600058
600086	600087	600099	600137	600200	600243	600348	600380	600442
600508	60 559	600580	600695	600701	600882	600992	601039	601125
601339	601507	601508	601572	601630	601703	601735	601750	601763
601930	602012	602208	602468	602952	602953	602987	603156	603325
603505	603526	603544	603307	603387	603319	604007	604009	604047
604097	604509	604512	604533	604678	604800	605143	700149	700069
700098	700159	700259	700263	700272	700367	700417	700480	700525
700538	700536	700724	700751	700763	700810	700864	700936	700970
701358	800032	800091	800137	800181	800220	800237	800270	800277
800334	800392	800535	800740	800809	800311	800824	800841	800856
800893	800939	801100	801133	801221	801240	801325	801399.	

ఈనవల కథను సినిమా తీయడానికి ఎన్నుకున్న ఎం. జి. ఎం వారు రచయితకు రు. 29 లక్షలు చెల్లించారు!

మన మతిని చెదరగొట్టే ఈ అంకెల వెనుక వున్న రచయిత కృషిని విశ్లేషించండి.

1946లో స్వీడన్‌లో పర్యటిస్తుండగా కుతూహలంకొద్దీ ఇర్వింగ్ వాలస్ నోబెల్ బహుమతుల గురించి కొంత సమాచారం సేకరించాడు. దానిలో రెండు మూడు వ్యాసాలు రాశాడు. '947లో రాసిన ఈ 120 పేజీల వ్యాసంతో నోబెల్ బహుమతుల వెనుకనున్న అవకతవకల్ని బయట పెట్టడంతో—అది పత్రిక వారి సెన్సారింగ్‌కు గురి అయింది. దాంతో ఇర్వింగ్ వాలస్‌కు చిర్రెత్తుకొచ్చి దీనిమీద నవల రాయాలి అనుకున్నాడు. 1949లో ఒకటి రెండు ప్రణాళికలు వేసుకున్నాడు. పాత్రల జాబితా తయారు చేసుకున్నాడు. ఆ పాత్రల రూపురేఖలు, గుణగుణాలు ఇలా వుండాలి అని రాసుకున్నాడు. కాని అతడికెందుకో ఆ ప్రణాళిక, ఆ పాత్రల వివరాలు సంతృప్తి నివ్వలేదు—ఇదమిద్ధంగా తేల్చుకోలేని ఆ అవ్యవస్థలో రచయిత పడే ఆవేదన గురించి వాలస్ ఇలా రాశాడు.

"నా ప్రణాళికను చదివితే నేను అసలు సమస్యను ఎదుర్కోవడానికి, గోదాలో దిగడానికి జంకుతున్నట్లు అన్పించింది. అసలు విషయాన్ని ఔపోసనపట్టి పాఠకుడి ఎదుట పెట్టడానికి నా రచనాశక్తి చాలదేమోనన్న చిరాకు నాలో కన్పడింది. ఇది రచయితలందరి అనుభవంలోనిదే. ఒకానొక విషయాన్ని తీర్చిదిద్దడం అయితే నేమీ, ఒకే ఒక ఘట్టాన్ని రచించడం అయితే నేమి అది జటిలమన్పించి—రచయిత భయం భయంగా అసలు విషయంలోకి చొచ్చుకు వెళ్ళక అంచుల్లో తచ్చాడుతుంటాడు.

రంగ ప్రవేశం చేయవలసిన సందర్భంలో సైడ్ వింగ్‌లో నిలబడి నీళ్ళు నములుతుంటాడు. కాని తనలో అసలు భయం ఇది, అసలు సమస్య ఇది, అని తెలుసుకోగానే అతడు రంగంలోకి దూకుతాడు. ఆ ఒక్క ప్రయత్నంలో అతడు అద్భుత విజయం సాధించలేకపోవచ్చుగాని, ఒకనాటికి అతడు గొప్ప రచయిత అయి తీరుతాడు...."

ఈ కృతాంత్యదవస్థకు నాటి నవల ప్రణాళిక, పాత్రల పట్టీ తయారయ్యాక ఆ నవలలోని నోబెల్ బహుమానాలు అందుకోబోయే ఫిజిక్స్, కెమిస్ట్రీ, వైద్య శాస్త్రజ్ఞుల పాత్ర చిత్రణ వాస్తవికతకు దగ్గరగా వుండాలని, రచయిత ఆయా శాస్త్రాలలో ప్రపంచమొత్తం మీద జరుగుతున్న అత్యాధునిక ప్రయోగాల గురించి చదివాడు. ఆయా శాస్త్రాల నిపుణులతో తన ఊహాల గురించి చర్చించాడు. నవలలో తాను రాయబోయే ప్రదేశాల గురించిన వివరాలు నోట్ చేసుకున్నాడు. స్వీడన్‌లో నోబెల్ కార్యాలయ వారితోను; ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, పెర్ల్‌బక్ వంటి నోబెల్ బహుమతి గ్రహీతలతోను ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపాడు. ఇదంతా అయ్యేసరికి 1930 అయింది. 1930-60ల మధ్య స్వీడెన్ మారిందేమోనని ఆ దేశం వెళ్ళి అన్ని మార్పులు రాసుకున్నాడు.

1930 ఆగస్టు + నాటికి పాత్రల పట్టిక తయారయింది. వాటికి పేర్లు పెట్టడానికి ఇంకో రెండు నెలలు పట్టింది. ఒకానొక పేరు పెట్టాక, ఇది అచ్చంగా స్వీడిష్ పేరు అవునో కాదో అని స్వీడన్‌కు రాసి తెలుసుకోవడంలాంటి చాదస్తాలు చూస్తే మాక తెలుగు రచయితలకు నవ్వు రావచ్చు! నోబెల్ బహుమతి కార్యాలయంలోని మేజా పొడవు; వెడల్పులు, దానిచుట్టూ వున్న కుర్చీల సంఖ్య నోట్ చేసుకోవడం చూచి 'అమెరికన్ రచయితలు మరీ ఇంత జడులా' అని అబ్బురపడవచ్చు!

ఇంత అధ్యయనం, నోట్స్, పరిశీలన, పరిశోధన—జరిగాక నవలలో అధ్యాయాల విభజన, వాటి వర్ణన రాసుకున్నాడు. అప్పుడు ఇర్వింగ్ వాలస్ 19- 0-1960న రాయడం మొదలు పెట్టి 24-2-1961న నవల మొదటి చిత్తుప్రతిని పూర్తిచేశాడు.

ఆతర్వాత ఆ ప్రతిలో, ప్రతిపేరును, వర్ణనను, ఘట్టాన్ని ఒకవైపు పత్రికా రచయిత్రి అయిన అతడి భార్య, ఇంకొకవైపు ప్రచారణకర్త యొక్క సంపాదకుడు ఆకీలుకు ఆకీలు విడదీసి "క్రాస్ ఎగ్జామిన్" చేస్తే, సబబు అనిపించినచోట్ల వాళ్ళు సూచించిన మార్పులుచేసి, వాళ్ళ వాదలకు బుజువులతో ఖండించగల చోట్ల ఖండించి నవలను పూర్తిచేశాడు ఇర్వింగ్ వాలస్.

ఈ నవలను తానెలా రాశాను అన్న దానిని ఆతడు రాసిన పుస్తకం చదువుతుంటే—మన పరిస్థితిని చూచి ఏడవ్వాలో నవ్వాలో తెలియలేదు. ఏడుపుకన్న నవ్వు వాంఛనీయం కనుక నవ్వేద్దాం!!


ఏమంటారు?

○ ○ ○ ○

[ఈ నెలతో ఈ శీర్షికకు ఏడాది నిండింది. ఆగస్టు '80లో ఈ శీర్షికను ప్రవేశపెడుతూ 'నిరంతర స్రవంతిగా ప్రవహించే మానవానుభవాల సంపుటిని, ఈ అనంతమైన క్షీరసాగరాన్ని మథించి, మహానుభావుల జీవితాలను చిలికి చిన్న చిన్న వెన్నముద్దలను వెలికి తీయడం-' దీని ఉద్దేశంగా నిర్దేశించడం జరిగింది.

ఈ శీర్షిక నింతటితో చాలిస్తున్నాము.

వాకాటి పాండురంగారావుగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట
విజయవాడ.2
గ్యారంటీ వెండి జరీ
కంచి
ఆరణీ
ధర్మవరం
టిస్టెడ్ జరీ
బెంగుళూరు
బెనారస్
పట్టు చీరలకు
టెరీన్స్ సూటింగులు
షర్టింగులకు
Hema

ఉన్నోళ్ళు

చిట్టారెడ్డి సూర్యకుమారి

మధ్యాహ్నం వేళ సూర్యుడు ఆకలితో మండి పడు తున్నట్లున్నాడు. ఆ వేడి భరించలేనట్లు ఆ పూరిల్లు ముడుచుకుని కూర్చున్నట్టుంది.

ముడుచుకున్న పూరింటి వసారాలో మిషన్ తొక్కుతూన్న వరలక్ష్మి తడిక సందులోంచి దోవమీదకు చూసింది, అమ్మ వస్తుందేమోనని.

బడినుంచి వచ్చిన తమ్ముడు పలకా, పుస్తకం చాపమీదకువిసిరి ఆడుకోటానికివెళ్ళాడు. ఆటల్లో ఆకలి మరచి పోదామని వెళ్ళిన వాడు ఒకటి, రెండు సార్లువచ్చి చూశాడు, అమ్మవచ్చిందేమోనని—అన్న తెచ్చిందేమోనని.

కూలి పనికి వెళ్ళిన నాన్న చీకట పడే వేళకి వస్తాడు. వస్తూ కూలి డబ్బులతో, బియ్యం పప్పులు తెస్తాడు—తెచ్చిన రోజు మిగిలితే చద్ది అన్నం తిని, నాన్న పనిలోకి, తమ్ముడు బడికీ పోతారు. అమ్మ ఆఫీసర్ గారింట్లో పాచిపనికి వెళ్ళుతుంది.

వరలక్ష్మి ఎనిమిదో క్లాసు వరకు చదువుకుంది. ఇంకాచదవాలని వున్నా బీదతనం చదువు కోనీయలేదు. వెనుక బడిన జాతుల వారికి కలెక్టర్ ఆఫీసులో కుట్టుమిషన్ నేర్పించి మిషన్లు ఇస్తారంటే తనూ వెళ్ళి మిషన్ నేర్చుకుని మిషన్ తెచ్చుకుంది. మిషన్ ఇంటికి వచ్చేంతవరకు గుండె పీకుతూనే వుంది. ఎక్కడ తను వెనుకబడిన జాతికాదని తెలుస్తుందోనని భయంతో.

బీదోళ్ళు వెనుక బడిన జాతివారికంటే హీనాతి హీనమైన వాళ్ళని తనను అడగ వచ్చిన వాళ్ళకి చెప్పాలనుకుంది వరలక్ష్మి.

అప్పుడే ఎండలో నుంచి వచ్చిన ఆదెమ్మ కళ్ళు చిట్లించి చూస్తూ "వరలక్ష్మీ? బబితమ్మ పెళ్ళి నిశ్చయమైంది. సరిగ్గా నెల రోజులకి ముహూర్తం పెట్టుకున్నారు." సంబరంగా అంది. చినిగిన లంగా కుట్టుతున్న వరలక్ష్మి తలెత్తి తల్లి వైపు చూసింది.

ఎనిమిదో క్లాసువరకు బబిత, వరలక్ష్మి కలిసి చదువుకున్నారు. బబిత ఇంట్లోనే ఆదెమ్మ పనిచేస్తుంది—ఇక ఆ ఇంట్లో సందడి, పెళ్ళి పనులు, వూహిస్తూ సంబరంగా వచ్చింది ఆదెమ్మ. బబిత వయస్సున్న కూతురు ఇంట్లోవుంది, పెళ్ళిచేయాలి అన్న తలంపే లేనట్టున్న తల్లిని చూసి కళ్ళు మిషన్‌వైపుకు మళ్ళించింది.

ఆ రోజు నుంచే బబిత ఇంట్లో పని మొదలైంది. బబిత అమ్మగారు వసుంధర మద్రాస్ వెళ్ళారు. నూటొక్కచీరలు కొనుక్కు వచ్చారు. ఆదెమ్మకు ఆ చీరలు చూపిస్తూ "వరలక్ష్మికి మిషన్ వుంది కదూ చీరలకి ఫాల్స్, పైట చెంగులు కుట్టివ్వమను." తీయగా నవ్వుతూ మృదువుగా చెప్పింది వసుంధర.

"అబ్బా! ఎన్నిచీరలు!" అమ్మగారి గొప్ప తనానికి మురిసి పోతూ చేతులు కడుక్కొని పైట చెంగుకు తుడుచుకుని చీరలను ముట్టుకుంది. "ఆదెమ్మా! మిషన్



ఇక్కడికే తెచ్చి కుట్టిస్తే బాగుంటుంది కదా! అక్కడా ఇక్కడా పడేస్తే చీరలు నలిగి పోతాయేమో!" అంది.

"అవునవును" అంటూ వరలక్ష్మికి ఇష్టం లేకపోయినా మిషన్ తరలించింది ఆదెమ్మ.

చీరనుగాక, లోపలి లంగాలు, దిండు కవర్లు, ఇంకా ఏం కావాలో వరలక్ష్మి ముందువేసి అర్జంటుగా కుట్టివ్వమని అడిగేది వసుంధర.

వరలక్ష్మి వరండాలో బట్టలు గుట్ట ముందు కూర్చుని తలెత్తకుండా కుట్టుపనిలో నిమగ్నమైపోయింది.

చీరకు ఒక ఫాల్ కుట్టినందుకు రెండు రూపాయలు తీసుకుంటాడు బాంబే టైలర్స్. వందకు పైగా చీరెలు, దిండుకవర్లు, రిపేర్ చేసిన జాకెట్లు అవీఇవీ కుట్టినందుకు కనీసం రెండువందల యాభై రూపాయలువస్తాయి. అమ్మగారు దయదలిస్తే మూడు వందలు ఇవ్వవచ్చు. ఆ వచ్చేమూడు వందల రూపాయలకు ఏమేమి చేయవచ్చో మనస్సులోనే లెక్కవేయసాగింది వరలక్ష్మి. వచ్చేది వర్షాకాలం. ఒక యాభై రూపాయలతో ఇంటికి కప్పువేయించుకుంటే వెచ్చగా పడుకోవచ్చు. నాన్నకి, తమ్ముడికి బట్టలు కొనవచ్చు, పండుగకు కొత్తబట్టలు తీసుకుని ఎన్ని నెలలైందో! అలాగే వెండి మువ్వల పట్టీలు కొనుక్కోవాలి..... అలా వరలక్ష్మి కలలుకంటూ వున్నోళ్ళ ఇంట్లో వేడుక ఎంత ఆడంబరంగా జరుగుతుందో చూస్తోంది.

బబితకు అందం వుంది. చదువుంది. ఆఫీసర్ కూతురు, మరో ఆఫీసర్ కి భార్య అవుతోంది! ఆస్తిపరులు; బోలెడంత కట్నం ఇస్తున్నారు. కళ్ళు జిగేల్ మనిపించే నగలు చేయిస్తున్నారు. అటు మద్రాస్ ఇటు హైదరాబాదుకు వెళ్ళివస్తూ కొంటూనేవున్నారు.

అయ్యగారి కూతురికి పెళ్ళి అని బియ్యం నుండి, జీడిపప్పు వరకు బస్తాల్లో దింపుతునే వున్నారు. వూరికే వచ్చినవాటిని ఎంతో ఆప్యాయంగా ఇంట్లో భద్రపరుస్తున్నారు వసుంధరగారు నగదు రూపంలో ఇచ్చేవాళ్ళు ఇస్తూ అమ్మగారి దీవెనలు పొందుతున్నారు. ఆ వైభవానికి వరలక్ష్మి అబ్బుర పడసాగింది.

ఎప్పుడు తెల్లవారుతుందో, ఎప్పుడు పొద్దు వాలిపోతుందో! గుర్తించకనే రోజులు అలా గడిచి పోయాయి పనిలో. రేపు పెళ్ళి అనగా వరలక్ష్మి మిషన్‌మీద నుంచిలేచింది.


బబిత పెళ్ళి వైభవంగా జరిగింది–ఆ వేడుకలు కన్నెపిల్లలకు ఏవోతీయని వూహలు రేపాయి. ఆ శుభ ఘడియకై వారి మనస్సులు పురకలు వేశాయి. వరలక్ష్మికి వున్నోళ్ళ పెళ్ళి చూడడం ఇదే మొదటి సారి. అసలు తనకి పెళ్ళిఅవుతుందా! అయినా మరొక కూలికి భార్య అవుతుంది. ఈ గుడిసె నుంచి మరో గుడిసెకు పోతుంది. అతను కూలిడబ్బులు తెచ్చిన రోజు అన్నం వండుతుంది–లేనిరోజు కాళ్ళు కడుపులో ముడుచుకుని పడుకుంటుంది. తనకు వచ్చే డబ్బుల్లో మువ్వల పట్టీలు కొనుక్కుంటాను అని అంటే అమ్మ తనేదో గొంతెమ్మ కోరిక కోరినట్లు చూసి "ఆడబ్బులో నా చీటిడబ్బు చేర్చి నీ పెళ్ళి చేయాలి" వరలక్ష్మి అంది. చీటిడబ్బు రెండు వందలు కలిపితే మొత్తం ఐదు వందలవుతుంది. బబిత కట్టిన చీర ఖరీదు అవదు తనపెళ్ళి. వారి జీవితాలకి తన బ్రతుకును పోల్చుకోను భయంవేసింది. వరలక్ష్మి దీర్ఘంగా నిట్టూర్చి లేచి నిల్చుంది. పెళ్ళి తంతు పూర్తి అయింది. లోపల హాల్లో విందు మొదలైంది. వసుంధరగారు– అయ్యగారితో కలిసి పంక్తి పంక్తికి వెళ్ళి అడిగి అడిగి, వడ్డిస్తున్నారు. వద్దు అంటున్నా బలవంతం చేసి విస్తర్లల్లో వడ్డిస్తూనేవుంది. పిల్లలు లడ్డూలతో ఆడుకొంటూ ఎక్కువై విసిరి కొడుతున్నారు.

మూడు గంటలైంది. పనివాళ్ళు భోజనం చేయటానికి ఏదోపని అడ్డు తగుల్తూనే వుంది.

వరలక్ష్మి నిలుచుని, నిలుచుని పుస్సూరంటూ ఇంటికి వెళ్ళిపోయింది.

అర్ధరాత్రి దాటాక ఆదెమ్మ వచ్చి పడుకుంటుంటే 'ఏంతెచ్చావే' అన్నాడు ఆదెమ్మ భర్త పడక మీద నుంచిలేస్తూ 'ఏంతెచ్చానూ? నాకాళ్ళు నాచేతు'లుఅంటూ పైటచెంగులో కట్టుకున్న లడ్డుతీసి భర్తచేతుల్లో వుంచింది. అమ్మగారిక్కి వచ్చిపోయే చుట్టాలకి మర్యాద చేయటంలో సరిపోయింది. వచ్చినవాళ్ళంతా బాగా వున్నవాళ్ళు. ఒక్కొక్క అమ్మగారు గంటకోచీర మార్చారు పెళ్ళిలో. ఆ సంబరం చూడటానికి రెండు కళ్ళూ చాలలేదు.

మిగిలిపోయిన పిండి వంటలు చిన్న చిన్న బుట్టల్లో నింపి బలవంతం చేస్తూ ఒక్కొక్కరి చేతికి ఇచ్చింది. కాని, అక్కడే నిలబడిన


లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే పరిశుభ్రంగా ఉంటారు మీరు; ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి...
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది
LIFEBUOY
for health
హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

హెచ్చరిక

ఆకాశవాణి
వాతావరణ హెచ్చరిక
"అలలు
ప్రశాంతంగా వున్నాయని,
సముద్రంపై స్వారీ చేయకండి
దోచేయకండి-
ముడుచుకున్న కెరటాల్లో
మదువు కల్గి ముసలం పుడ్తే-
అలలు కరవాలాలు చాచి
అణగద్రొక్క వచ్చు-"
శాస్త్రజ్ఞులు చెబుతున్నారు
"ప్రళయానికి పూర్వం
ప్రకృతి స్తంభిస్తుందని...."

సి. హెచ్. కె. నాగేశ్వరరావు

తనకిగాని తన కోడిక్కిగాని ఇంద అని చేతిలో పెట్టలేదు. ఎవ్వరిచ్చారో లేక క్రింద ఒడినది తెచ్చుకున్నాడో, కొడుకు తెచ్చి పచ్చాడు దాచమని, ఆది చెంగులో కట్టు ఇకుది.

వున్నోళ్ళు, వున్నవాళ్ళకే పెడతారు. చూస్తూ చూస్తూ బీదోళ్ళ చేతిలో పెట్టను వున్నోళ్ళకి మనస్సు రాదు! అని అనుకుంటూ నేలపైకి వొరిగింది. అలసిన శరీరం నేలకంటగానే నిద్రలోకి జారిపోయింది.

ఆ నెలంతా పగలు నడుం వాల్చక పని చేసింది ఆదెమ్మ. చేసిన పనికి ఫలితం వుంటుదన్న ఆశతో అమ్మాయిగారి పెళ్ళికి కొత్త చీర తీసిస్తారని, ఆశతో మరీ, మరీ అమ్మగార్కి తృప్తి కలిగేలా పనిచేసింది.

పెళ్ళి ఇంట్లో హడావుడి తగ్గిపోయింది. బబిత భర్తతో హనీమూన్‌కి కాశ్మీర్‌కు వెళ్ళింది.

ఆరోజు వరలక్ష్మి వచ్చి వరండాలో వినయంగా నిలుచుంది; వాడిన పట్టుచీరలు ఇస్త్రీకి పంపుతున్న వసుంధర విసుగ్గా వరలక్ష్మి వైపు చూసి, లోపలికి వెళ్ళి నోట్లు తెచ్చి వరలక్ష్మికి ఇచ్చింది. వాటిని ఆప్యాయంగా రెండుచేతులు చాపి అందుకున్న వరలక్ష్మి కళ్ళు ఆశ్చర్యంగా విచ్చుకున్నాయి. ఆ రెండు పదుల నోట్లనుచూసి బిగ్గరగా అరవాలనీ, గుండె బాదుకుని ఏడ్వాలనిపించింది. కానీ ఏమి చేయ లేక, 'అమ్మా!' అంది.

నెలరోజులు తలెత్తకుండా పని చేసిన ఖరీదు ఇరవై రూపాయలా?

తను చేత్తోకుట్టిన నూటొక్క చీరలు— అలా అలల్లా గాలిలో తేలిపోతున్నాయి. వరలక్ష్మి కళ్ళముందు, కప్పు ఎగిరిపోయి అస్థి పంజరంలావున్న తనపూరిల్లు ముడుచుకుని కూర్చుంది. ఆ కప్పుపై నిలుచున్న వసుంధర డేగలా మారి పైకెరిపోతూంది, దాని నోట్లో తన వెండి మువ్వల పట్టీలున్నాయి—

"ఏంటీ! గుడ్లు మిటకరించి చూస్తూ న్నావు! ఎంత కావాలేంటీ!" అంటూ వసుంధర మరో ఐదురూపాయల నోటు విసిరివెళ్ళింది వసుంధర. నోటును ఎత్తి కళ్ళకు అద్దుకుని, కూతురి చేతిలో వుంచి 'పదతల్లి' అని కూతురుని చూసింది ఆదెమ్మ. పెళ్ళికి లక్షలు ఖర్చు చేసిన వసుంధర తన కష్టార్జితం తనకి ఇవ్వటానికి ఎందుకు వెనకాడిందో!.... వున్నవాళ్ళ మనస్సు అర్థం చేసుకోలేక వరలక్ష్మి దేవుడ్ని ప్రశ్నిస్తున్నట్లు ఆకాశంవైపుకుకన్నులెత్తిచూసింది.

చేతిలో విచ్చు రూపాయల్లో దేశప్రగతీ, ధర్మచక్రం, ఆనకట్టలూ-అవి డబ్బెక్కువయిన వాళ్ళకి! మరి బీదవాళ్ళకు—ఆ బొమ్మల్లో దేశప్రగతి, ధర్మచక్రం వంకర నడక-ఆనకట్ట వదలిన నీటిలో కొట్టుకుపోయే ఖర్మ.

బంగళానీడల్లోంచి వెలుతుర్లోకి అడుగులు వేస్తున్నారు వాళ్ళు....

(AIR సౌజన్యంతో)

సీరియల్

సౌభాగ్యలత

ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రామశాస్త్రి

(గత సంచిక తరువాయి)

"లేదు. నేనూ మీలాగే మొదట కోప్పడ్డాను వివరాలు తెలియక. మోహన్‌ను యింటికి తీసుకువచ్చింది మొన్న. మనం ఇక ఆలోచించాల్సిన పని లేదు."

తల్లి తన తరఫున మద్దతుగా మాట్లాడుతోంటే ధైర్యంగా ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ గర్వంగా వకుళ దెస చూసింది శశిరేఖ.

"అంతటి గొప్పవాడని మురిపెమేనా? అటువంటివాళ్ళకు ఎంత కట్నం గుమ్మరించాలో ఏమైనా ఆలోచించారా తల్లీ కూతుళ్ళు?"

బాంబు పేలింది.

విశ్వేశ్వరి తగ్గదలచుకోలేదు.

"ఫలితమున్నచోట యిస్తేనేం? అంతా వాళ్ళకిగాక యింకెవరున్నారు మనకు? అయినా యిష్టపడి చేసుకుంటున్నతడు ఎందుకడుగుతాడు? శశికి యింత పెద్ద సంబంధం వస్తే రేపు అతడే వకుళకు కూడా తనవంటి వాడినే కుదుర్చుతాడు. మనకు నిశ్చింత, హోదా పెరుగుతుంది."

కాబోయే అల్లుని తలచుకుని, కుమార్తెకంటె ఆమే కలలలో తేలిపోతోంది.

రఘురామయ్య మరి మాట్లాడలేదు.

భోజన పళ్ళేలు విసురుగా త్రోసివేసి, తన గదిలోనికి వెళ్ళిపోయాడు.

విశ్వేశ్వరి విస్మయంగా చూసింది.

"మరీ మంకుతనం పసిపిల్లాడిలాగా—పరిస్థితి అర్థం చేసుకోరేం?" అని సణిగింది చికాకుగా.

శశిరేఖ నిర్లక్ష్యంగా చూసి, భోజనాని కుపక్రమించింది.

వకుళ బాధగా, నిస్సహాయంగా చూసింది.

ఆమెకూడ భోజనం వదలిలేసింది.

"అమ్మా! నాన్నగారి భోజనం ఆయన గదిలోనికి తీసుకువెళ్ళి యిస్తావా?"

విశ్వేశ్వరి విసుగ్గా చూసింది.

"నామీద కోపంతో నేగా వెళ్ళిపోయారు? నువ్వే తీసుకుపో"

మేడ వరండాలో వాలుకుర్చీలో కనులు మూసుకుని వున్న రఘురామయ్య వకుళ రాకను గమనించలేదు.

ఓపికగా వేచి వున్నది ఓర్పుమంతురాలైన వకుళ.

చాలసేపటికి కనులు విప్పిన అతడు "ఏమిటమ్మా?" అన్నాడు.

వకుళ మాట్లాడలేదు. మౌనంగా అతడి ఎదుట ఒక గుండ్రబల్ల ఉంచి భోజన సామగ్రి దానిపై సర్దసాగింది.

"వద్దమ్మా. తీసుకుపో, ఆకలి లేదు"

వకుళ కదలక మెదలక నిలబడింది.

"హు. ఏమనుకున్నాను? ఏం జరుగుతోంది? శ్రీమంత్ నిలచినచోటే సిరిసంపదలకూ సుఖసంతోషాలకూ నిలయం. వీళ్ళకది తెలియడంలేదు"

"ఏం చేస్తాం? మీరు భోజనం చేయండి నాన్నగారూ"

"ఏం భోజనమమ్మా? ఛీఛీ, శశిలో యింత మూర్ఖత్వమా? శ్రీమంత్‌ను పోగొట్టు కుంటున్నానంటే నా కుడిభుజమే పోయినంత బాధ కాదూ?" బాధగా కణతలు రుద్దు కున్నాడు. "ఎక్కడ ఏ పుణ్యాత్మురాలు బంగారుపూల పూజ చేస్తోందో ఈ సుగుణ మూర్తికోసం?"

పావుగంట గడిచింది.

తండ్రి భోజనం చేయలేదు.

కుమార్తె అక్కడనుండి కదలలేదు.

"నాన్నగారూ" మంద్రస్థాయితో సంబోధించింది.

"ఊ"

"మీకూ....అతడికీ అభ్యంతరం లేకపోతే...."

"ఏమిటీ?"

"మీకూ శ్రీమంత్‌కూ అభ్యంతరం లేకపోతే శ్రీమంత్‌ను.... నేను వివాహం చేసు కుంటాను!"

ఆశ్చర్య విస్ఫారిత నేత్రాలతో దిగ్గున లేచి కూర్చున్నాడు రఘురామయ్య.

"ఏమన్నావ్?"

తల వాల్చుకున్న వకుళ నెమ్మదిగా జవాబిచ్చింది. "అక్క ఎటూ తన నిర్ణయం మార్చుకోదు. శ్రీమంత్ పరాయి మనిషైపోవడం మీరు భరించలేరు. అందుకు.... ఇదొక్కటే మార్గం నాన్నగారూ"

అనేక భావాల అలలు త్వరితగతిని కదలిపోయాయి రఘురామయ్య వదనంలో.

"వద్దమ్మా, వద్దు. ఎలాగో ఓలా జరగనీ! నీవు అంత త్యాగం మాత్రం చేయవద్దు. శ్రీమంత్ నీకంటె వయసులో చాలా పెద్ద. అదీగాక అతడికి యింత అవమానం జరిగాక ....ఇంకే ముఖంతో మరో ప్రస్తావన సలిపేది?"

కొద్ది క్షణాలు ఆలోచించింది వకుళ.

"ఫర్వాలేదు నాన్నగారూ, వీలు చూచుకొని పోనీ నేనే మాట్లాడతాను........ మీరన్నట్లు అతడు చాలా ఉన్నతుడు"



"ఏమో! నీ యిష్టం, నా కేమిటో అంతా అయోమయంగా వున్నది"

11

"శారదా!"

ఎవరో పిలుస్తున్నారు. శ్రీమంత్ బయటకు వచ్చాడు, "శారద లేదండీ!" అంటూ. వకుళ నిలబడి వున్నది.

"ఓ! నువ్వా వకుళా, రా ఎవరో అనుకున్నాను"

దరహాస వదనంతోనే పిలచినా, ఆ వెనుక నున్న నీలి నీడలను వకుళ గుర్తించక పోలేదు.

"ఏం లేదూ! శారద కొనుక్కున్న పెండ్లి చీరలు చూడటానికి రమ్మన్నది....ఉన్న దనుకుని వచ్చాను. మళ్ళీ వస్తాను."

"కూర్చో, బహుశః వచ్చేస్తుంది. ఈరోజు నగలకోసం వెళ్ళినట్టున్నారు శారదా, నాన్నగారూ"

వకుళ వదనం చిన్నబోయింది.

"నగలకు వెళ్ళేప్పుడు నన్నూ పిలుచుకుపోతానన్నది మొన్న మాటలలో?"

శ్రీమంత్ ముఖంలో రంగు మారింది.

మరో దిక్కుకు చూస్తూ అన్నాడు: "నేనే వద్దన్నాను వకుళా! ఎందుకు మా విష యాలలో అడుగడుగునా మీకు శ్రమ ఈయడం?"

వకుళ వదనం పాలిపోయింది.

"శ్రీమంత్! ఇంతలోనే అంత పరాయివాళ్ళమైపోయామా? శారదా నేనూ చిన్ననాటినుండీ స్నేహితులమే. విడదీసే హక్కు మీకు లేదు" అన్నది గద్గద స్వరంతో.

శ్రీమంత్ వదనం కూడ నీలిమేఘాచ్ఛాదితమైనది.

"హక్కులూ, ఆశలూ—వున్నవనే అనుకుంటూంటాం. కానీ అవి ఎప్పుడు ఎగిరి పోతాయో ఎవరికి తెలుసు?" కంఠం తక్కువ స్థాయిలో వున్నప్పటికీ మాటలు స్పష్టంగా వున్నాయి.

అతడామె దెస చూడటంలేదు. బయట మామిడి చెట్లను చూస్తూ కిటికీ చెంత నిలచి వున్నాడు.

వకుళ మెల్లగా లేచి అతడివద్దకు నడచింది.

"శ్రీమంత్! నీ మనసులోని బాధ నాకు తెలును. నేనూ, నాన్నగారు కూడ చాలా బాధపడుతున్నాం, జరిగిన అవమానానికి అక్క తరఫున నేను నిన్ను క్షమాపణ వేడుకుంటున్నాను."

శ్రీమంత్ చలించలేదు. ఇటు తిరగలేదు.

"పోనియ్ వకుళా! మధ్యన నీవెందుకు మనసు నొచ్చుకుంటావు? కొందరి జీవితాలు కథలలా మలుపు తిరుగుతూంటాయి, అందులో నా జీవితమూ వున్నదేమో?"

"శ్రీమంత్!"

"........"

"శ్రీమంత్, నిజం చెప్పేస్తున్నాను. నేను శారద లేదని తెలిసే....నీతో మాటలాడా లని వచ్చాను. నీవు అనుమతించితే ఒక్క కోరిక...."

"ఏమిటది?" గిరుక్కున ఇటు తిరుగుతూ విస్మయ సంశయాలతో అడిగాడు.

"అక్క చాలా అదృష్టవంతురాలయ్యిందేది-నీతో జీవితం పంచుకుంటే. కాని ఆమె కనులకూ మనసుకూ ఏదో పొర కమ్మింది! ఆమె కాలదన్నుకొన్న అదృష్టాన్ని నేను అందుకొని పూజ చేసే అవకాశ మియ్యి"

శ్రీమంత్ భృకుటి ముడివడింది.

వకుళ అతి ప్రయత్నంతో తల పైకెత్తి, సిగ్గును ప్రక్కకు నెట్టి ఆతడి వదనంలో సమాధానం వెదక ప్రయత్నించింది—కానీ నిరాశే ఎదురైంది.

ఆమె ఎన్నడూ చూడనట్టి కఠిన గాంభీర్యం అలముకొన్నది శ్రీమంత్ ముఖంలో. ఆ నేత్రాలు అతి తీక్షణంగా చూస్తున్నాయి.

వ్యాకులపాటుతో కనులు వాల్చింది వకుళ.

అతి ప్రయత్నంమీద మాటలాడ గలిగింది.

"శ్రీమంత్, అక్క నీకు వాగ్దత్త అనుకొని నేనెపుడూ ఆ దృష్టితో నిన్ను చూడ లేదు. కానీ....నీపై అంతకు పూర్వం గల గౌరవ భావం అక్క ఉద్దేశ్యం తెలిసిన తర్వాత ఆరాధనగా రూపాంతరం చెందింది...."

ఆమె మాటలు ఆగాయి, శ్రీమంత్ అయిష్టం సూచించే స్వరంతో అదిలించడంతో.

"వకుళా! వెళ్ళు. ఏమీ మాట్లాడకు"

వకుళ పేలవంగా నవ్వింది.

"శ్రీమంత్ ! నేను వెఱ్ఱి ఆవేశంతో—క్షణికమైన నిర్ణయాలతో రాలేదు, అక్కలాగా చపల చిత్తననే భావం నా ఎడల రానీకు, ఎంతకాలంగానో నామనసులో ఈ ఆశ గుప్తంగానే వుండిపోయింది, అయితే, ఈనాడు నాన్నగారి బాధ చూచాకా నా మనసును వెల్లడించగల ధైర్యం వచ్చింది."

"నాన్నగారి బాధా ?"

"ఔను శ్రీమంత్ ! నిన్న, ఈరోజుకూడ బతిమలాడి కూడా నాన్నగారిచేత భోజనం చేయించలేకపోయాను. "నా శ్రీమంత్‌ను ఎలా వదలుకోను ? శశి మూర్ఖురాలై



OBM 6617 TL

మీ కుటుంబానికి రుచికరమైన బోర్న్‌విటా యివ్వండి. బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల <u>కోకో</u>, <u>మాల్ట్</u>, <u>పాలు</u>, <u>పంచదార</u> సమృద్ధిగా వున్నాయి.

ఇప్పుడు! ఎంతో పొదుపు పూర్తిగా ఒక రూపాయి పొదుపు రీఫిల్ ప్యాక్ కొన్నప్పుడు

క్యాడ్‌బరీస్

బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

పోయిందే!" అంటూ ఒకటే బాధపడుతున్నారు"

దీర్ఘంగా నిట్టూర్చి, అటూ యిటూ పచార్లు చేయసాగాడు శ్రీమంత్ !

"శ్రీమంత్ ! నిజంగా నాన్నగారీ బెంగతో ఏమైపోతారో నని భయంగా వున్నది! ఆయనకు నీవంటే యిష్టమూ అభిమానమో ననుకున్నాను యింత కాలం; కానీ యింతటి గౌరవ వాత్సల్యాలున్నాయని యిపుడే గ్రహించాను. శ్రీమంత్ తన అల్లుడని ఏనాడోనిర్ణయించుకున్నారు, ఈనాడు మార్పును సరిపెట్టుకోలేక పోతున్నారు."

నీరసంగా నవ్వాడు శ్రీమంత్,

"మా నాన్నగారి సంగతీ అలానే వున్నది, కానీ మనం నిస్సహాయులం, ఇతరుల కొరకు మనసును చంపుకొని మరొకరిని వివాహమాడలేము ! ప్రేమ జనించేది ఒకసారే; హృదయం కోరేది ఒక్కరినే , ఆ కోరిన వారిని వరించగల అదృష్టం కొందరికే."

"అవతలి వ్యక్తి ఆ విషయం గ్రహించనపుడు మనసునూ, దారినీ మరొకవైపు మళ్ళించడంలో తప్పు లేదు కదా ?"

"అది అసాధ్యం, దయచేసి వెళ్ళు వకుళా, నాకీ పరిస్థితి చాలా యిబ్బందిగా వున్నది. నీవు నాకు ఒక స్నేహితురాలివి మాత్రమే, మరో భావం ఏ నాడూ లేదు."

ఖండితంగా అని వెనుకకు తిరిగి నిలబడ్డాడు శ్రీమంత్ ఆమెను సూటిగా చూడలే నట్లుగా.

బాధాపూర్వకంగా నిట్టూర్చింది వకుళ.

"ఈ విధంగా మాట్లాడ వలసి రావడం నాకూ చాలా సిగ్గుగా వున్నది, కానీ మనమంటే శ్రద్ధలేని వారినిగురించి మన జీవితం వ్యర్థం చేసుకోనవసరం లేదనుకుంటు న్నాను, ఎవరి జీవితం గురించి వారుకూడా ఆలోచించు కోవాలి."

నిష్క్రమించిన వకుళ దెస అతడు కన్నెత్తికూడా చూడలేదు: కానీ క్షణకాలం మనసు ఆలోచించింది.

"అక్కకూ చెల్లికీ ఎంత తేడా ! ఎంత భిన్న మనస్తత్వాలు !"

మరుక్షణంలోనే ఆ విషయాలు పూర్తిగా విస్మరించి చెల్లెలి పెండ్లి పనులలో నిమగ్నమయ్యాడు.

12

శారద పెండ్లి శక్తిమేరకు ఘనంగానే జరిపాడు శ్రీమంత్. కోటయ్యతోపాటు రఘురామయ్యకూడా అతి బాధ్యతాయుతంగా ప్రవర్తించాడు—ఆ స్నేహాన్ని చూచి చూపరులు ఈర్ష్య చెందేటంతగా. శారదకు స్వంత సహోదరివలె వెన్నంటి తోడు నీడై తిరిగింది వకుళ. ఆ కలిమిడికి శారదా కోటయ్యలు అమితంగా ఆనందించారు.


కానీ శ్రీమంత్ వకుళను గమనించనే లేదు, కంటి చూపు సైతం దుర్లభం కావించిన శశిరేఖ కోసం అతడి అంతరంగం ఆక్రోశ పూరితమైంది. కోటయ్య మనసు కూడ ఆవేదనా భరితంగానే వున్నది.

"శశి ఒక్కసారైనా ఇటు వచ్చింది కాదు, తనుకూడా ఈ రెండ్రోజులూ యిక్కడ భోజనం చేస్తే నాకెంత తృప్తిగా వుండును!" అన్నాడు.

రఘురామయ్య మ్లాన వదనంతో సమాధానమిచ్చాడు,

"స్నేహితులంతా నాగార్జునసాగర్ కాబోలు—చూడ్డానికి వెళ్ళారు, ముందే వేసుకున్న ప్రోగ్రాం అట. అంచేత నేనూ గట్టిగా వారించలేదు."

పంక్తి భోజనాలవారికి వడ్డన చేస్తూన్న శ్రీమంత్ ఆ మాటలు విన్నాడు.



బాధగా మూలిగింది అతడి ఎద.

"ఏనాడైనా అనుకున్నానా నాకూ శశికీ యింత దూరం ఏర్పడుతుందని!"

ఆ ధ్యాసలో పడిన అతడు కూర అడిగిన వారికి పెరుగూ, చారు అడిగినవారికి పిండివంటలూ వడ్డించి నవ్వుల పాలయ్యాడు.

"ఏం బాబూ అంత పరధ్యానం?"

తాను తింటూన్న భోజనంలో చారులా వడ్డించబడుతూన్న నేతిని విస్మయంగా చూస్తూ అడిగాడు ఒకముఖ్య బంధువు—అతడు పెండ్లి కుమారునికి స్వయంగా మేనమామ.

పరధ్యానం వదలిన శ్రీమంత్ ఖంగారుగా చూచాడు, అటుయిటూ అందరూ తననే ఆశ్చర్యంగా చూస్తున్నారు, అక్కడ నిలవలేక వేగంగా లోనికి పారిపోయినట్లే వెళ్ళిపోయాడు శ్రీమంత్. అయితే కొన్నిమాటలు వెన్నంటివచ్చి అతడి కర్ణపుటాలను సోకాయి.

"ఒక్కగానొక్క చెల్లెలు, వెళ్ళిపోతోందని బెంగ కాబోలు!"

"అదికాదులే. ఏ వయస్సుకు ఆ ముచ్చట అనీ—అతని పెండ్లికూడా అయిపోయి వుంటే బాగుండేది, వయస్సు ముదరకపోయినా తక్కువకాదుగా? పెండ్లి వయసే మరి!" "రఘురామయ్యగారి కూతుర్నే ఇస్తారని విన్నాం?" "అదేదో బెడిసి కొట్టిందని కూడ వింటున్నాం ఈమధ్య."

సిగ్గుపడిన శ్రీమంత్ చాలాసేపటివరకూ గదిని వదలి బయటకు రాలేదు.

అంపకాలు అయ్యాయి.

వధువుతో సహా పెండ్లి వారు నిష్క్రమించారు.

అంతవరకూ సందడీ సంరంభాలతో. చుట్టపక్కాలతో కళకళ లాడిన ఇల్లు చిన్నబోయి, భయంకర నిశ్శబ్దానికి ఆలవాల మైంది.

కొటయ్య గుండె లవిసెలా దుఃఖించాడు వీడ్కోలు తీసుకుంటూన్న కుమార్తెను అక్కున చేర్చుకుని.

తానూ కన్నీటిని ఆపుకొంటూ చెల్లెలిని ప్రేమగా సాగనంపిన శ్రీమంత్ మదిలో అనేక ప్రశ్నలూ ఆలోచనలూ.

'ఏమిటిది ?'

"ఆడపిల్ల పుడితే ఏడుస్తారు, అయినా అబ్బురంగానే పెంచుకుంటారు, వేడుకలు చేస్తారు, అవతారమెత్తి పెండ్లి చేస్తారు, తల తాకట్టు పెట్టి అయినాసరే, కొంపాగోడూ అమ్ముకున్నాసరే అతి ప్రయత్నం మీద ఆమెకు ఓ యిల్లూ, భద్రతా ఏర్పరచి, ఆమె యింటికి ఆమె వెడుతూంటే ఏడుస్తారు—ఏమిటీ వింత స్వభావాలు !"

"తల్లీ, చెల్లీ, అక్కా అనే తోడు ఎవరూలేక ఒక్కతెనూ పంపాను శారదను, ఈ క్రొత్తరోజులలో కొన్నాళ్ళు పుట్టింటివాళ్ళు ఒకళ్ళు సాయంగా వుంటే ఎంత బాగుండేది !" అని బాధపడ్డాడు కోటయ్య.

నిజమే-నన్పించింది శ్రీమంత్‌కు.

"శారద లేని ఈ యిల్లు—అబ్బ ! ఎలాగరా అబ్బాయ్ ?" ఇంటిలోనికి వెళ్ళలేనివాడిలా బయట పందిరిలోనే ఓ వాలు కుర్చీలో కూలబడ్డాడు కోటయ్య.

సరిగా శ్రీమంత్ మనసూ అలానే వున్నప్పటికీ అతడు తన ఆందోళనను బహిర్గతం చేయడం లేదు. "ఇక శారద వస్తూపోతూ వుంటుంది. ఇంట్లో బొత్తిగా ఆడసాయం లేనిదే ఎలాగ ?"

సంభాషణ ఎటు మరలబోతూన్నదో గ్రహించిన శ్రీమంత్ గతుక్కుమన్నాడు, ఏదోపని మిషతో అక్కడ నుండి పారిపోవ ప్రయత్నించాడు.

కానీ తండ్రి విడువలేదు.

"నేను నీతో మాట్లాడుతుంటే నువ్వెక్కడికి పోతావు ? నామాట విను బాబూ, వచ్చిన బంధువులలో నలుగురైదుగురు నీ పెండ్లి ప్రస్తావన తెచ్చారు, మనం 'ఊ' అంటే తక్షణం సకల లాంఛనాలతో వివాహం జరిపించడానికి సిద్ధంగా వున్నారు, అందరినీ చూచి నీకు నచ్చిన పిల్లని నీవు ఎన్నుకోవడమే తరవాయి."

మూఢుడిలా అవాక్కయి చూడసాగాడు శ్రీమంత్.

అతడి ఎదలో బాధ అర్థమైంది ఆ తండ్రికి.

"అబ్బాయ్ ! శశి గురించి ఏదో ఆశపడ్డాం; బాధేమరి ! కానీ మరచిపోవాలి, ఏం చేస్తాం ? ఇది జీవితం ఆటు పోట్లకు తట్టుకోవాలి, అలా అధైర్యపడి నీరసించరాదు;"

"నాకేం అధైర్యం ?" బింకంగా అన్నాడు శ్రీమంత్.

"అదీ ! అలావుండాలి. అందుకే ఆ అమ్మాయి తల వాల్చుకునేట్టు అంతకు తీసిపోని అందగత్తెనే తెస్తాను, నువ్వు 'ఊ' అను చాలు."

బాధగా కణతలు రుద్దుకున్నాడు శ్రీమంత్.

"ఏమిట్రా ? చిలక్కి చెప్పినట్టు చెప్పినా ఏమిటి నీ అభ్యంతరం ?"

తండ్రికి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు శ్రీమంత్.

"నాన్నగారూ, మీరు కేవలం పెండ్లి కావడం వరకే ఆలోచిస్తున్నారు, ఇది మీ కాలం కాదు—కట్టి వదిలేస్తే తర్వాత సంసారం అదే నడుస్తుందనుకోవడానికి. ఆ తర్వాతి పరిణామాలన్నీ నేను ఆలోచిస్తోన్నాను, నన్నలా వుండనీండి నాన్నగారూ. నన్ను యిబ్బందులలో పెట్టవద్దు, ఈకాలం పద్ధతులు మీకు తెలియవు."

"ఎందుకు తెలియవు ? నాకన్నీ తెలుసు, అందరూ ఒకలాగావుండరు, ఊహించుకు

బెదరిపోతున్నావ్, అంతే."

తానెంత చెప్పినా పట్టు విడువక వాదించుతున్న తండ్రిని చూసి నిస్సహాయంగా నిట్టూర్చాడు శ్రీమంత్.

"చూడండి నాన్నా-నాకొచ్చే నెలజీతం ఆయిదారు వందలు మినహా మనకింకే ఆధారమూలేదు. ఉండటానికీ ఇల్లులేదు, ఇల్లుఅమ్మి శారద పెండ్లి అయితే చేశాము కానీ, ఇకనుండీ శారద రాకపోకల ఖర్చుయితేనేం—అల్లుడిగారి మర్యాదకైతేనేం, మన ఇరువురి బ్రతుకులూ గడవటానికైతేనేం ఈ ఉద్యోగ మొక్కటే ఆధారం, ఈ సమయంలో అనాలోచితంగా మరోవ్యక్తిని మనకు జత చేసుకుంటే ఎలాగడుస్తుంది ?"

"చోద్యం! నీ స్థాయిలో వాళ్ళెవరూ వివాహాలే చేసుకోకుండా సన్యసించి పోతారా అయితే ? అందరూ దర్జారాయుళ్ళూ, ధనవంతులూ వున్నారా లోకంలో ?"

"సన్యసించి పోరుకానీ వున్నదిచాలక అప్పుల పాలై పోతారు, ఇంకా చెప్పాలంటే—భార్యతో పిల్లలతో అద్దె కొంపల్లో అగచాట్లు ప్రారంభమౌతాయి. చాలీ చాలని జీతంతో తన షోకులూ, ముచ్చట్లూ, విలాసాలూ తీరకపోతే భార్య చేతనే అసమర్థుడిగా చిపడి కరింప బడతాను, అవహేళనల పాలై జీవచ్ఛవంలా తయారౌతాను, ఆ బాధలలోతీ] మీ ఆలన పాలనలూ, శారద మంచి చెడ్డలూ కూడ చూడలేని అశక్తుడి నౌతాను."

ఆవేశంతో చెప్పుతూన్న కుమారుని ఆశ్చర్యంగా చూస్తున్న కోటయ్య కనులలో అమిత సంతోష వాత్సల్యాలు చిందులు వేశాయి.

అయితే, ఆవేమీ గమనించలేని ఆవేశస్థితిలో వున్న శ్రీమంత్ ఖండితంగా అన్నాడు,

"అందుకే నేను వివాహం వద్దంటున్నాను, చిన్ననాటినుండీ కలసి మెలగిన—అన్నీ తెలిసిన శశిరేఖే నన్నర్థం చేసుకోలేక నా బీదరికాన్ని ఏవగించుకొంటే ఇక ఎవరో పరాయి పిల్ల అన్నీ సర్దుకు పోగలదనేది అడియాస.

ఆమె అసంతృప్తినీ భరించలేను; ఆమె కొరకు అధర్మమార్గాన నడచి అక్రమార్జన చేసి మానవత్వపు విలువలు పోగొట్టుకోలేను. అందుకే నన్నిక బలవంతం చేయవద్దు, శశికోసం దేవదాసు నయ్యాననే అపోహ కూడా వద్దు, ఇలా ప్రశాంతంగా బ్రతక నీయండి, చాలు."

కోటయ్య వదనంలో చిరుహాసం వర్తించింది.

"తెలిసింది నా కోడలు ఎలా వుండాలో! అటువంటి అమ్మాయి అయితే నీ కభ్యంతరం లేదుగా ?"

"అటువంటి అమ్మాయి వుండడం అసంభవం!"

సహనం సరిహద్దులు దాటిన శ్రీమంత్ విసవిసా నడచి నిష్క్రమించాడు.

13

"నేను అంతా విన్నాను కోటయ్యా!"

ఆ స్వరం వినవచ్చిన దెస ఆశ్చర్యంగా చూచాడు కోటయ్య.

ప్రక్కమేడ మీద రఘురామయ్య నిలబడి వున్నాడు.

ఎకా ఎకిన మేడదిగివచ్చి కోటయ్య దగ్గర కూర్చున్నాడు.

కొద్దిసేపు ఇద్దరూ మౌనంగానే కూర్చున్నారు.

హఠాత్తుగా కోటయ్య చేతులు పట్టుకున్నాడు రఘురామయ్య.

"శ్రీమంత్‌ను నాకు కాకుండా చేయకు కోటయ్యా!"

ఈ అర్థింపు విని కోటయ్య విస్మయంగా చూచాడు.

"నేనేం చేయగలను, నీ కూతురే తీసి పారవేసింది మమ్మల్ని."

"నాకు ఇంకో కూతురు కూడా వున్నది!"

కొన్ని క్షణాలు స్థంభించిపోయాడు కోటయ్య.

"హు! శ్రీమంత్ మరో అవమానాన్నెదుర్కోవడానికి సిద్ధంగా లేడు. ఆత్మాభిమాని!"

"వకుళ ఎంత నెమ్మదో నీకు తెలుసు."

కోటయ్య ఆలోచించాడు.

"రఘురామయ్యా, అలాగే జరిగితే అంతకంటే కావలసిందేమున్నది? శ్రీమంత్ ఈమధ్య అతి గభీరంగా మారిపోయాడు. పూర్వంవలె చనువుగా యిప్పుడు వాడితో మాట్లాడలేను."

"నాస్థితీ అలానే వున్నది, అయినా నీ దగ్గర దాపరికమేమిటిలే. అసలు ఈ పాదన వకుళ చేసినదే. అంచేత వాళ్ళిద్దరే మాట్లాడుకొంటే సరిపోతుంది."

"కానీయ్, దైవేచ్ఛ!"

14

కాఫీ చేస్తూన్న శ్రీమంత్ అలికిడి విని తిరిగి చూచాడు.

వకుళ!

పేలవంగా అన్నది!

"శారదలేదు, ఏమి అవస్థ పడుతున్నారోనని చూడ వచ్చాను."

అదివరలో అయితే ఏమైనా సరదాగా వుండేదేకానీ—ఇటీవల తమ ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ కారణంగా అంతకంటే మాట్లాడలేక పోయింది.

శ్రీమంత్ గంభీరంగా వుండిపోయాడు కాఫీ కలుపుతూ.

"లే, నేను కలుపుతాను;" అన్నది ఆడదిక్కు లేనట్లు స్పష్టంగా కనిపిస్తున్న వంటిల్లు అస్థవ్యస్థతను కలియ జూస్తూ.

"వద్దులే, అలవాటు పోతోంది—ఇదిగో—ఓ కప్పు తీసుకో."

మౌనంగా అందుకుంది.

ఇద్దరూ వచ్చి ముందుగదిలో కూర్చున్నారు.

"శారద అడ్రస్ కావాలి నాకు."

ఏదో ఒకటి మాట్లాడాలి గనుక మాటలాడుతోంది.

"నా టేబుల్‌పై వున్నది. తీసుకెళ్ళు."

ఎటో చూస్తూ సమాధానం చెప్పాడు.

కొన్నిక్షణాలు బరువుగా దొర్లి పోయాయి,

అంతలో ఆఫీస్ ప్యూన్ వచ్చి శ్రీమంత్‌కు ఓ కాగితం అందించి వినమ్రంగా నిలుచున్నాడు.

"అయితే నువ్వు చూసే వచ్చావా?" శ్రీమంత్ ప్రశ్న.

"రెండు ఇళ్ళు చూశాను బాబూ, మూడోదాని అడ్రస్ ఇపుడే తెలిసింది....... అద్దెలు ఏదీ రెండువందలకు తక్కువలేదు బాబూ, అంతకంటె తక్కువ దానిలో మీరుండలేరు."


"సర్లే. నేను చూచుకుంటాను సాయంత్రం, నువ్వు వెళ్ళు.
అతడు వెళ్ళిపోయాడు,
"ఏమిటది? మీరు అద్దెఇళ్ళు వెతుక్కుంటున్నారా?"
"మరి ఇల్లు అమ్మాక, యజమానికి ఒప్పజెప్పవద్దా?"
శ్రీమంత్! నాన్నగారు ఖాళీ చేయమనలేదేమో?"
"హు, ఇక ఆమాటకూడా అన్పించుకోవాలా?"
"ఎంత నిర్దయగా మాట్లాడుతున్నావ్, శ్రీమంత్, నాన్నగారు మీ విషయంలో మాట్లాడరు!"
మంచిదే, కానీ—చూడు వకుళా—ఎదుటివారి మంచితనాన్ని స్వార్థానికి వాడుకొనే ంటు లేదు నాకు. నాస్వశక్తితో జీవించడంలో లభించదు."
ఆ మాటలకు ఆరాధనగా చూచింది వకుళ.
"అందుకే........అందుకే నువ్వంటే నాకు యిష్టం శ్రీమంత్, ఆదర్శ పూరితమైన తుకులో నన్ను భాగం పంచుకోనీయ్."
"వకుళా!"
ఆవేశ వివశతతో అదలించినట్లే సంభోదించాడు.
"మీ నాన్నగారికోసం నీ బ్రతుకును త్యాగం చేయకు....కోరి కష్టాలు కొని ్కోకు:"
"ఎవరి జీవితంలో ఎపుడు కష్టాలు తలెత్తుతాయో, ఎపుడు సుఖాలు పెనవైచు ాయో ఎవరెరుగుదురు?
నా జీవితం ఒక ఉత్తమ వ్యక్తితో ముడిపడవలెనను కోవడంలో నాస్వార్థమేకానీ గం లేదు."
విసుగ్గా చూచాడు శ్రీమంత్.
"అర్థంచేసుకో వకుళా, ఇల్లూవాకిలీలేని ఈ బీదవాడితో నీ వంటి ధనవంతురాలు కు ఈడ్చులేదు, కొంపాగోడు లేని........?
"నీ గుండెయే నాగూడు శ్రీమంత్ వేరే కొంపాగోడూ ఎందుకు?"
"ఈ కవిత్వం ఎల్లకాలం........"
"నిలుస్తుంది శ్రీమంత్ యింట"
"చాలీ చాలని జీవితంలో సౌఖ్యాలు గగనం."
"నీ సంస్కార సహృదయాల పల్లకి నా సౌభాగ్యలత కావడంకంటె సౌఖ్య స్వర్గా డున్నాయ్ శ్రీమంత్?"
"ఈ ఊహా విహారాలు........"
"వకుళా శ్రీమంత్ల సంసారాలలో నిత్య సత్యాలౌతాయి!"
"ఎందుకు నన్నర్థం చేసుకోవు వకుళా? నీకెలా చెప్పాలి? నిన్ను నిన్ను........నేను ా చూడలేను, మనమధ్య ఈ దూరం ఎప్పుడూ తరగదు."
మనసులోని బాధను కప్పిపుచ్చుతూ ఈ సవాలునుకూడ చిరునగవుతోనే స్వీక చింది వకుళ.
"శ్రీమంత్ వంటి ఆదర్శయువకుడి భార్య స్వర్గాన్ని తన నట్టింట్లో కట్టివేసు ంటుంది శ్రీమంత్! ఇంకా ఏమైనా బెదరిస్తావా? అయ్యిందా?" (సశేషం)

ప్రకృతి రహస్యం కనుగొనబడింది!



ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీలో గల ఒక ప్రత్యేకమైన పదార్థం చర్మం లోపల పనిచేస్తుంది. అది సహజంగా, మృదువుగా, సురక్షితంగా. అంతేకాదు. ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మాన్ని బయట నుంచి కూడా సంరక్షిస్తుంది. దీనిలోని సూర్య కిరణాలను వడబోసే పదార్థాల మిశ్రమం, మీ చర్మం ఎండవల్ల నల్లబడకుండా కాపాడుతుంది. అయినప్పటికి సూర్య కిరణాలలోని ఆరోగ్యమంతటిని మీరు పూర్తిగా పొందగలుగుతారు. ఫెయిర్ అండ్ లవ్లీని రోజూ గనక వాడితే, 6 వారాలలో మీ శరీర ఛాయను ఇతరులు మెచ్చేలాగ ఎర్రబరుస్తుంది.



ఫెయిర్ అండ్ లవ్లీ — నల్లని చర్మాన్ని ఎర్ర బరవడం కోసం సున్నితమైన తీరు

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-FALOV. 10-1710 TE

దాహం

మమత & పండరినాథ్

కారు ముందుకీ, తారోడు వెనక్కీ పరుగెడుతున్నాయి. వొళ్ళంతా స్వేదబిందువులతో తడిసిపోయింది. నాలుక పిడ్చకట్టుకుపోయినట్టుగా దాహంగా వుంది. ఎదురుగా డ్రైవర్ చేతులు కట్టుకొని "కింకర్తవ్యం" అన్నట్టుగా సందిగ్ధంగా తారామణి మొహంలోకి చూస్తున్నాడు-

"దాహంగా వుంది-ముందు మంచినీళ్ళు కావాలి"-తారామణి ఆజ్ఞ.

డ్రయివర్ డిక్కీ తెర్చి ఖాళీ సీసాను బయటికి లాగేడు-

"సీసాలో నీళ్ళు అయిపోయాయి. అమ్మగారూ!-ఏంచేద్దాం?" అన్నట్టుగా మళ్ళీ డ్రయివర్ తారామణి మొహం వంక తన మొహాన్ని పెట్టాడు—కెమేరాకు ఎదురుగా పెట్టే రిఫ్లెక్టర్ లా తారామణి నిట్టూర్చి, చుట్టూ పక్కలకు చూసింది—ఎక్కడైనా కొలనులాంటిది కన్పిస్తుందేమోనని—చెట్లూ, చేమలూ, కొండలు, లోయలూ తప్పించి నీళ్ళపాయలు ఏవీ కన్పించటంలేదు. ఎటొచ్చీ మళ్ళీ తారోడ్డే నల్లని పాములా మెరుస్తూ కన్పిస్తూంది.

"వొచ్చేటప్పుడే టాంకులో పెట్రోలు వుందో లేదో చూసొక్కని రాకూడదూ? ఇప్పుడు చూడు అడవి మధ్యలో ఆగిపోయాం"-

"తప్పయి పోయింది అమ్మగారూ! ఏదేనా వెహికల్ ఇటేపువొస్తే వాళ్ళను అడుగుతాను"-

"ఈ అడవిలో తప్పయిపోయిందని అపాలజీ ఇస్తే ఏం లాభం? ముందు మంచినీళ్ళు కాసిని ఎక్కడైనా దొరుకుతాయేమో చూడు"-

డ్రయివర్ రాజు కళ్ళు చిట్లించి, నడుం వొంచి, చుట్టూ చూడసాగేడు. దూరాన మనకమసక దీపాలు బిక్కుబిక్కు మంటూ భయంతో వొణికే మనుషుల్లా ఆకాశంలో చుక్కల్లా కన్పించాయ్-

"అక్కడేదో చిన్న వూరున్నట్టుంది-నేను వెళ్ళినీళ్ళు పట్టుకొస్తాను-మీరు వెళ్ళి కారులో కూచోండి"

"నేనొక్కదాన్నే ఇక్కడ ఎలా వుండగల్ను? పద నేనూ వస్తాను-"

కారుడోర్ ను లాక్ చేసేసి డ్రయివర్ రాజు రోడుదిగి కాలిబాటన కదలగానే, అతన్ని అనుసరించింది ప్రఖ్యాత సినీతార మిస్ తారామణి. కీచురాళ్ళ శబ్దం, ఎండుటాకుల గలగలలు. తారామణిలో సన్నని వణుకు ప్రారంభమైంది. మెడలోని ముత్యాల హారాన్ని, చెవులకున్న జూకాల్ని చెక్ చేసుకుని-

"ఇంకెంతదూరం"-అనడిగింది చకచకా పరుగెత్తినట్టుగా నడుస్తూ.

ఇంకొద్దిదూరమే అమ్మగారూ! దీపాలు దగ్గరవుతున్నాయ్‌గా-! మిమ్మల్ని చూడగానే ఆవూరి ప్రజలు ఆశ్చర్యపోతారు"—నడుస్తున్నే శలవిచ్చాడు డ్రయివర్ రాజు-ఆమెపైగల అభిమానుల మోజును గుర్తు చేసుకుంటూ తారామణి పెదాలపై చిరునవ్వు నాట్యమాడింది.

"రాజూ! నే సినీతారననే విషయం వాళ్ళకు చెప్పకు. వాళ్ళే తెల్సుకుంటారు"-

"అలాగే! అమ్మగారూ"-

రాజు నవ్వుతూ, నడుస్తూ, నడుస్తూ, నవ్వుతూ-తలూపాడు. చెట్ల క్రీనీడల్లో నడిచే తారామణిలో భయం భారీఎత్తున్న ఉన్నా, మామూలు కుగ్రామంలాంటి ఆవూర్లో తనను గుర్తిస్తే వాళ్ళ హావభావాలు, మనోభావాలు ఎలా వుంటాయ్ అనే ఉత్కంఠత ఉద్భవించింది. అనూహ్యంగా-హఠాత్తుగా దేవత ప్రత్యక్షమైనట్టుగా తను ఆవూర్లోకెళ్ళటంగొప్ప థ్రిల్లింగే! రాష్ట్రంలో కొన్నివేల అభిమాన సంఘాలు తనపై అభిమానాన్ని కురిపిస్తున్నాయ్, మురిపిస్తున్నాయ్.

సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు



మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే తెలుపు



మీ బట్టలకు కళ్లు తిప్పుకోలేనంత తెల్లదనం— క్రమం తప్పకుండా సూపర్ రిన్‌తో ఉతికితే వాటి తెల్లదనం అద్వితీయం. మరే ఇతర డిటర్జంట్ బిళ్ల లేదా బార్ కంటే మరింత తెల్లటి తెలుపునిస్తుంది సూపర్ రిన్. ఎందుకంటే, సూపర్ రిన్‌లో తెలుపు చేసే శక్తి ఎక్కువ.

దీని తెలుపు చేసే శక్తిని మీకు మీరే ఋజువు చేసుకోండి :

మరే ఇతర డిటర్జంట్ బార్‌తోనైనా ఉతికితే





సూపర్ రిన్‌తో ఉతికితే

సూపర్ రిన్‌తో తెలుపు చేసే శక్తి ఎక్కువ

వూర్లో కొచ్చేరు—రాజు, తారామణి.

ఆవూర్లో కప్పుల్లేని మట్టిగోడలే ఎక్కువగా కన్పిస్తున్నాయ్. రాత్రిపూటే-పట్టు మని పాతిక కొంపలు కూడా లేవు. డ్రయివర్ రాజు వో ఇంటి తలుపులు తట్టగానే, ఆఇంటి ఇల్లాలు గామోసు మెల్లిగా, తలుపుల్ని తెర్చి లాంతర్నిచేతిలో పట్టుకొని "ఎవరూ?" అంటూ వొచ్చింది.

తారామణిని చూడగానే ఆమె అవాక్కయి నిలబడి పోయింది. తారామణి వీరనారిలా డ్రయివర్ వంకచూసి ముసిముసిగా నవ్వసాగింది. లాంతరు పట్టుకున్న లావాటి మనిషి పెట్రోమాక్స్ లైట్లా మొహాన్ని వెలిగించేసి గొంతుకు చించి, కంఠారావాన్ని చుట్టూ ఇళ్ళకు విన్పించింది. ఫలితంగా-చుట్టూఇళ్ళ తలుపులు ఫటాఫట్ మని తెర్చుకున్నాయ్. ఆడ, మగ, చంటి పిల్లనించి పండు ముసలి వరకు గారడీ చూస్తున్నట్టుగా తారామణి చుట్టూరా మూగారు. ఆమసక చీకట్లో తారామణి మొహం మబ్బు తొలగిన పున్నమి జాబిల్లిలా మారింది. ఆమెలో గూడు కట్టుకున్న భయం, దాహం చెరోదారికి పరుగుతీసాయ్.

"అరెరె! నిలబడి వున్నారే! కూచోండి"

"కుర్చీల్లేకపోతే ఎలా కూర్చోటం"-ట్యూన్ పెంచని రేడియోలా మనస్సులో మాట్లాడుకొని అస్థిమితంగా కదిలి వోరగా వెనక్కిచూసింది.

రెండుకుర్చీలు వెనక వున్నాయ్-మీ భారాన్ని మేం మోయగలం అంటున్నట్టుగా-ఎప్పుడువేసారో ఏమో? తారామణి చిరునవ్వుతో, కూచుండి పోయింది. రాజు నిలబడి పోయేడు.

"కాఫీ తాగుతారా?"

"ముందు మంచినీళ్ళు కావాలి! చాలా దప్పిగ్గావుంది."

ఒకావిడ వడివడిగా మంచినీళ్ళుతేవటాని కెళ్ళింది. ఇక వీళ్ళంతా షూటింగ్ విషయాలు అడగటం మొదలెట్టారేమో? చుట్టూ మూగిన జనాలందర్నీ చూస్తోంది తారామణి. దరహాసంతో.

"రానమ్మ ఎలావుంది"-

"రానమ్మా? ఆమె ఎవరు?" తారామణి ప్రశ్నార్థకంగా మొహంపెట్టి అడిగింది.

"మీ అత్తమ్మ. మర్చిపోయేవా?"-సమూహం నించి ఓ ఆవిడ మాట.

"రానమ్మ-ఎవతోనాకు తెలీదు-"

డ్రయివర్ రాజు వంక బెరుకుగా, ప్రశ్నార్థకంగా చూసింది తారామణి.

"అయితే నీవు పట్నం పంతులు జోగులుతో లేచిపోయిన రుక్కమ్మ కూతురు మంగమ్మవు కదూ?"

ఇక రాజు అందుకున్నాడు-

"ఎవర్నిచూసో ఎవరో అనుకున్నారు-ఈమెసుప్రసిద్ధ సినీనటితారామణి. మద్రాస్ వెళుతుంటే మధ్య మార్గంలో పెట్రోలు అయిపోయి కారు ఆగిపోయింది. రోడుకు దగ్గర్లో మీవూరు కన్పిస్తే మంచినీళ్ళు త్రాగటానికి ఇక్కడికి వచ్చేం"

"అలాగా!"-

చుట్టూ మూగిన వాళ్ళ కళ్ళలోకి తమ అందనా తారు మారైనందుకు నిరుత్సాహం పాకింది.

"మీరొహావేళ మద్రాసొస్తే నాదగ్గరకు రండి. మీకు షూటింగ్ చూసే అవకాశం కల్పిస్తాను" హామీ ఇస్తున్నట్టుగా చేతులు తిప్పుతూ చెప్పింది తారామణి వాళ్ళలో ఆసక్తిని చూడాలని. ఆమె తాపత్రయం. అంతేకాదు, తనేంటో, తన నటనేంటో చూపాలనే సంకల్పం.

"షూటింగ్ అంటే"? ఎవరో పెద్దావిడ ప్రశ్నించింది అమాయికంగా.

"సినిమా తీసే విధానం"-రాజు సమాధానం గైడ్‌లా.

"సినిమా అంటే"? 20 కి॥మి॥ దరిద్రాపుల్లో టూరింగుటాకీ సైనాలేని జనం ఏక కంఠంతో నినాదం పలికినట్టుగా అడిగారు. తారామణి ఠక్కునలేచి నించుంది.

"మంచినీళ్ళు తాగండి"-రాజు అడిగాడు.

"నాకు దాహంగా లేదు పదరాజు" ■

మంచివాళ్ళు కూడా ఉంటారు

భమిడిపాటి రామగోపాలం

నాన్నగారు మా కంపెనీని పెంచిన విధానంలో, పోలీసు అధికార్లుతో నిత్యం సత్సంబంధాలు కలిగివుండడం ఒక అంశంగా పరిగణించి అనుసరిస్తూ వొచ్చారు. అంతేకాక, సుబ్బనరసయ్యగారు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా ఇటీవల చేరిన సందర్భంగా జంటనగరాల్లోని కొందరు ముఖ్య పారిశ్రామిక వేత్తలు ఆయన కిస్తున్న ఈ విందులోనే సందు చూసుకుని నా పని ఒకటి ఆయనకి అప్పగించగలనని అనిపించింది.

అంచేత వెళ్ళాను, ఆ విందుకి.

"నమస్కారం సార్. నా పేరు లలిత" అన్నాను.

"నన్ను చెప్పనివ్వండి." అంటూ వైర్ల కంపెనీ రాజేశ్వరరావుగారు ముందు కొచ్చేరు "మిస్ లలితాంబ; ఎం. కాం; ఎమ్. ఏ. జాల్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు—"

పేరేదో 'నమస్కారం!' అన్నారు సుబ్బనరసయ్యగారు. "జాల్ట్ కంపెనీయా? తమాషాగావుందే! జోల్ట్ కాదు కదూ?"

"పేరే కాదు" రాజేశ్వరరావుగారు మళ్ళా అందుకున్నారు. "ఆ కంపెనీ చరిత్రే ఒక తమాషా........లలితాంబగారు క్షమిస్తానంటే చెప్పేస్తాను" నేను చిరునవ్వుతో అంగీకారం ఇచ్చేపాటి వ్యవధిలో మళ్ళా— "జాల్ట్ కంపెనీ—అంటే Z. A. L. T. అన్న మాట, అనగా జింకు, అల్యూమినియం, సీసం, తగరం........ఈ నాలుగు లోహాలూ. వాటితో అవీ మిగతా వాటితో అవీ కలిపి, ఎలెక్ట్రానిక్స్‌నుంచి వంటపాత్రల వరకు రకరకాల సామగ్రి తయారు చేయడాని కుపయోగించే మిశ్రమాన్ని ఉత్పత్తి చేస్తారు వీరు. 1958లో వీరి తండ్రిగారు, ధన్వంతరిగారని, కేవలం ఇరవై వేల పెట్టుబడిలో స్థాపించిన ఈ కంపెనీ క్రమంగా లిమిటెడ్ కంపెనీ ఐ, ప్రస్తుతం ఏడాదికి రెండున్నరకోట్ల నికరాదాయంతో నడుస్తోంది. రెండేళ్ళ కిందట ధన్వంతరిగారు పోయినప్పట్నుంచి లలితాంబగారే జాల్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు. ఇదంతా మీకు తమాషాగా కనిపించక పోవచ్చు. కాని ధన్వంతరిగారు ఎనిమిదేళ్ళనాడు ఆర్డర్ చేసిన జెకోస్లావేకియన్ యంత్రాలు కొన్ని; ఆరేళ్ళకిందట్నుంచీ దరకాస్తు చేస్తున్న కేంద్రప్రభుత్వ ఖారీ రుణం; ఈవిడ ఎం. డి. అవగానే ఒకేసారి రావడం తమాషా. అప్పటికి ఈవిడకి గట్టిగా పాతికేళ్ళు వెళ్ళలేదు. అయితే ఆవిడలా కఠోరపరిశ్రమ చేసి కంపెనీని ఇంతలా వృద్ధిలోకి తేవడం తమాషాకాదు........ఒక్కటి చెబుతాను సుబ్బనరసయ్యగారూ. ధన్వంతరిగారు ఆనాడు ఇక్కడ నేల చవగ్గా దొరికిందని కొనిపడేశారు. కాని ఆయన కాలంలో అందులో పావు వంతుకూడా వినియోగించ లేదు. ఇప్పుడు ఆ వందెకరాలూ చాలక; సరకులనిల్వకీ గోడౌన్లకీ స్థలాలకోసం వెతుకుతున్నారు. మాలాగా వ్యాపార వేత్తలకుని చెప్పుకునేవాళ్ళకి, ఒక స్త్రీ నిర్వహణలో ఉన్న కంపెనీ ఇలా దినదినాభివృద్ధి చెందడం తమాషాగానే కనిపిస్తుంది" అని వీలయినంత తమాషాగా మాట్లాడుతూ రాజేశ్వరరావుగారు సుబ్బనరసయ్యగార్ని

అలా బాల్కనీ మీదికి నడిపించేశారు. ఇంకే ముంది....అక్కణ్ణించి ఆయన మైర్ల ఫ్యాక్టరీ స్పష్టంగా కనబడుతుంది—ఏదో ఆయన సోది మొదలెడతాడు....

"తమరు నాకోచిన్న సాయం చేసి పెట్టాలిసార్" అన్నాను సుబ్బనరసయ్యగారితో.

"చెప్పండి—"

"ఇన్నాళ్ళూ ఈ కంపెనీని ఆరుగురు కాపలా సిపాయిలతో నడిపించుకొచ్చాను. ముగ్గురు గూర్ఖాలుకూడా ఉన్నారనుకోండి....రెండు గేట్లు, ప్రహరీగోడ, యంత్రాగారం—అన్నీ వాళ్ళే చూసుకుంటున్నారు. ఇప్పుడు కంపెనీ విస్తరణ దృష్ట్యా వీళ్ళు చాలరని ఇరవైమంది సెక్యూరిటీ గార్డులతో, ఆరుగురు ఇన్స్పెక్టర్లతో ఒక సెక్యూరిటీ ఆఫీసర్తో ఆ శాఖని పటిష్టం చేయాలని నిర్ణయించాం. సరే, ఆఫీసర్ని ముందుగా నియమిస్తే మిగిలినవాళ్ళ నియామకంలో ఆయన సాయం వుంటుందికదా అని; సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగానికి దరఖాస్తును కోరుతూ పకటన వేశాం. సుమారు వలకైవచ్చాయి ...పోలీస్శాఖలోమీరు చేసిన అమూల్యమైన సేవ, సాధించిన అపూర్వ విజయాలు, మీకై మీరు నిర్మించుకున్న ఉత్తమ పాత్రతాగుణాలు విని, ఈ ఇంటర్వ్యూ మీరు నిర్వహిస్తే మాకంపెనీకి మేలని మేం భావిస్తున్నాం" అన్నాను.

"అంతేనా? మీ కంపెనీకి సెక్యూరిటీ ఆఫీసర్గా నన్నే రమ్మంటారేమోనని ఆశపడ్డాను!" అని నవ్వారు సుబ్బనరసయ్యగారు.

"అదీ ఇదీ ఒకటే కదండి సార్" అన్నాను నవ్వి.

సుబ్బనరసయ్యగారు కొంచెం ఆలోచించి, "అబ్బ! అబ్బ! పడగొట్టేశారు!" అన్నాడు.

o o o

సెక్యూరిటీ ఆఫీసర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూకి పిలవడానికి ఐదుగురు అభ్యర్థులను ఎంపిక చేశాం; నేనూ మా బోర్డాఫ్ డైరక్టర్సూ కూర్చుని దరఖాస్తు లన్నీ పరిశీలించి.

నేనూ, సుబ్బనరసయ్యగారూ; నా స్వంత నౌకరు కమల సాయంతో నా రూంలో ఇంటర్వ్యూ జరుపుతున్నాం.


ఒక్కొక్క అభ్యర్థి పంపిన 'బయోడేటా' కాగితాన్ని ఫైల్లోంచి ఊడదీసి సుబ్బనరసయ్యగారికి ఇస్తోంది కమల. అది ఆయన చదివేక, తలుపు తెరిచి, ఆ పేరు గల అభ్యర్థిని లోపలికి పిలుస్తోంది.

వచ్చిన వ్యక్తి కాగితంలో రాయని వివరాలు; అంటే స్వంత వూరేది; తల్లి దండ్రు లున్నారా; తండ్రిగారు ఏ వృత్తిలో ఉండేవారు? పెండ్లయిందా; పిల్లలున్నారా? మిగిలిన కుటుంబం ఎవరెవరు? ఇలాంటిని నేను ఆత్మీయంగా అడుగుతున్నాను.

సెక్యూరిటీ ఆఫీసర్గా తాను పనికొస్తానని అభ్యర్థి అనుకోడానికి కారణాలు; ఎలాంటి సందర్భాల్లో ఎలాంటి ప్రవర్తన నిర్ణయం అని తన అభిలాష; జీతం ఎంత కావాలి? జీపు కావాలా మోటార్ సైకిలా? ఫ్యాక్టరీ ఆవరణలో నివసిస్తారా, అద్దె యింట్లో ఉండదలచుకొన్నారా? ఇలాంటి ప్రశ్నలు సుబ్బనరసయ్యగారు అడుగుతున్నారు.

ఈ ప్రశ్నలూ, ఆ ప్రశ్నలూ జమిలిగా వస్తున్నాయి. అభ్యర్థి కులాసాగా, అప్రమత్తంగా జవాబులు చెబుతున్నాడా అని నేను గమనిస్తున్నాను. అంతా రికార్డవుతోంది. మధ్యలో కమల లోపలి గదిలో కెళ్ళి సాఫ్ట్ డ్రింక్ తెచ్చి అభ్యర్థికి అందిస్తోంది. దానికి అతని ప్రవర్తన కూడా చూస్తున్నాను.

నలుగురైపోయారు. ఇంకొక్క అభ్యర్థి వున్నాడు. సుబ్బనరసయ్యగారు ఏదైనా నిర్ణయానికి వచ్చారేమోనని చూశాను. ఆయన ఏమీ తేలలేదు.



ఐదో అభ్యర్థి 'బయొడేటా' కాగితాన్ని ఫైల్లోంచి ఊడదీసి సుబ్బనరసయ్యగారికి అందించింది కమల.

"మిస్ కమలా; నాకొక సిగరెట్ ప్యాకెట్ తెప్పించి పెట్టమ్మా" అన్నారాయన కాగితంవైపు చూడకుండా.

కమల వెనకగది గుండా వెళ్ళింది.

కాగితాన్ని అరనిమిషంలో చూసి, చదివి, తల ఆడించి; "లలితాంబగారూ, ఈ అభ్యర్థిని మనం చూడక్కర్లేదు!" అన్నాడు సుబ్బనరసయ్యగారు.

"అదేం? మొదటి నలుగుర్లో వాకర్ని ఎంపిక చేసేశారా? అయినా ఇతన్ని పిలిచాం కదా" అన్నాను.

"అదికాదు....ఇతను రవివర్మ...."

"అవును!"

"ఐ. పి. యస్, కి సెలక్టయ్యాడు. కొంతకాలం ఒక స్టేషన్‌కి అధికారిగా ఉంటూ—"

"చూశా నందులో ఉంది...."

"శిక్షణకాలం పూర్తవకముందే రాజీనామా చేశాడు."

"ఆమాట కూడా రాశాడుగా"

"అలా ఎందుకు చేశాడో మీకు తెలుసా?" అన్నాడు సుబ్బనరసయ్యగారు; కుర్చీలో వెనక్కి చారబడి; కాళ్ళు టేబిల్ కానించి వెనక్కి వూగి.

"అందులో రాయలేదు...." అన్నాను; ఆయనేదో చెబుతాడని నాకు తెలిసీ కూడా ఆ సంగతి ఆయనకు స్ఫురించకుండాను.

"ఎందుకో నేను చెప్పగలను!"

నాకు ఇంతకుముందే తట్టింది. ఈయన హైదరాబాదుకి డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసుగా నెలరోజులకిందట వొచ్చే వరకు ఒక జిల్లాకి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుగా ఉండేవారు. బహుశా రవివర్మ అనే అతను ఆ జిల్లాలోనే ట్రెయినింగ్ అవుతూ ఉండేవాడేమో! అటువంటప్పుడు అతను తన బంగారు భవిష్యత్తుకి నీళ్ళు వదులుకొని రాజీనామా చెయ్యడానికి ఈయనగారి ప్రోత్సాహమో, బలాత్కారమో ఉండకుండా ఎలా వుంటుంది?.... చూడనే అక్కర్లేదంటున్నాడు కనక ఈయనకీ అతనికీ కుదర్లేదన్నమాటే.


"నాకు తెలియనివి మీరు చెబుతారనేగా; మీ సహాయం కోరాను?" అన్నాను. "చెప్పండి. అత నెలాంటి వాడు?"

"ఒక్కమాటలో చెప్పాలంటే వాడొక బాధ్యతారహితుడైన బాలకుడు. లేకపోతే ఏమిటి, మేడమ్. ఛీఫ్ మినిస్టర్ ప్రోగ్రాం చేతుల్లో వుంచుకుని; మూడు రోజులపాటు సెలవూ దిబ్బా లేకుండా ఓ అమ్మాయితో ఎక్కడికో షికార్లు చెలాయించి; సరిగ్గా ఆయన దిగిన రైల్లోనే ఆ అమ్మాయితో సహా దిగాడు. ఊళ్ళోను, పరిసరాల్లోను ఛీఫ్ మినిస్టర్ ఉన్నారన్న ధ్యాసే లేకుండా; ఆరోజూ మర్నాడూ కూడా డ్యూటీకి హాజరు కాలేదు. పైగా తను ఆ అమ్మాయిని ఫలానా చట్టం ఫలానా సెక్షన్ కింద నేరం జరగకుండా రక్షించానంటూ రహస్యపు విన్నపం రాసి; మద్రాసుకి తనకి ప్రయాణభత్యాల బిల్లు పెట్టి; ఆ అమ్మాయికి తిరుగు ప్రయాణానికి కూడా బిల్ పెట్టాడు. అలాంటి బోగస్ బిల్స్ ఓకే చెయ్యడానికి నేనేం కె. ఎల్. పతిని కాను; ఎం. ఎస్. నరసయ్యను!" అన్నారాయన గుండెమీద ఎడం చేత్తో తట్టుకుంటూ.

"కె. ఎల్ పతిగారెవరు? మీకంటె ముందుగా అక్కడ ఎస్. పి. చేశారా?"

సుబ్బనరసయ్యగారు బిగ్గరగా నవ్వారు. "ఎస్.యస్. మీ మోడెస్టీ కమెండబుల్‌గా వుంది. అంతేగాని మీకది తెలీదనుకోనేటంత అమాయకుణ్ణి కాదు. అదేదో నానోటిమీదుగా చెప్పించాలని మీరు సూచించడంలో మీ హాస్యప్రియత్వం వెల్లడవుతోంది — సరే. కె. ఎల్. పతి—కాండూరి లక్ష్మిపతి—అంటే—జస్ట్ నోబడి-లేక ఒక అల్టిమేట్ ఫూల్."

నేను శాల్యూట్ చేసి "హాట్సాఫ్ టుది జోక్" అన్నాను.



"సరే—అతను ఆ విధంగా డ్యూటీకి ఎగనామం పెట్టి తిరిగి డ్యూటీలో చేరాక, అతని ఇకఛార్జిలో వున్న ఆ స్టేషన్‌లో; మర్నాడు ప్రశ్నించడానికి ఉంచిన ఒక అనుమానితురాలిని; ఒక కాన్ స్టేబుల్ రేప్ చేశాడు, దాని మీద పేపర్లలో పెద్ద గొడవ;అసెంబ్లీ లో స్వల్పవ్యవధి ప్రశ్నలూ ఇవన్నీ మీరు ఫాలో అయ్యేవుంటారు. దానికి అతన్ని బాధ్యుడుగా చేశాం. ఎలా వుందటారు, మన శిక్షాపద్ధతి?" అని; నేను ఆయన్ని మెచ్చుకోడానికి ఇంటర్ వెల్ ఇచ్చారు.

"బ్రహ్మాభేద్యంగా వుంది!" అన్నాను; నాభావాలన్నీ దాచేసుకుంటూ.

"ఇడియట్ ఆడపిల్లని రక్షించానంటాడు! ఆ అమ్మాయి తప్పిపోయినట్టు కంప్లెయింట్ లేదు. ఎఫ్. ఐ. అసలేలేదు. వాడి దగ్గరున్నదల్లా; మద్రాసు నుంచి ఎవడో సౌందరరాజన్ అనేవాడు; ఆ సోకాల్డ్ అమ్మాయి గార్డియన్ పేర రాసిన ఉత్తరం తాలూకు కాపీమాత్రం. దాంతో అతనేం సాధించగలడు? ఆటోమాటిక్‌గా కేసంతా అతనికి ఎదురు తిరిగింది. ఇక చేసేది లేక రాజీనామా ఇచ్చేడు!"

"సరే. అతన్ని ఇంటర్‌వ్యూకి రమ్మన్నాం. ఖర్చులిస్తున్నాం కనక ఓసారి చూసి మరీ పొమ్మందాం. ఏమంటారు?"

"అలా చెయ్యొచ్చు."

కమల సిగరెట్ పాకెట్‌తో వచ్చింది.

"సరే; ఈ అబద్ధపు పెళ్ళికి నా సాక్ష్యం కూడా ఎందుకు? పైగా ఇంత అందమైన శుభ్రమైన రూంలో పొగ పెట్టడం కూడా నాకు భావ్యం కాదు." అని సుబ్బనరసయ్యగారు లేచాడు. కమల అతన్ని లోపలి రూమ్‌లోకి తీసుకెళ్ళింది.

నేను బయటహాల్లో మోగే బజర్ నొక్కాను. అప్పారావు వచ్చేడు. "రవివర్మ గారుట. ఇంటర్‌వ్యూ కొచ్చారు లోపలికి పంపించు" అన్నాను.

o o o o

"ప్లీజ్ కమిన్" అన్నాను.

ఆరడుగులు పొడుగున్నాడు. తెల్లటి పంట్లాంలో తెల్లటిఫుల్ చేతుల షోక్కా టక్ చేసుకున్నాడు. గోధుమరంగు శరీరం. మొహం బాగా పెద్దది, మీసాలు ఒత్తుగా వున్నాయి. కళ్ళుచాలా చిన్నవి. వీపు



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

ప్రధానమంత్రి 20 అంశాల కార్యక్రమం లక్షలాది కష్టజీవులకు వరప్రసాదం

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్య క్రమం, వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సుస్థిరమైన ప్రగతికి సంకేతం. ఇది డుగు వర్గాల అభివృద్ధికి జరుపుతున్న కృషిలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించి క్షలాది మంది బలహీన వర్గాల ప్రజలలో కొత్త ఆశలను చిగురింపజేసింది.

వాస్తవాలే ఇందుకు దర్పణం-రికార్డు స్థాయిలో ఆహారోత్పత్తి :

1978-79 లో రికార్డు స్థాయిలో 106.6 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేశారు. తుఫాను, దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినప్పటికీ తాత్కాలిక ప్రణాళికలను త్వరితగతిని అమలు జరపడంతో 79 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి సాధించగలిగారు.

ప్రజలకు చౌక వస్త్రాలు :

అరవై శాతం మంది చేనేత పనివారలను సహకార పరిధిలోకి తెచ్చారు :

1977-78 లో 189 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తి చేయగా 1978-79 లో 2.3 లక్షలు 1979-80 లో 330 లక్షల చదరపు మీటర్ల చౌక వస్త్రాలను ఉత్పత్తిచేసి ఇప్పుడు 388 కేంద్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేశారు.

చౌకధర దుకాణాలద్వారా అత్యవసర సరుకులు :

ఇప్పుడు 22,009 చౌకధర దుకాణాల ద్వారా ప్రజలకు అత్యవసర సరుకులను సరఫరా చేస్తున్నారు.

భూ సంస్కరణలు :

రాష్ట్రంలో భూ సంస్కరణలను తీవ్రతరంగా అమలు జరుపుతున్నారు. ఇందువల్ల 3.79 లక్షల ఎకరాల మిగులు భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1,74,125 కుటుంబాలకు భూమి పంపిణీ చేశారు. వారిలో చాలా వరకు షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

బలహీన వర్గాలకు ఇళ్లు :

ఈ పథకాన్ని ద్విగుణీకృతోత్సాహంతో అమలుజరుపుతున్నారు. 2 5 లక్షల కుటుంబాలకు 5,000 కొత్త వాడలలో వసతి కల్పించారు. 12 లక్షల పేద కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు కేటాయించారు.

డైరెక్టరు, సమాచార, పౌరసంబంధ శాఖ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.
నెం. 22

వెనకాల ఒళ్లు చెక్క కట్టినట్టు నిటారుగా నడుచుకుంటూ వచ్చేడు.

ఒకచేత్తో శాల్యూట్ చేశాడు.

"కూర్చోండి"

"థాంక్యూ మేడమ్"

మామూలు పద్ధతిలో, ఒకప్రశ్న వ్యక్తిగత వివరాలుమీద, తరవాతది డ్యూటీ గురించి అడుగుతూ; ఒకనిమిషం అతన్ని పరిశీలించాను—మాట స్పష్టంగావుంది. చూపు ఖాళీగావుంది.

"మీరు ఐ. పి. ఎస్‌కి సెలెక్టయి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తూకూడా, కనుచూపు మేరలో మంచి భవిష్యత్తు, అధికారం కనబడుతూకూడా ఎందుకు రాజీనామా చెయ్యవలసొచ్చిందో అడగొచ్చా?" అన్నాను.

"మీ కంపెనీలో సెక్యూరిటీ ఆఫీసర్ పోస్టుకి నా అర్హతలు పరిశీలిద్దామని నన్ను ఇంటర్‌వ్యూ చేస్తున్నారు. అంచేత మీరు ఏ ప్రశ్న అయినా అడగొచ్చు నన్ను, కానీ; జవాబులు చెప్పాలని పించకపోతే కొన్ని ప్రశ్నలకి; నేను చెప్పకపోవచ్చు. దానికి మీరేమీ అనుకోరని ఆశిస్తాను."

నేను చిరునవ్వు నవ్వాను. మీరిక్కడ నియమించబడితే మీ ఉద్యోగ బాధ్యతల సంగతి అలావుంచి; మీరు మా ఆప్తుల్లో, కుటుంబసభ్యుల్లో వొకరుగా పరిగణించ బడతారు. అలాంటప్పుడు మనమధ్య; జవాబులు చెప్పకూడని ప్రశ్నలంటూ ఉండకూడదు కదా."

అతను కళ్ళు సన్నగాచేసి నవ్వాడు. "చాలా సంతోషం మేడమ్. మీరు మీ కంపెనీ ఉద్యోగులపట్ల చూపే అభిమాన విధానం తెలుసు కొన్నందుకు చాలా సంతోషంగా వుంది........"

ఒక అరనిమిషం అతని కాగితాలు చూస్తూ నిశ్శబ్దంగా ఊరుకున్నాను.

"ఇంకేమైనా అడుగుతారా మేడమ్?" అని లేచాడతను.

నాన్నగారు పోయాక జాల్ట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఈ కుర్చీలో వివిధ ఉద్యోగాలకు వందల మందిని ఇంటర్‌వ్యూ చేశాను.

"ఇహ మీరు వెళ్ళొచ్చు" అని నేననడమే గాని—

"దయచేసి కూర్చోండి. టీ తీసుకు వెళుదురు గాని- నో ఎక్కువ సేపు పట్టదు." లోపలి గదిలో మోగే బజర్ నొక్కాను, 'అఫ్‌కోర్స్ మిమ్మల్ని చాలసేపు బయటకూర్చోపెట్టాను అయినా-' చిరు నవ్వునవ్వాను '-మీరంత తొందర పనిలో ఉన్నారని నేననుకోడం లేదు." అన్నాను.

ఖర్చులు పుచ్చుకొని ఇంటర్‌వ్యూకొచ్చి; నేను పొమ్మనకుండా తనే వెళానంటూడా, అన్నకసి ఆ మాటతో కొంత తీరింది.

'థాంక్యూ మేడమ్' అని కూర్చున్నాడు తను, కనపడీ కనపడని చిరునవ్వు మొహాన పూసుకుని.

ఒక్క నిమిషం గడిచేలోగా కమల లోపలి గదిలోంచి వస్తున్నట్టు అధునాతనమైన తలుపుగడియ చేసిన మృదువైన చప్పుడు: ఆ వెనకే కమల టీకప్పులతో తెచ్చిన ట్రేని దూరంగా టిపాయ్ మీద పెట్టి, వినయం, నైపుణ్యం, పరిశుభ్రం ఉట్టిపడేటట్టుగా: కప్పులు సాసర్లలో టేబిల్ మీదున్న రబ్బరు పలకల మీద పెట్టింది.

"టీ తీసుకోండి" అన్నాను; నా కప్పు అందుకుంటూ.

అతను కప్పు అందుకొంటూ కమల వేపు చూశాడు "బాగున్నావా, డియర్ లోటస్?" అన్నాడతను వొగుక్కపిల్చి.

"మరేండి" అంది కమల అతన్ని ఖాళీగా చూస్తూ.

"మా కమల మీకుతెలుసా?"

"ఔనుమేడమ్. తనపేరు 'కమల'-కాదు 'కమలం' అనినాకు జ్ఞాపకం. కాని ఆమె నున్న మరిచిపోయినట్టుంది. అంచేత—అదే- తను నన్ను మరిచిపోడమే తనకి ఆరోగ్యం- అంచేత-" చిరునవ్వు నవ్వాడు "ఆప్రశ్నకి కూడా నేను సమాధానం చెప్పడంలేదు."

అనిలేచాడు. రవి వర్మ 'థాంక్యూమేడమ్' అని, ఒకసారి 'షో'చేసి వెళ్ళిపోయాడతను.

○ ○ ○ ○

ఆరాత్రి నాకు భోజనం పెట్టడానికిగాని పళ్ళరసం అందించడానికి గాని కమల నా గదికి రాలేదు.

ఏ మొహంపెట్టుకు వస్తుంది?

సుబ్బనరసయ్యగారు చెప్పిన కథలో అమ్మాయి కమలేనని స్పష్టమైపోయింది.

సరిగ్గా ఏడాదికిందట-

అల్యూమినియం స్క్రాప్ కొనడం విషయంలో కాంట్రాక్ట్ సంతకం చెయ్యడానికి రాజమండ్రి క్యాంప్ వెళ్ళాను.

అక్కడికి వచ్చారు; కమలని తీసుకుని. ఆమెని పన్నెండేళ్ళు పాటుపెంచిన వాళ్ళ చిన్నాన్న కరుణాకరంగారు. ఆయన ఒకప్పుడు నాన్నగారి దగ్గర పి.ఏ.గా ఉండేవాడు. దీన్ని నే నిన్నాళ్ళూ నా పిల్లలతో సమంగా పెంచాను. పి.యు.సి. పాస్ చేయించాను. టైపు, షార్ట్ హేండూ నేర్పించాను. ఏదైనా ఉద్యోగంలో పడేస్తే కట్నాలూ కానుకలూ లేకండా ఎవడో పెళ్ళాడొచ్చని ఐడియా. కాని నా పలుకుబడితో మావూళ్ళో దీనికి ఉద్యోగం రావడంలేదు. పైగా నా కూతురూ కొడుకూ కూడా ఎదిగి పెళ్ళికీ ఉద్యోగానికీ ఉన్నారు ఈ సమయంలో వాళ్ళని వెనకపెట్టి దీని సంగతిచూడ్డం ఇంట్లోనూ ఊళ్ళోనూ కూడా కంటకం అవుతోంది....అంచేత నీ కంపెనీలో దీనికేదో చిన్న వుద్యోగం యిచ్చే పుణ్యంకట్టుకో అమ్మా' అన్నాడు కరుణాకరంగారు; కమలని నాకు అప్పగించి. 'నువ్వు దీనికి క్లర్కు, టైపిస్టు, స్టెనో ఇలాంటి పల్లేన్లం యివ్వక్కర్లేదు. ఇంటిపనికో వంటపనికో పెట్టుకున్నా చేస్తుంది....ఏమ్మా?' అన్నాడు. కమల సరేనని తలవూపింది. ఆ విధంగా కమలని నా దగ్గర స్వంత నౌకరుగా కుదుర్చుకున్నాను-

ఈ ఏడాది పాటూ ఎక్కడా గోరెత్తి చూపించగల తప్పు చెయ్యకుండా నా వేళలూ అవసరాలూ అభిరుచులూ కనిపెట్టి పని చేస్తూంది....

'బుద్ధొచ్చేంటుంది........'

మళ్ళీ యివాళ రవివర్మని చూసింది.... అతనికినేను ఉద్యోగం యివ్వబోడం లేదని దానికి తెలీదు. తెలిశాక: అతని మీద సానుభూతితో అతని సామీప్యం పోయిందని నా పన్లమీద అలక్ష్యం పెంచుకుంటే నాకా సంగతి నిమిషాలమీద తెలిసి పోతుంది. ఈ మాత్రం వుద్యోగం; ఇంతరక్షణ దానికి దొరకడం అసాధ్యం. ఈ యింట్లోఇలాంటి నౌకర్లు కొందరు ఇప్పటికే మారేరు. ఇది పోతేనాకు ఇలాంటిదో దీని బాబులాంటిదో మరొకర్తి, వస్తుంది.

అయినా సరే; ఈ రక్షణంలో కమల ఏమనుకుంటూందో నాకు తెలియాలి........ ఒక్కసారి రవి.వర్మ మొహం కనబడగానే నన్ను మరిచిపోయింది.... 'కమలం'ట— దీని అసలుపేరు. ..నాకన్నా వాడికే ఎక్కువ తెలుసు! .... ఎక్కడేడుస్తోందో? ....ఏడుస్తోందా?

మేడమీది నా గదిలోంచి బయలుదేరి, కిందని వంటగదికి ఆనుకొని వున్న కమల గదికి వెళ్ళాను....తలుపు తీసేవుంది.

లైటు ఆర్పేసివుంది. ఫాన్ తిరగడంలేదు.

"కమలా!"

జవాబులేదు.

లోపలికెళ్ళి స్విచ్ వేశాను. లైటు వెలిగింది.

"ఏంటమ్మగారూ?" నా వెనక నుంచి పిలుపు....

వంటావిడ.

ఇటు తిరిగాను.

"కమలేదీ?"


"ఇప్పుడే అట్లా వెళ్ళిందమ్మా."

హాల్లోకొచ్చి చౌకీదార్ కోసం బెల్ స్విచ్ నొక్కాను. ఒక నిమిషంలో వాడి పెళ్ళాం పరుగెత్తుకొచ్చింది.

"కమలేదీ?"

"ఆఫీసు కెళ్ళిందమ్మా. ఏవో అర్జంటు

టీ.వి. కొనమన్నప్పుడల్లా ఇట్లా చెయ్యటం ఏం బాగోలేదు



కాయితాలు తెమ్మన్నార్టగా ఇంతకు ముందే వెళ్ళింది"

"కారు తీసికెళ్ళిందా ?"

లేదని నాకుతెలుసు. డ్రయివరు ఎనిమిది గంటలకే తాళాలు నాకిచ్చి వెళ్ళిపోయాడు.

"లేదమ్మా నడిచే వెళ్ళింది."

"సరే"

నా వేషం చూసుకున్నాను. బాగానే వుంది. మార్చుక్కర్లేదు· గబగబా మేడమీది కెళ్ళి తాళాలు తీసుకున్నాను.

నిజంగా ఆఫీస్‌కే వెళ్ళుంటుందా ?....

అతను తన అడ్రస్ ఇచ్చివుంటాడేమో. అక్కడికి పోయిందేమో, భ్రష్ట !........

అతనూ కమలా ఇవాళ మళ్ళా ఎక్కడ కలుసుకొని వుంటారు ? ఫలానా చోట కలుసుకుందాం అని అనుకోడానికి ఇంటర్‌వ్యూ అయిపోయాక ఎక్కడో కలుసుకోవాలి కదా....అతగాడు ఇంటర్‌వ్యూ అవగానే టీ తాగి వెళ్ళాడు.... తరవాత ?

మెట్లుదిగి కమల రూం వేపు చూశాను. నేను వేసిన లైటు ఇంకా వెలుగుతూనే వుంది. ఆలైటు ఆర్పడం అవసరంలా నా కాళ్ళు అటు దారితీశాయి........కొంపదీసి ఈ జెష్ట ఏదైనా అఘాయిత్యం తలపెట్ట లేదు కదా !....

అక్కడ, కమల ఉపయోగించే చిన్న టేబులమీద ఒక కాగితం ఉంది !.......

అమ్మా, అమ్మా !....ఎగిరి పోకుండా కప్పు తాళం వుంచింది !

అమ్మగారికి, నమస్కారం !

మీరు డి. ఐ. జి. గారిని సాగనంపడానికి వెళ్ళినప్పుడు టేపు రికార్డర్ విన్నాను. రవివర్మగార్ని డి. ఐ. జి. గారు అప్పుడు అనుమానించేరు. ఇప్పుడు అవమానించేరు....

మీకు నిజం తెలిసే అవకాశంలేదు. మీరెంతో గొప్పమనసు కలవారు. అయినా ఒక కన్నెపిల్ల ఒక దుష్టుడి చేతుల్లో మోసపోతూవుంటే సకాలంలో ఆమెని రక్షించి ఇల్లుచేర్చి అందుకు ఫలితంగా తన గొప్ప వుద్యోగాన్ని పోగొట్టుకున్న ఒక సన్మార్గుడిని తెలుసుకోలేక పోయారు........

ఆనాడు మద్రాస్ మెయిల్లో సౌందరరాజన్‌గారు; నన్ను సినిమాల్లో జేర్పిస్తానని (ఆర్నెల్ల పాటు ఊదరగొట్టి) మాయ మాటలతో మద్రాస్ ప్రయాణం కట్టించిన జయకరరావును భయపెట్టి తన యింటికి తీసుకువెళ్ళి సురక్షితంగా కాపాడారు.... నన్ను తీసుకు వెళ్ళవలసిందని బాబాయి గారికి వ్రాస్తే రాలేదు, సరికదా జవాబు

లేదు.

అప్పుడు రవివర్మగారు, సౌందరరాజన్ గారు బాబాయిగారికి రాసిన ఉత్తరం కాపీ సహాయంతో — స్వంత ఖర్చుల మీద మద్రాసు వచ్చి నన్ను తిరిగి తీసుకువెళ్ళి భద్రంగా బాబాయిగారికి వొప్పగించారు. ఆతను రక్షకుడు. కాని ఆనాడు బాబాయి గారు పిన్నిగారు అన్నమాటలే పోలీసు అధికారులు అన్నారు; అంటున్నారు.

రవివర్మగారు తన ఉద్యోగం పోకుండా ఉడేటందుకు, నేను ఐదురోజులపాటు కనిపించలేదని; ఫలాని వ్యక్తిమీద అను మానం అని రిపోర్టు ఇమ్మని బాబాయి గార్ని ఎన్నోవిధాల అడిగారు. రిపోర్టు ఇస్తే పరువు ప్రతిష్టలకు భంగం అనీ; పోలీస్ విచారణల బాధపడలేం అనీ బాబాయిగారు తప్పించుకున్నారు. నేను చెడిపోయానని బంధువుల్లో తామే ప్రచారంచేసి నన్ను మీకు వొప్పగించారు.

విజయవాడ స్టేషన్‌లో సౌందరరాజన్ గారు మాకంపార్ట్‌మెంటులో ఎక్క డంనుంచి; మీరు ఏడాదికిందట రాజమండ్రి క్యాంపు రావడం వరకు అన్నీనాకు అదృష్ట సంఘటనలే, సుఖాలే.

రవివర్మగారు నన్ను ఆవిధంగా మద్రాసు నుంచి తిరిగి తీసుకురాక పోయివుంటే; సౌందరరాజన్‌గారు నన్ను........సినిమా కంపెనీలకంటె అధమస్థితిలో వున్న అనాధ శరణాలయం దేంట్లోనో వప్పగించి ఉండే వారు....

రవివర్మగారు ఏతప్పూ చెయ్యకనే శాపంపొందిన దేవుడు. నామూలంగా ఆయన రెండుసార్లు ఉద్యోగానికి దూరమై నారు.

మీకూ, డి. ఐ. జి. గారికీ రవివర్మగార్ని గురించి జరిగిన సంభాషణ టేప్ ద్వారా విని చాలాదుఃఖపడ్డాను.... కాని ఆయనకు నేనే క్షమాపణ చెప్పుకోవాలని అనిపించింది.... నా అదృష్టవశాత్తు ఆయన; తనకి కంపెనీ నుంచి రావలసిన ప్రయాణపు ఖర్చులు రాబట్టుకోడానికి ఆఫీస్ మేనేజర్ దగ్గర వున్నారు. అక్కడ నా ఏడుపు ఆయనకు వినిపించలేక; రాత్రి ఆఫీస్‌వద్దకు రమ్మ న్నాను.

నేనుగాని రవివర్మగారుగాని ఏ తప్పు చేయలేదు. అయినా మీరునన్ను ఏమీ అడ గరు. డి. ఐ. జి. గారు పెద్దమనిషి. ఆయన చెప్పిన మాటలే నమ్ముతారు. నన్నుమీరు గౌరవంగానే చూస్తారు. కాని నేను చెడి పోయానని భావిస్తారు. ఆ భావం మీలో ఉన్నంత కాలం మీదగ్గర నేను మనలేను.

కనుక నాకు సెలవిప్పించమని కోరు తున్నాను....

ం ం ం ం

ఆఫీస్ గేటు దగ్గిర బిత్తరచూపులు చూస్తూ నిలుచుంది కమల. కారు హెడ్ లైట్లు ఆఫ్‌చేసి, కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా వున్నాను. ఏటాక్సీనో, అతనే వచ్చాడను కుందో ఏమో, వరుగెత్తు కొచ్చింది.

"అతనింకా రాలేదా ?" కిటికీలోంచి తల బైటపెట్టి అడిగాను.

భయంతో వెనక్కి జరికింది కమల.

కారు దిగాను.

దగ్గిరగావెళ్ళి కమలని కావిలించు కున్నాను. "నువ్వు నా గదికి రాలేదు. భోజనం పెట్టలేదు. పళ్ళరసం యివ్వలేదు. నాకు నిద్రెలా పడుతుందను కున్నావు కమలా ?....పోనీలే.......ఉత్తరం రాసి పెట్టావు. లేకపోతే నాకెప్పుడు తెలుస్తుంది, ఎలా తెలుస్తుంది....?"

అలా ఏదో మాట్లాడసాగాను.

నా ఉద్దేశం "నీ కథంతా నమ్మాను. నిన్ను క్షమిస్తున్నాను; అదే; ఇవాళంతా నాకు దూరంగా వున్నందుకు. అతను ఒక్కసారే ఉద్యోగానికి దూరమయ్యాడు" అలా ఏదో చెబుదామని.

కాని, నేను అనబోయిన మాటలే తనకి వినిపించినట్టు—

కమలనే కమలం కౌగిట్లోంచి కాళ్ళ మీదికి జారింది. ■

మోహం

వీరభద్రరావ్ పమ్మి

డాక్టర్ రమేష్ ఆరోజు చాలా చిరాకుగా వున్నాడు. అతనికి సాధారణంగా కోపం, చిరాకు కలగవు, కాని ఆవేళ మాత్రం అతనుధుమధుమలాడిపోతున్నాడు

ఇద్దరు లాబ్ అసిస్టెంట్లను తిట్టాడు. లేటుగా వచ్చిన ఓ అటెండర్ కి మెమో ఇచ్చాడు. పరమ శాంతమూర్తిలా ఎప్పుడూ నవ్వుతూ ఉండే బాస్ ఎందుకారోజు రియాక్షనిచ్చిన పెన్సిలిన్‌లా ప్రవర్తిస్తున్నాడో ఎవరికీ అర్థం కాలేదు.

లాబ్ క్లీన్‌గాలేదని, ఫ్రిజ్‌లో వాటర్ లేదని లాబ్ అసిస్టెంట్లను తిట్టాడు. బాస్ దగ్గర గారాలుపోతూ ప్రవర్తించే మిస్ మేరీకి వణుకు పుట్టుకొచ్చింది. ఆమెకతని టేబిల్ మీద పడేసుకునేంత చనువుంది. తప్పుచేసినా నవ్వుతూ చెప్పే బాస్ "ఇఫ్ యు రిపిట్ ది సేమ్ మిస్టేక్—ఐవిల్ గెట్ యు డిస్మిస్డ్" అన్నాడామెను.

అలా మరొకళ్ళనంటే 'ఈ అందగాడికి కోపంకూడా వస్తుందా' అనుకుని నవ్వుకునేది మేరీ. కాని ఆ అన్నది తననే అయినప్పుడు అవమాన పడిందామె. బాస్‌కి ఆమె క్లోజని అందరూ చెప్పుకుంటారు. తన గొప్పతనం లేకుండా చేసినందుకామె ఎక్కువ బాధపడింది. గదిలోకి పిల్చి ఛెళ్ళున లెంపకాయ కొట్టినా ఆమె బాధ పడేదికాదు. 'ఇటీజ్ లైక్ సింపుల్ కిస్'—అని సరిపెట్టుకునేది. అలాంటిది....?

రమేష్ ఆరోజలా ఉండటానిక్కారణం రేసుల్లో డబ్బుపోవడంవల్లకాదు. అదేమిటో తెలియదతనికి. ఎరిండి అతన్నితిట్టినందువల్ల కాదు. ఆయన రమేష్‌ని పెంపుడు కొడుకులా చూసుకుంటాడు. ఎలక్షన్లో తన కిష్టమైనపార్టీ నెగ్గనందువల్లకాదు. అతనసలు ఎలక్షన్లో ఓటు కూడావెయ్యడు. పోనీ గృహసీమలోచిన్న చిన్న తగవులా? అతనింకా బ్రహ్మచారేనండి!—

అతని స్టాఫ్ మొత్తం—విడివిడిగాను, ఉమ్మడిగాను ఆలోచించి పరిశోధించినా బాస్ కోపానిక్కారణం తెలియదు.

"దరమరాజులాటి ఈ బాబు కూడా చిరబురలాడిపోతే మనమీ కంపెనీలోపజ్ఞేసినట్టే" ఏభైఏళ్ళుపై బడిన రాజరత్నం కామెంట్.

రమేష్ కోపానికి చీరాకుకి కారణం అతని తండ్రి నుంచి వచ్చిన ఉత్తరం....

అతని మనసులో మాధురికిరణ్ మెదిలింది.

"ఎంత చక్కటి పిల్ల. పేరుకూడా సింప్లి నైస్....ఇంట్లో పిల్చేపేరు డాలీ! ఆమె నిజంగానే కుందనపు బొమ్మలా వుంటుంది"

రమేష్ పెదాలమీద చిర్నవ్వు రెండే నిముషాలు నిలబడి మంచులా కరిగిపోయింది. ముఖంమీద నిస్పృహ........

"నా బేడ్ లక్....నాన్న ఆ అమ్మాయిని చేసుకోవద్దన్నాడు. ఐషుడ్ బ్లేమ్మైస్టార్స్." అనుకున్నాడు.

○ ○ ○ ○

తండ్రితనని నిరాశ పరిచినా రమేష్‌కి తండ్రిమీద కోపం రాలేదు. అతనికెప్పుడూ తండ్రిమీద కోపం రాదు.

రమేష్ తండ్రి సుబ్బారావుగారు వాళ్ళ స్వంత ఊళ్ళో ఎలిమెంటరీస్కూల్ టీచరు. అతనికి గొప్ప ఆస్తుల్లేవు, డబ్బులేదు— కంపెనీల్లేవు, ఎందులోనూ షేర్లులేవు. ఆయనకి తండ్రి మిగిల్చిన పాతఇల్లు (దాని కప్పులోంచి ఈశాన్యమూల కుండగాను, పడమటివైపు భారీగాను వర్షం కురుస్తుంది.) ఎకరన్నర భూమి వున్నాయి. ఆ కొద్దిపాటి ఆస్తిలో ఆ చిన్నఉద్యోగంలో ఆయన అప్పులే చేసాడో పస్తులే వున్నాడో తెలియదు. రమేష్‌ని చదివించాడు. చదివించడంలో సెకెండరీగ్రేడ్ ట్రైనింగూ ఆర్నెల్లు సర్టిఫికెట్ కోర్సూకాదు. పి.హెచ్.డి వరకు చెప్పించాడు.

సుబ్బారావుగారు కొడుకు తెలివితేటల్ని చిన్నప్పుడే గ్రహించారు, అతని చదువుకి కావల్సిన ఏర్పాట్లుచేస్తే అతను వృద్ధిలోకి వస్తాడని నమ్మాడు. తనలాకాక మంచి పొజిషన్‌లో బాగా బతుకుతాడని ఆశపడ్డాడు— కొడుకు మంచి భవిష్యత్తుకోసం కలలు కన్నాడు. కలలు కంటూ కూర్చోక వాటిన్నిజాలు చెయ్యడానికి అహోరాత్రులు కష్టపడ్డాడు. కొడుక్కి ఏలోటూ రాకుండాచూసుకున్నాడు.

తన పి.హెచ్.డి వెనకాల తండ్రి అనుభవించిన ఎంత యాతన. ఎంత వేదన, ఎంత తపన, ఎన్ని పస్తులు ఎన్ని నిద్రలేని భయంకర రాత్రులువున్నాయో రమేష్‌కి తెలుసు.

రమేష్ కి చిన్నతనంలోనే తండ్రిమీద భక్తితో కూడిన గొప్ప అభిప్రాయం ఏర్పడిపోయింది— కాబట్టి మంచి చదువు చదువుకుని, మంచి ఉద్యోగం చేస్తూ —తన నాపొజిషన్‌లో చూసిన తండ్రి కళ్ళల్లో కలిగే మెరుపునుచూసి ఆనందపడాలని నిర్ణయించుకున్నాడు.


అతను పి.హెచ్.డి అయినాడు సుబ్బారావ్‌గారి ఆనందానికి పట్టపగ్గలేవు. వాడి యోగం బాగుండి. వాడి జాతకం అలాంటిది. వాడింతటివాడవుతాడని వాడి చిన్నతనంలోనే చినపూర్ణయ్య సిద్ధాన్తిగారు చెప్పాడు." అన్నారాయన భార్యతో.

రమేష్‌కి త్వరలోనే హైదరాబాద్‌లో మందులు తయారుచేసే పెద్దకంపెనీలో మంచి ఉద్యోగం వచ్చింది. అతని ఇంటి అద్దె కంపెనీయే భరిస్తుంది. అతను కారు కొనుక్కోమనికి కంపెనీ అప్పు ఇచ్చింది. త్వరలోనే అతను స్పెషల్ ట్రైనింగ్ కోసం అమెరికా వెడతాడు.

అతను అమెరికా వెళ్ళేలోగా పెళ్ళి చేసెయ్యాలని తల్లిదండ్రుల సంకల్పం. ఆ ప్రస్తావన వచ్చినప్పుడు తండ్రి రమేష్‌తో—

"పిల్ల విషయం నీ యిష్టం. నీ ఇష్టమొచ్చిన అమ్మాయిని చేసుకో. కట్నకానుకలమీద నాకు ఆశలేదు. నీ మీద వ్యాపారం చెయ్యాలని నిన్ను చదివించలేదు. నేను పడ్డకష్టం ఎన్ని లక్షలిచ్చినా తీరనిది. కష్టపడినందుకు బాధపడటంలేదు. అది నైతిక బాధ్యత.

నీ చిన్నతనంలోనే నీ జాతకచక్రం వేసిచూశాను. నీకు రాజయోగం వుంది. నీ జాతకంలో ఉన్నట్టు గ్రహాల పొజిషన్ ఎవరికోగాని వుండదు—వెంటనే చినపూర్ణయ్య సిద్ధాన్తిగార్కి నీ జాతక చక్రం చూపించాను ఆయన నా రీడింగ్స్‌లో ఏకీభవించారు. "వీడుమంచి హోదాకి వెడతాడు. చదువు విషయంలో కాస్త శ్రద్ధచెయ్యి" అన్నారు. ఆనాడే నిన్ను చదివించాలని నిర్ణయించుకున్నాను. నువ్వుకూడా నాలా ఎదుగు బొదుగులేని [illegible]



సుఖసంతోషాలు నీ అందుబాట్లో ఉండే ఏర్పాటుచెయ్యాలనుకున్నాను.

నువ్వు నామాట పోకుండా శ్రద్ధగా చదువుకున్నావ్. మంచి పొజిషన్లోకివచ్చావ్. సుఖపడతావ్....కానీ మగాడు సుఖపడటానికి ఒక్కడబ్బే ముఖ్యంకాదు. అంతకన్నా ముఖ్యమైనది మంచిభార్య. మగాడి జీవితం నరకమైనా స్వర్గమైనా అది ఆడ

దానిచేతిలో వుంటుంది. కాబోయే భార్యలు మంచి అన్నది ఎలా నిర్ణయిస్తావంటే చెప్పడం కష్టం. మన వివాహ వ్యవస్థలో పెళ్ళికిముందు ఒకర్నొకరు తెలుసుకునే అవకాశంలేదు. చేసుకున్నాక ఒకర్నొకరు అర్థం చేసుకుని బతగ్గలగాలి—అందుకుగుణం ముఖ్యం. నీ విషయంలో నాకా అనుమానం లేదు. నా కొడుకువని చెప్పుకోడంకాదు గాని నువు గొప్ప గుణవంతుడివి. కాబట్టి నీ భార్యను ఎన్నుకునేముందు ఆమె గుణం ఎలాంటిదో తెలుసుకోవాలి—అది చెప్పగలిగేది మనుషులుకాదు........"

చెప్పడం ఆపిన తండ్రి ముఖంలోకి ఆత్రంగా చూశాడు రమేష్.

"జాతకం"

ఈసారి తండ్రి ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాడు "ఫలానా అమ్మాయి గుణవంతురాలో కాదో జాతకంలో ఎలాతెలుస్తుంది." సైన్సు చదువుకున్న రమేష్ అనుమానం వెలిబుచ్చాడు.

"తెలుస్తుంది. గ్రహస్థితిని బట్టి ఏ అమ్మాయి గుణం ఎలాంటిదో చెప్పొచ్చు—కాబట్టి పిల్లను ఎన్నుకోడం విషయం నీ ఇష్టం. ఆమె జాతకంమాత్రం నాకు నచ్చాలి...."

రమేష్‌కి ఏం మాట్లాడాలో తెలియలేదు. సైన్సు చదువుకున్న అతనికి తండ్రి చెప్పినది నమ్మబుద్ధికాలేదు, కాని సుబ్బారావుగారి అభిప్రాయాలు ఎంత నిర్దుష్టమైనవో అతనికి తెలుసు. అలాగని తండ్రి అంటే భయంకాదు. గౌరవం. తనకోసం కష్టపడ్డాడు. బాధలు అనుభవించాడు, ఆయన మనసు కష్టపెట్టడం మంచిదికాదు. పిల్లని ఎన్నుకోడంలో స్వేచ్ఛ తనదేకదా! —ఆయనతో ఏకీభవిస్తే పోతుంది అనుకున్నాడు.


"అలాగే లేనాన్నా—నీ ఇష్టం" అన్నాడు రమేష్. "నా కొడుకు అందర్లాంటివాడుకాడు. వజ్రపు ముక్క" అనుకున్నారు సుబ్బారావుగారు.

o o o o

మూర్తిగారు హైద్రాబాద్‌లో వ్యాపారం చేస్తారు. ఏం వ్యాపారం అంటే చెప్పటం కష్టం. ఆయన ఏ వ్యాపారమైనా చెయ్యగలరు. దానికికావల్సిన దన్ను, డబ్బు ఆయన దగ్గర పుష్కలంగా వున్నాయి. లేకపోతే ఏడీల్‌లోనయినా సరే ఇరవై వేలు కనీసం మిగలాలి. అంతకన్నా చిన్నదైతే ఆయన హుందాతనం కోసం పైప్ తాగుతారు. కార్లు, పేర్లు ఆయనకు బాగానేవున్నాయి. ఏవీతోచకపోతే షికారుగా బొంబే వెళ్ళి స్టాక్ ఎక్స్చేంజిని స్టడీ చెయ్యడం ఆయనకలవాటు.

ఆయనకో కూతురుంది. రమేష్ ఆమెను చూడ్డానికి వెళ్ళాడు. ఆమెపేరు మాధురీకిరణ్. వాట్ ఎ బ్యూటిఫుల్ నేమ్ ఫర బ్యూటిఫుల్ గాళ్' అనుకున్నాడు రమేష్ ఆమేను చూడగానే. ఆమె అందంగా వుంటుంది—తెల్లగావుంది. నున్నని శరీరం వెన్నరాసినట్టు నిగనిగలాడుతోంది. ఆమె జుట్టు పాంపూ కంపెనీవారి ఎడ్వర్టయిజ్‌మెంట్ బొమ్మలోలా పట్టుదారాల్తో చేసినట్టుంది. పొడుగుకితగ్గట్టు అవయవాలన్నీ అందంగా కూర్చినట్టుందామె, ఆమె చక్కని ఇంగ్లీషు మాట్లాడగలదు, యాసగానైనా తెలుగు కూడా మాట్లాడుతుంది. ఆమె హోం సైన్స్‌లో ఎం.ఎస్‌సి చేస్తోంది. రమేష్‌కి ఆమె నచ్చింది. అంతవరకు ఆడవాళ్ళమీద, అందంమీద అసలు ఆసక్తి చూపని రమేష్‌కి జీవితంమీద, వైవాహిక జీవితంమీద గొప్ప ఇంటరెస్ట్ పుట్టింది" కారులో స్టీరింగ్‌దగ్గర నేను పక్కన మధు అని తల్చుకున్నప్పుడు అతని మనసు స్పందించింది.

అతను సృష్టికర్తకి జోహార్లు చెప్పకుండా ఉండలేకపోయాడు. ఆమెలో అతనికి ఎక్కువ నచ్చిన విషయం. ఆమె కలివిడితనం—సోషల్ బిహేవియర్....మరీ పురాతన పద్ధతిలో ముఖం దించుకుని కూర్చో



కుండా ఆమె గలగల మాట్లాడింది. బాగా మూవ్ అయ్యింది. తన కష్టాలు, సరదాలు సెంటిమెంట్లు అతనికి చెప్పింది. అతన్ని అడిగి తెలుసుకుంది. ఆమెతో ఉన్నకాస్సేపు అతనికి ఉల్లాసంగా, హాయిగా, ఆనందంగా వెన్నెల్లోగోదావరి పడవ ప్రయాణంలా అని పించింది.

తనకూతుర్ని పెళ్ళిచేసుకుంటే అతనిచేత కిరణ్ ఫార్మాసెటికల్స్ పెట్టిస్తానని మూర్తి గారు సూటిగా అనకపోయినా అలాంటి అర్థంవచ్చే మాటలు అన్నారు.

మాధురిని చేసుకోవాలని రమేష్ వెంటనే నిర్ణయించుకున్నాడు. వెంటనే అతనికి తండ్రి షరతు గుర్తుకొచ్చింది:

మూర్తిగారితో అతనా విషయం ఖచ్చితంగా చెప్పేడు. "ఈజాతకాల్లో నాకు నమ్మకంలేదు. కానీ నాన్న మాటను తీసెయ్యలేను,హిఈజ్ మై వీక్ నెస్" అన్నాడు

దానికి మూర్తిగారో నవ్వు నవ్వి "అవును పెద్దాయన్ని ఎందుకు చిన్నబుచ్చాలి. ఆయన నమ్మకం ఆయనిది" అన్నాడు. కూతురి పుట్టినతేదీ టైమూ కాయితం మీద రాసిచ్చారు.

అవి తండ్రికి పంపినప్పట్నుంచే తండ్రి ఉత్తరంకోసం ఎదురుచూడని క్షణంలేదు. ఆక్షణం—బద్దలై ముక్కచెక్కలుగా బాధాకరంగా భయంకరంగా రానేవచ్చింది.—

తండ్రి ఆమెను చేసుకోవద్దన్నాడని ఆయనమీద తనకే చిరాకు, కోపం, బాధ కలిగాయి. 'నా అదృష్టంఇలావుంది' అనుకున్నాడు.

"మా జాతకాలు కలవలేదట—నన్ను చేసుకుంటే మీ అమ్మాయికి మంచిది కాదట." అని మర్నాడు ఫోన్‌తో మూర్తి గారికి ముక్తసరిగా చెప్పేసాడు.

మొదట్లోకాస్త బాధపడ్డా. రమేష్ మెల్లగా మానసికంగా రాజీ పడ్డాడు, జాతకాలు కూడా నమ్మాలేమో? అనిపించిందతనికి. మాధురి వాళ్ళింటికెళ్ళిన నాల్గో రోజుసాయంత్రం ఆమె మళ్ళీ ఎగ్జిబిషన్లో

స్నేహితురాళ్ళతో కనిపించింది. ఆనాడామె వల్చటి మేక్సీవేసుకుంది." ఆమె వయసు ఆ మేక్సీలోంచి బైటపడేటట్టు వున్నాయి. ఆమె రమేష్‌తో మాట్లాడుతుండగా ఒకతను అటుగాపోతూ ఆగి ఆమె దగ్గరగావచ్చాడు "ఇతను నా ఫ్రెండ్ రఘు" అని అతన్ని రమేష్‌కి పరిచయం చేసింది.

ఆమెతో సంబంధం తప్పిపోవడం మంచి దేమోనని అతనికిప్పుడనిపిస్తోంది. అలాంటి ఫాస్ట్‌గాళ్‌ని చేసుకుంటే వచ్చే ఇబ్బందులు ఎక్కువే—పైగా అమ్మా నాన్న అసలు సహించలేరు. పెళ్ళిచూపులరోజు ఆమె ఏ మాత్రమూ బిడియపడలేదన్న విషయం అతనికి జ్ఞాపకంవచ్చింది—ఆమె వేషధారణ, మగాళ్ళతో చనువుగా మాట్లాడటం........ అతనికి మిస్ మేరీగురుకొచ్చింది. ఆమె చాలా ఒబ్లైజింగ్ టైప్ అని ఆఫీసులో అందరూ అంటారు.

మాధురి జాతకం గురించి తన తండ్రి రాసిన విషయాలకి, ఆమె నడవడికి ఎక్కడో సంబంధం వున్నట్టుగా అని పించింది.

'నాన్న ఎంత గొప్పవాడు' అను కున్నాడతను మనసులో.

o o o o

తర్వాత చూసిన రెండు సంబంధాలు రమేష్‌కి నచ్చలేదు.

కొన్ని నెల్ల తర్వాత సుబ్బారావుగారి బంధువొకాయన సంబంధం గురించి చెప్పాడు. ఆయన ముందు పిల్ల జాతకం తప్పించి చూశారు, ఆమెది అద్భుతమైన జాతకంగా ఆయనకని పించింది. ఆయన మరో ఇద్దరు సిద్ధాంతులను సంప్రదించారు. వాళ్ళిద్దరూ ఆయనతో ఏకీభవించారు. "పిల్ల జాతకం బాగుంది. గుణవంతురాలవు తుంది. అత్తవారికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెడుతుంది." అన్నారు.

తండ్రి కబురందుకుని రమేష్ ఆ సంబంధం చూడ్డానికి వెళ్ళాడు. ఆమెది అమలాపురం దగ్గర్లో పల్లెటూరు. ఆ అమ్మాయి పేరు అలివేణి. ఆమె ఏలూరులో వాళ్ళ మామయ్యగారింటిలో వుండి బి. యస్సీ చదువుకుంది. ఆమెమాట, నడత వేషధారణ సంప్రదాయకంగా వుంది. జడగంటలు, బుట్టలోలకులు, కాళ్ళకి పట్టెలు, ముక్కుపుడక....

ఆమె సుబ్బారావుగారికి, ఆయన భర్యకు నచ్చింది. ఆమె జాతకం గురించి తండ్రి చెప్పినప్పుడే రమేష్‌కి ఆమె మీద మంచి అభిప్రాయం ఏర్పడింది—తలొంచు కుని కూర్చున్న ఆమెను చూశాక ఆమెను చేసుకోడానికతనికి ఏ అభ్యంతరమూ కన బళ్ళేదు. "పల్లెటూళ్ళో పెరిగిన కారణంగా కాస్త పురాతంగావుంది. హైద్రాబాద్‌లో రెండు నెలలుంటే మారిపోతుంది. ఆమెను నాక్కావల్సినట్టు తీర్చిదిద్దుకోవచ్చు" అను కున్నాడతను.

ఆమెను చేసుకోడానికి తన అంగీకారం తెలియజేసాడు.

o o o o

రమేష్ కోరిక ప్రకారం అతని స్నేహితులు రావడానికి వీలుగా వెళ్ళి రాజమండ్రిలో చేసారు.

ఆ రాత్రి....మొదటి రాత్రి....

"మీరు హైద్రాబాద్‌లో ఓ సంబంధం చూశారట, ఆ అమ్మాయి నాకన్నా చాలా బాగుంటుందట—ఆమె నెందుకు చేసుకో లేదు."

సిగ్గు తెరలమధ్య అలివేణి భర్తనడిగింది

"ఆమె జాతకం మంచిదికాదట—నాన్నా చెప్పాడు."


అంటే—ఆయుష్షు బాగాలేదా?" ఆమె మళ్ళీ అడిగింది. "కాదు ఆమె గుణవంతు



"కర్కశంగా, గరుకుగాఉండే
పళ్ళపొడులు మీ పళ్ళకు,
చిగుళ్ళకు
హానికలిగించవచ్చు..."

కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, చెడుశ్వాసను కూడా అరికట్టండి పళ్ళను కాపాడుకోండి.





కోల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉండే తెల్లని పౌడర్. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా దానిలో ఉండే సున్నితమైన మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీది పాచిపొరలను తొలగిస్తుంది. మీ పళ్ళను శుభ్రపరచి తెల్లగా చేస్తుంది. కోల్గేట్‌లోని పుష్కలమైన నురుగునిచ్చే చర్య పళ్ళ సందులలోనికి చొచ్చుకుపోయి చెడు వాసనను దంతక్షయకారకములైన— సూక్ష్మ క్రిములను తొలగిస్తుంది.

మీ కుటుంబానికి కోల్గేట్ టూత్ పౌడర్‌తో అధునాతనమైన తీరులో దంతరక్షణ సమకూర్చండి. దానియొక్క చల్లని, పిప్పర్‌మెంట్ రుచిని వారంతా మెచ్చుకుంటారు.

TP.G. 30 TL

రాలు కాదట—చెడుతిరుగుళ్ళు తిరుగుతుందని ఆమె జాతకంలో ఉందట."

"అలాంటివి జాతకాల్లో తెలుస్తాయా?" ఆమె ఆశ్చర్యంగా అడిగింది. "తెలుస్తాయని నాన్న అన్నాడు, నాకు వాటి గురించి తెలియదు. నాన్నకు జాతకాల గురించి బాగాతెలుసు."

ఆమె ఏమీ మాట్లాడలేదు.

రమేష్ ఆమెను దగ్గరగా తీసుకుని స్వర్గపు అంచులమీద నడుస్తున్నట్టు ఫీలవుతున్నాడు.


అలివేణి ఉక్కిరి బిక్కిరయి పోతోంది.

రమేష్‌ను భర్తగా పొందగలిగినందుక్కాదు. ఆ తెల్లటిదుప్పటి, అగరుబత్తులు, సెంట్ల మహిమవల్లకాదు. తనుపొందబోయే అనుభవం తాలూకు ఆరాటంవల్ల కాదు.

ప్రతి స్త్రీకి పురుషుడితో పొందిన మొదటి అనుభవం ఎంతో సులువైనది. ఆ అనుభవం తాలూకు అనుభూతి ఆమెలో జన్మంతా ఆనందాన్ని, తృప్తిని నింపుతుంది.

అలివేణి రెండేళ్ళ క్రితం బి. ఎస్సీ ఫైనల్ చదువుతుండగా. బొటానికల్ టూర్ వెళ్ళినప్పుడు, విశాఖపట్నంలో—కంచర పాలెంలో ఓ మారుమూల ఇంట్లో చింకి చాప మిద తడిక అడ్డంకట్టిన గదిలో రాజుతో ఆమె పొందిన మొదటి అనుభవం గుర్తుకొచ్చి ఆమె ఉక్కిరి బిక్కిరయి పోతోంది.

రాజు ఆమె క్లాస్‌మేట్—అగది అతనికి తెల్సున్న ఓ పోర్టు వర్కర్‌ది. ■



"నాకిష్టంలేదు" ధైర్యం తెచ్చుకుంటూ అన్నాను.

ఆయనసలే బ్లడ్‌ప్రెషర్ మనిషి—చండశాసనుడు-గట్టిగా రెచ్చిపోయారు. అందరూ గుమిగూడారు. నన్నేమీ చెప్పనీయలేదు. నేను ఒకటి రెండుసార్లు అన్నమాటలు ఆయన కేకల్లో నా మాటలు నాకే వినపడలేదు.

"అత్తయ్య చావుబ్రతుకుల్లో వుంది. దానికి నేను మాటిచ్చేను. శుభలేఖలన్నీ అందరికీ వెళ్ళేయి. ఇప్పుడు నువు కాదన్నావంటే నేను కాలవలో దూకుతాను. అలా నేను చేయకపోతే మా నాన్నకి నేను పుట్టలేదు...."

"ఏమిటా తొందర! నింపాదిగా నచ్చచెప్పాలిగాని" అంటూ నాన్నకి కొందరు బంధువులు వారించబోయారు. నాన్న వినలేదు. "ఆ లోకంలో వున్న నా తల్లిదండ్రుల మీద ప్రమాణం చేసి చెప్తున్నాను. నువు కాదూ అన్నావంటే నేను తక్షణం ప్రాణం తీసుకుంటాను" అరిచారాయన. ఆయన అన్నంత పనీ చేసే మనిషే. ఆయన కోపం. పట్టుదలా నేను ఎరగందేం కాదు. అమ్మ గొల్లున ఏడుస్తూ నా రెండుచేతులూ పట్టుకుంది. "నా పసుపూ కుంకుం నిలబెట్టు నాయనా! ఇవి చేతులు కావు...."

"అమ్మా!" బాధగా అన్నాను.

నన్ను ఎవరూ ఏమీ చెప్పనీయలేదు. నాన్నగారు నన్ను మరోసారి బెదిరించి వెళ్ళిపోయారు. ఆయనకి అత్తయ్యంటే పంచప్రాణాలు. నేను కాదన్నా. కాని ఆయన నా గురించి రవంత కూడా ఆలోచించలేదు. అస లా ధ్యాసే ఆయన కెప్పుడూ లేదు. అదివరకోసారి చెప్పడంవల్ల నే కాబోలు అన్నీ సిద్ధం చేశారు. అంతక్రితం నాలుగురోజుల క్రితమే శలవు తీయగానే రమ్మని రాశార్ట. అది నాకు అందలేదు. నేను ఆపూట రాకపోతే తెల్ల

వారి అన్నయ్య వద్దామనుకుంటున్నాట్ట. నా బాధ ఎవరితో చెప్పుకోను? నీకు జ్వరంగా వుందని మీ అమ్మ స్నాతకం అవుతోంటే వచ్చింది. ఈ మూడురోజులే కాకుండా నన్ను దొంగని కాసినట్టు కాపలా కాశారు ఎక్కడికీ వెళ్ళకుండా-

అంతా అయిపోయింది—శాంతతో చెప్పేను. నోట మాట రాని దానిలా అయిపోయింది. రెండుసార్లు ప్రయాణం అయితే అన్నయ్య ఆపేశాడు. కాంతానికి నాలుగు రోజుల్లో వస్తున్నానని-ఏం భయపడద్దనీ వుత్తరం రాశాను. నా ఎడ్రస్సు కాంతానికి ఇవ్వలేదు. మళ్ళీ ఓ రోజు ఎవరు ఆపినా ఆగకూడదని మొండితనంగా బయలుదేరాను. అత్తయ్య పోయింది-ఆవిడకి కొడుకులు లేరు-నన్ను కదలనీయలేదు. కాంతానికి ఇంట్లో మేనత్త పోయిందని అందుకే రాలేకపోయానని-ఖంగారు పడద్దని రోజు విడిచి రోజూ వుత్తరాలు రాసేవాణ్ణి.

అసలే ఒట్టిమనిషి కాదు-నాలో మొండితనం ప్రవేశించింది. 'కాంతానికి ఈవిషయం తెలియనీయకుండా-కాంతానికి ఏ లోటూ రాకుండా నేను చూస్తాను' దృఢంగా అనుకున్నాను.

నేను కొవ్వూరు వెళ్ళేసరికి చాలా ఆలస్యమయిపోయింది. నేను వెళ్ళేసరికి అక్కడ ఎవరూ లేరు. ఆ పక్కవాళ్ళని అడిగితే అందరూ తలోవిధంగా చెప్పేరు. పెద్దవాళ్ళు ఒకళ్ళిద్దరు నన్ను చివాట్లు పెట్టేరు. మీరాబాయమ్మగారు పనిచేసే స్కూలుకి వెళ్ళి అడిగాను. ఆవిడకి ఏలూరు బదిలీ అయిందని చెప్పేరు. అక్కడా వెతికేను-ఎక్కడా కనపడలేదు.

ఇంటికి వెళ్ళేను-అన్నయ్య నా డైరీ చూశాడో—శాంతతో చెప్తోంటే విన్నాడో-శాంతతో చెప్తోంటే విని ఎడ్రస్సుకోసం నా పెట్టి గాలించి వుంటాడు. కాంతానికి వుత్తరం రాశాట్ట....ఇప్పుడనిపిస్తోందిరా. నేను కాంతానికి రాసిన ఉత్తరాలు కూడా అందకుండా చేసేడేమో అన్నయ్య. ప్రెసిడెంటుకదా! మేష్టారే వుత్తరాలు ఇచ్చేవారు-ఆయన్ని కళ్ళుర జేసి వాటిని వెళ్ళకుండా చేసుంటాడు. నా ఉత్తరాలు అందిలే కాంతం అలా పరారీ అయివుండదు. లేకపోతే నా ఉత్తరాలన్నీ బూటకమని-తను మోసపోయిందనీ-అన్నయ్య వుత్తరమే ఆధారంగా చేసుకుని పారిపోయిందో! పెద్దదీ-అనుభవం గలదీ మీరాబాయమ్మగారన్నా కొన్నాళ్ళు చూడకుండా ఇద్దరూ కలసి అలా ఎందుకు చేశారో....


ప్రకాశంగారు కాంతం విసిరికొట్టిన వుత్తరం శేఖరానికి ఇచ్చేరు చదవమని.

శేఖరం చదివేడు. ఒకవేళ మావయ్య రాసిన ఉత్తరాలు అందినా ఇలాంటి ఉత్తరం అందగానే ఎంత గుండెనిబ్బరం గల ఆడదాని గుండె అయినా తట్టుకోవడం కష్టమే! అనిపించింది శేఖరానికి.

"నన్ను కాంతం క్షమించలేదు—శేఖరం-మీరా-మీరా జీవితం ఎవరో నాశనం చేశారు, శేఖరం-ఇంక కాంతం నన్నెలా క్షమిస్తుంది" శేఖరం రెండు చేతులూ పట్టుకుని చంటి పిల్లవాడిలా విలపించసాగారు.

శేఖరం కొన్ని క్షణాలు ఏమీ మాట్లాడలేకపోయాడు, ఆయనకేసి చూడలేని వాడిలా చూపులు మరల్చుకున్నాడు.

ఆయన భారమైన గొంతుతో మళ్ళీ ఇలా అన్నారు. "నేను కాంతాన్ని అన్యాయం చేయాలని కలలో కూడా తలచలేదు శేఖరం. ఇంటిదగ్గర చెప్పే పెళ్ళి చేసుకోవాలనుకున్నాను. కానీ, కాంతం భయపడింది. నేను ఇంటికెళ్ళేటప్పటికి ప్రమాదం అలా ఎదురవుతుందని నేను కలలో కూడా వూహించలేదు. అయినా కాంతానికి అన్యాయం



చేయాలనుకోలేదు. కాంతం భయపడి పారిపోకపోతే-వర్ధనికే అన్యాయం జరిగేదేమో—కానీ-మీరా-మీరాని ఏ దుర్మార్గుడు అన్యాయం చేశాడో!-నా గురించి వాళ్ళ జీవితాలు అలా చితికిపోయినాయి. ఇంక నన్ను కాంతం ఎలా క్షమిస్తుందిరా శేఖరం"

ప్రకాశంగారి మాటలతో శేఖరం ముఖం ఎర్రగా గీసిన కందలా అయింది.

"నువ్వేం బాధపడకు మావయ్యా!....అన్నీ అవే సర్దుకుంటాయి, ఆవిడ నిన్ను అర్థం చేసుకుని-నిన్ను తప్పకుండా క్షమిస్తారు మావయ్యా!" క్షణం ఆగి అన్నాడు మళ్ళీ "ఇన్నాళ్ళు నీ గురించి అందరూ రకరకాల వ్యాఖ్యానాలు చేయడం నేనూ విన్నాను. కానీ, నీ గుండెల్లో ఇన్ని అగ్ని పర్వతాలు బ్రద్దలవుతున్నాయని ఎవరికీ తెలియదు....నిన్ను....నీ బాధనీ-ఆవేదననీ నేను అర్థం చేసుకున్నాను మావయ్యా! అన్నీ అవే సర్దుకుంటాయి-నాకా నమ్మకం వుంది." అతని గొంతు భారంగా పలికింది. 'తల్లి క్షమించినా మీరా క్షమిస్తుందా?' అతనికి అపనమ్మకంగానే వుంది. మీరా రోషం, పట్టుదలా సామాన్యమయినవి కావు.

"ఏమోరా! నీ నోటి చలవవల్ల అలాగే జరిగి-మీరా జీవితం చక్కదిద్దగలిగితే...."

"ఈ సంగతి అమ్మకి తెలుసా మావయ్యా!" అని అడిగేడు శేఖరం.

"లేదురా! అక్కడనించి తిన్నగా ఇలా వచ్చి కూర్చున్నాను" ఆయన కండువాతో కళ్ళు ఒత్తుకుంటూ అన్నారు.

o o o o o

"శేఖరం దగ్గరికి వెళ్ళావా! ఇంకా ఎక్కడికి వెళ్ళావా అనుకుంటున్నాను" కారు దిగి వస్తున్న అన్నగార్ని అడిగింది శాంతమ్మగారు.

ఆయనేం సమాధానం చెప్పలేదు. శేఖరం తల్లి దగ్గరగా వచ్చేడు. "అమ్మా!" అని క్షణం ఆగి, "మీరా-మీరా మావయ్య కూతుర్ట" అన్నాడు.

"ఏమిటీ" అర్థం కానట్టు చూసిందావిడ.



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

బలహీన వర్గాలకు చేయూత

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు జరపడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా బలహీన వర్గాల సంక్షేమానికి ఇటీవలి సంవత్సరాలలో అమోఘమైన పథకాలెన్నింటినో అమలు జరుపుతున్నారు.

సంక్షేమ కార్యక్రమాలలోని కొన్ని ముఖ్యాంశాలు :

❋ మిగులు భూముల పంపిణీ :

74,062 మంది షెడ్యూలు కులాల వారికి 1.05 లక్షల ఎకరాలు
24,371 మంది షెడ్యూలు తరగతుల వారికి 39.9 వేల ఎకరాలు
40,871 మంది వెనుకబడిన తరగతుల వారికి 58.7 వేల ఎకరాలు

❋ ప్రభుత్వ భూముల పంపిణీ :

4,63,672 మంది బలహీన వర్గాల ప్రజలకు 8.11 లక్షల ఎకరాలు

❋ 12 లక్షల మంది పేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీ. వారిలో చాలామంది బలహీన వర్గాల వారికి చెందినవారు ఉన్నారు.

❋ 12,701 మందిని వెట్టివాకిరి నుంచి విముక్తి కలిగించారు. ఇంతవరకు 5,800 మందికి పునరావాసం కల్పించారు,

❋ వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల అమలు :
వారిలో చాలా మంది వెనుకబడిన తరగతులవారు ఉన్నారు.

❋ ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకానికి వెనుకబడిన తరగతుల వారికి ఇచ్చే రిజర్వేషన్లను మరో 10 సంవత్సరాలకు పొడిగించారు.

❋ వర్ణాంతర వివాహాలు చేసుకునేవారికి ప్రోత్సాహం కల్పిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు బడుగు వర్గాల వారు ఎంతో ఉత్సాహంతో ముందడుగు వేస్తూ ఉజ్జ్వల భవిష్యత్తువైపు పయనిస్తున్నారు.

సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము.
నెం. 21

"అవును శాంతా! నా కథ మర్చిపోయావా? మీరా నా కూతురు. మీరా పుటక కూడా ఎలాంటిదో అన్నావు పొద్దున్న గుర్తుందా? నా పిరికితనమే నే వాళ్ళిలా అవస్థలు పడటానికి కారణం" ఆయన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

శాంతమ్మగారు అన్నగారి దగ్గరగా వచ్చింది. ఆయన భుజంమీద చెయి వేస్తూ, "నిజమా! ఆవిడను కలుసుకున్నావా?" నమ్మలేనంత ఆశ్చర్యంగా అడిగిందావిడ. కాంతాన్ని తల్చుకుని అన్నగారు ఎంత కుమిలిపోయిందీ ఆవిడకి తెలియందేం కాదు.

"ఆ, కలిసేను. నన్ను బయటకి గెంటింది. నన్నెలా క్షమిస్తుంది శాంతా! మీరా-మీరాకి నువ్వన్నట్టు కొడుకు వున్నాడు-దాని జీవితం నాశనమయింది శాంతా" అక్కడే వున్న కుర్చీలో కూలబడి ఆయాసంగా వెనక్కి జార్లబడ్డారు ప్రకాశంగారు.

"నువ్వేం బాధపడకురా! నేను వచ్చి చెప్తాను. అన్నీ చెప్తాను. ఆవిడ అంత అర్థం చేసుకోకపోదు. ఇన్ని కష్టాలు పడిన మనిషయ్యే-ఎవరికేనా ఆవేశం వస్తుంది. పోనీలే! ఎన్నాళ్ళు అన్వేషించేవు. ఇన్నాళ్ళు ఎంత విరక్తిగా జీవించేవు. దేవుడు కరుణామయుడు. ఆవిడకీ నాకూ ఈ వయసులోనన్నా మనశ్శాంతి చేకూర్చాలనే ఇలా ఒకచోట చేర్చాడు" ఓదారుస్తున్నట్టుగా అంది.

కాస్త దూరంగా నిలబడి వాళ్ళ మాటలు మౌనంగా వింటూ నిలబడ్డాడు శేఖరం.

ప్రకాశంగారు భోజనానికి రమ్మంటే రానన్నారు. "నాకు ఒక్క ముద్దకూడా ఎక్కదమ్మా! ఒద్దు. నన్నీపూట బలవంతం చేయకు" అన్నారు.

కాంతమ్మగారు ఎంతోసేపు బ్రతిమాలింది.

శేఖరానికికూడా చేయాలని లేకపోయినా "అలాగైతే నాకూ వద్దమ్మా" అన్నాడు.

మేనమామకోసం తనకి ఇష్టం లేకపోయినా భోజనానికి తప్పనిసరిగా వచ్చేడు శేఖరం. మేనల్లుడు తనగురించి మానేస్తాడని ఆయన వచ్చేరు.

ఆయన పడుతున్న బాధకి రెట్టింపు బాధ శేఖరాన్ని మతిపోయేలా చేస్తోంది. ఎటూచ్చీ ఆయన పైకి చెప్పుకుని ఏడ్చేడు. తను-తనలో తనే బాధపడుతున్నాడు. అతని దీర్ఘశ్వాస నిట్టూర్పుగా వెలువడింది.

అరుణ దగ్గరనుండి ఆపూటే ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం అంతా మీరా గురించే. మీరాకి కూడా శేఖరం ఎడ్రస్సుకే కవరు రాసింది.

అది మీరాకి ఇమ్మని అన్నగారికి రాసింది,

"మీరా మంచి అమ్మాయి. నీకు మీరా అంటే అదివరకుండే కోపం లేదని తెలుస్తూనే వుంది. కానీ, మీరాకి నీమీద కోపం పోనట్టుగానే వుంది. అందుకే నేను సాహసించి ఈ విషయం అక్కడ నీతో అనలేకపోయాను. హైదరాబాదులో మీరా అంటే నీకు బొత్తిగా పడని రోజుల్లో మీరాకి నువంటే కోపం లేనట్టే వుండేది....ఒకవేళ-మీరా అక్కడకొచ్చేకా మీరాని నువ్వేమన్నా అన్నావా? లేకపోతే అదివరకు నువ్వు ఎంత నిర్లక్ష్యంగా వున్నా పట్టించుకోని మీరా-ఇప్పుడు నువ్వు అభిమానం చూపిస్తున్నా అలా ఎందుకుంటోందో నాకు అర్థం కావటంలేదు. నువ్వు అసలు విషయం రాసి-నీ అభిప్రాయం రాస్తే నేను మీరాకి రాస్తాను." ఇలాగే ఇంకా మీరా గురించే రాసింది అరుణ.

o o o o o

అస్తమానూ తల్లి అలా ఏడుస్తోంటే మీరాకి ఏమిటో అర్థం కాలేదు. తనమీద కోపమా అంటే అదీ అనిపించటంలేదు. రాత్రి తన దగ్గర కూర్చుని తను అన్నం తినే వరకూ వూరుకోలేదు. ఎప్పుడూ ఇద్దరూ చెరో గదిలో పడుకోవటం అలవాటు. అలాంటిది

డెట్ బిళ్ల వాడండి, తెలుపును పొందండి

ఇపుడు ముందుకంటే
ఎంతో ఎక్కువ మంది
డెట్ బిళ్ల యొక్క
ఉజ్వలమైన ఉతుకును
ఇష్టపడుతున్నారు;
వారంటారు,
ఇది మిరమిట్ల తెలుపును,
ఎంతో ఎక్కువగా
పొదుపును ఇస్తుంది.



డెట్ బిళ్ల

Shilpi-DM-41 A/80 1

రాత్రి తనని కూడా తను పడుకున్న గదిలో-తన మంచం దగ్గరగా మంచం వేసుకుని పడుకోమంది. రాత్రంతా ఓ చెయ్యి తనమీద వేసుకునే పడుకుంది.

ఈ చేష్టలకి మీరాకి భయం వేసింది. అదివరకు-ఈ సమస్యలేమీ లేనప్పుడు కూడా తల్లి ఇంత ఆప్యాయత చూపి ఎరగదు. ఆవిడ ఏదో ఒక పని కల్పించుకుని అవసరం అయినప్పుడే, మితంగా మాట్లాడేది. ఇంచుమించుగా-ఈ రెండేళ్ళబట్టీ అదీ లేదు; ఏమిటిలా ప్రవర్తిస్తోంది? ఒకవేళ....నిన్న ఆవిడ వచ్చి వెళ్ళటంతో షాకు తినలేదుకదా?

మీరా గుండెలు కొట్టుకున్నాయి.

డాక్టరు దగ్గరికి రాదు: డాక్టర్‌ని తీసుకొస్తానంటే ఒట్టు పెట్టుకుంటుంది తీసుకు రావద్దని.

తల్లికి రెండోసారి కాఫీ ఇవ్వబోతే "వద్దమ్మా తాగలేను! వికారం పుడుతోంది" అంది కాంతమ్మ. మీరా సగ్గుజావ కాచి తీసుకొచ్చింది.

"ఇది తాగు కాస్త పుష్టిగా వుంటుంది" అని అంది. కాంతమ్మ కాస్త తీసుకుని ఇంక వద్దని పక్కన పెట్టేసింది. విజయ మీరాని పని చేసుకోనీయకుండా అడ్డం పడుతోంటే వాడిని పిలిచి తన పక్కలో కూర్చోపెట్టుకుంది. తల్లి చేసే ప్రతీ పనీ మీరాకి ఆశ్చర్యాన్ని కలిగించి భయపెడుతున్నాయి. అదివరకు వాడు అలా పనికి అడువస్తే "నువ్వెళ్ళు నేను చేసుకుంటాను" అనేది. అలా అనడంలో రవంత అభిమానం కాని, ఆప్యాయత కాని ధ్వనించేది కాదు.

వంట తర్వాత చేసుకోవచ్చు. ముందు డాక్టరు దగ్గరకి వెళ్ళిరావాలి. అనుకుంది మీరా. తల్లికి టెంపరేచరు చూసింది. ఏం లేదు-ఒళ్ళుకూడా మామూలుగానే వుంది.

"అమ్మా! తలుపేసుకో! డాక్టరు దగ్గరకి వెళ్ళొస్తాను" అంది తల్లితో.

"నాకేం లేదమ్మా! వెళ్ళక్కరలేదు!" అంది. అదివరకు మల్లే విసుక్కోలేదు.

తల్లిమాట మీరా లెక్కచేయలేదు. హఠాత్తుగా తల్లి అంత ఇదిగా మారిపోవటం మీరాకి భయం కలగజేసింది. క్రింతంరోజు అలా ఆవేశం తెచ్చుకుని కొట్టడం—తను గోడకేసుకుని తల బాదుకుని సాయంత్రం వరకూ పడ్చిన మనిషి—తను హాస్పటల్‌కి వెళ్ళి వచ్చేలోగా ఇంతమార్పు....మీరాకి భయంగానే వుంది మరి.


మీరా వీధి తలుపు తీసింది. అప్పుడే శాంతమ్మగారు పై మెట్టు మీద కాలు పెడు తోంది. ఆవిణ్ని చూసి మీరా తెల్లబోయింది. క్రితంరోజు హాస్పటల్‌కి వెడుతోంటే చూచి అన్నమాటలు గుర్చుకొచ్చేయి. తను తప్పించుకోవటానికి అంది 'హాస్పటల్ నుండి వస్తే అటువస్తాను; లేకపోతే రేపొస్తానూ' అని. ఆవిడ అన్నంత పనీ చేసింది అనుకుంది మీరా.

"రండి రండి" ఖంగారుగా ఆహ్వానించింది. గబగబా తల్లి గదిలోకి వెళ్ళి "అమ్మా! అమ్మగారు వచ్చేరు" అంది మీరాకి ఇంకా ఖంగారు తగ్గలేదు.

"అమ్మగారా?" కాంతమ్మ ఖంగారుగా మంచం మీంచి దిగబోయింది. అప్పటికే శాంతమ్మగారు ఆ గదిలోకి వచ్చేసింది. "కూర్చోండి, లేవద్దు ఇప్పుడెలా వుందీ మీ ఒంట్లో" అని అడిగింది.

మీరా ఆవిడకి కుర్చీ తేవటానికి ముందర గదిలోకి వచ్చింది. అక్కడ ప్రకాశంగారు నిలబడి వున్నారు. ఆయన వచ్చినట్టు మీరా చూడనేలేదు. మీరాని చూసి ఆయన ముందుకి రెండడుగులువేసి ఆగిపోయారు. మీరాని తనివిదీరా చూస్తున్నాయి ఆయన కళ్ళు.

"కూర్చోండి బాబుగారూ! నిలబడే వున్నారు" అంది మీరా ఆయనకి కుర్చీ



చూపిస్తూ. ఆయన తడబడుతూ కూర్చున్నారు.

శాంతమ్మగారు తల్లికి ఒంట్లో బాగుండలేదని చూడ్డానికి వచ్చిందని అనుకున్న మీరా—క్రితంరోజు ఆవిడ తనని చూసిన చూపు ఇంతక్రితం వరకూ ముల్లులా గుచ్చుకుని బాధించినా ఆవిడ అలా రావటంతో ఆ బాధని మర్చిపోయింది. కానీ, వెంటనే ఇంకో అనుమానం తల ఎత్తింది. ఆవిడ తల్లిని చూద్దామనే వచ్చిందా? లేకపోతే....శేఖరం ఏదేనా చెప్పగా వచ్చిందా! ఈ అనుమానం కలిగేకా ఆవిడ తొందరగా వెళ్ళిపోతే బాగుండునని పించింది.

మీరా శాంతమ్మగారికి కుర్చీవేసి "కూర్చోండి" అంది.

ఆవిడ రావటం కాంతమ్మకేమిటో కంగారు కంగారుగా వుంది. మీరా వాళ్ళిద్దరికీ కాఫీ పెడదామని లోపలికి వెళ్ళబోతోంటే రెండు చేతులతో బొమ్మలు పట్టుకుని అక్కడికి వచ్చేడు విజయ. వాడు ఎప్పుడూ ఇల్లంతా తిరుగుతూనే వుంటాడు. ఎవరిదేనా కొత్త గొంతు వినిపిస్తే పెద్ద పనివున్నవాడిలా వచ్చి నిలబడతాడు.

విజయ రావటంతో కాంతమ్మ ముఖం దించుకుంది. మీరా వాడిని లోపలికి తీసుకెళ్ళ బోయింది.

"రాని, మీరా! బాబూ ఇలారా!" ఆప్యాయంగా చేతులు చాచి పిలిచింది శాంతమ్మగారు. మీరాకి ఏమిటోలా అన్పించింది. వాడి చేయి పట్టుకుని అలాగే నిలబడి పోయింది. విజయ్ మీరాని ఆనుకుని శాంతమ్మగారిని రెప్పవేయకుండా చూడసాగాడు.

శాంతమ్మగారు విజయ్‌ని మళ్ళా పిల్చింది. వాడు తల్లి కుచ్చెళ్ళలో ముఖం దాచుకున్నాడు. మీరా వాడిని తీసుకుని—ప్రకాశంగారి ఎదుటినుంచే లోపలకి వెళ్ళిపోయింది. కాంతమ్మ పడుకున్న గదిలోంచి దొడ్లోకి వేరేతోవలేదు. ప్రకాశంగారు విజయని ఎత్తుకుని నిర్భయంగా నడచి వెళుతున్న మీరాని చాలా ఆశ్చర్యంగా చూశారు.

మీరా కాఫీ ఇద్దరికీ చెరో గ్లాసుతో పట్టుకొచ్చి ఇచ్చింది.

ప్రకాశంగారు వద్దనకుండా—ప్రసాదంలా అంది పుచ్చుకున్నారు. అసలు ఆయన ఆ గదిలోవున్న అలికిడే లేదు. శాంతమ్మగారు మాత్రం "ఇప్పుడే తీసుకొచ్చేను మీరా?" అంది. "ఫరవాలేదు తీసుకోండి" అంది మీరా.

"మీరు మా ఇంటికి ఎందుకొస్తారమ్మా! తీసుకోండి. మీగురించీ అరుణ గురించీ అమ్మాయి అస్తమానూ చెప్తుంది" అంది కాంతమ్మ. కాంతమ్మకి ఇంకా ఖంగారు తగ్గలేదు.

"ఎందుకు రానూ? మీరు రమ్మంటే వస్తూనే వుంటాను" కాఫీగ్లాసు అందుకుంటూ నవ్వుతూ అంది శాంతమ్మగారు.

"ఎంతమాట!" ఆవిడలా ఎందుకందో అర్థంకాక అంది కాంతమ్మ.

మీరాకి ఆవిడ వూరికే తల్లిని చూడ్డానికి రాలేదనిపించింది.

మీరా కాస్సేపు అక్కడ నిలబడి ఖాళీచేసిన కాఫీ గ్లాసు తీసుకుని ఇవతలకి వచ్చేసింది. మీరా అక్కడున్నంతసేపూ కాంతమ్మ ఆరోగ్యం గురించే మాట్లాడసాగింది శాంతమ్మగారు.

సంభాషణ ఎలా మొదలుపెట్టాలో శాంతమ్మగారికి అర్థం కాలేదు.

కాస్సేపు నిశ్శబ్దంగా వుండిపోయింది.

తర్వాత శాంతమ్మగారు గొంతు సవరించుకుని కాంతమ్మ చెయిమీద చెయి వేస్తూ అంది: "మీరేమీ అనుకోకపోతే మిమ్మల్నోమాట అడగాలని వచ్చేను"

కాంతమ్మకి ఆవిడ మాటలు అర్థం కాలేదు. ఆవిడకేసి అయోమయంగా చూసింది.

"ఒకవిధంగా-మా అన్నయ్య తరఫున మిమ్మల్ని క్షమించమని అడగడానికి వచ్చేను........"

కాంతమ్మ నిలువుగుడ్లేసుకున్నదానిలా చూడసాగింది.

ముందుగదిలో కుర్చీలో కూర్చున్న కాప్రకాశంగారు లేచి నిలబడ్డారు.

మొదట ఎలా మొదలెడితే బాగుంటుంతా అని తికమక పడిన శాంతమ్మగారు ఇప్పుడు ఆలస్యం అమృతం విషం అనుకుంది.

"ప్రకాశం మా అన్నయ్యేనమ్మా! అప్పుడు జరిగిన సంగతులు మీకేమీ తెలియవు. నేను అన్నీ చెప్పడానికే........"

కాంతమ్మ దోసిట్లో ముఖం దాచుకుని ఏడవసాగింది.

"మీరలా బాధపడకూడదు" ఇంకా ఏదో అనబోయింది శాంతమ్మగారు.

కాంతమ్మ ఏడుస్తున్నదల్లా మంచంలో ఓ పక్కకి పడిపోయింది.

శాంతమ్మగారికి భయమేసింది. తల్లి ఏడుపు విని మీరా గబగబా వచ్చింది. ప్రకాశంగారూ ఖంగారుగా వచ్చి, గుమ్మం దగ్గరే ఆగిపోయారు.

o o o o o

పావుగంటకి కాంతమ్మ తేరుకుంది. కాని, లేవలేదు. అలాగే పడుకుంది.

ఆవిడేం అడిగిందో-తల్లి ఎందుకేడ్చిందో మీరాకి అర్థం కాలేదు. మౌనంగా నిలబడిపోయింది.

"మీరా! అమ్మగారికి వేడివేడిగా ఏదేనా తీసుకురా" అంది శాంతమ్మగారు. మీరా లోపలికెళ్ళింది. శాంతమ్మగారు కాంతమ్మ పక్కలో కూర్చుని, "మీరు కొంచెం స్థిమితపడి-మీరు అన్నీ తెలుసుకోకుండా ఆవేశపడొద్దు. మీ ఆవేదనా-మీరు ఎదుర్కొన్న ఇక్కట్లు అంత వూహించలేకపోము. అన్నీ వివరంగా విని-అప్పుడు మీ యిష్టం........"

మీరా కాఫీ తీసుకొచ్చింది. కాంతమ్మ లేవలేదు. తనేం తాగలేనంది. శాంతమ్మగారు వూరుకోలేదు. మీరా చేతిలో గ్లాసు అందుకుంది. "నా చేతో ఇచ్చింది తాగండి ఎంత రుచిగా వుంటుందో!" అంటూ కాంతమ్మని లేపి కూర్చోపెట్టింది. ఇంక తప్పనిసరిగా కాంతమ్మ కాఫీ అందుకుని రెండు గుక్కలు తాగి కూతురు కిచ్చేసింది.

o o o o o

అన్నగార్ని ఇంటికి పంపేసి శాంతమ్మగారు చాలాసేపు వుంది. మొదటినించీ-


"మమ్మీ, ఈ దురద,
మంటను ఎలాగైనా ఆపవూ."
నైసిల్
ఉపయోగించండి
అతి శీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడర్.
Glaxo
Glaxo
nycil
PRICKLY HEAT
POWDER
2 రకాల
డబ్బీలలో
దొరుకుతుంది.
'నీలం' మరియు
'చందనం.'
నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల
బాధ మరిచిపోండి.
ఔషధ యుక్త-నైసిల్
1. అధికమైన చెమటను నిరోధిస్తుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధాన్ని కల్గించే సూక్ష్మ జీవులను నాశనం చేస్తుంది.
4. చర్మమునకు హాయి గొల్పుతుంది.
CASGLN-4-182 TEL

ప్రకాశంగారు పరీక్ష లవగానే కాంతంతో చెప్పి సొంతవూరు కొచ్చిన క్షణంనుంచీ జరిగిం నంతా కాంతమ్మకి చెప్పింది. వాళ్ళకోసం ఎంత వెతికాడో-ఎంతమందిచేత ఎన్ని అవ హేళనలకి గురి అయాడో-ఆ పిల్లలు తల్లిలేక తండ్రి వుండికూడా ఎలా ఆదరణ లేక ఎలా తయారయారో కళ్ళకి కట్టినట్టుగా చెప్పింది.

అన్నీ చెప్పి "అయితే అన్నయ్య రాసిన ఉత్తరం ఒక్కటీ అందలేదా?" అని అడిగింది. కాంతమ్మ అందలేదన్నట్లు తల అడ్డంగా వూపింది.

ఇవతల గదిలో నిశ్చేష్టలా నిలబడిన మీరాకి అన్నీ వినపడుతూనే వున్నాయి. ఆవిడేం రహస్యంగా మాట్లాడటంలేదు.

"ఏమ్మా! ఇప్పుడు చెప్పు! అన్నయ్య నిన్ను మోసం చేశాడంటావా? ఇన్నాళ్ళు నువ్వు ఇన్ని తిప్పలు పడ్డావు. ఎన్నో అవమానాలని సహించి వుంటావు. ఎన్నో అభాండా లని భరించి వుంటావు. కాదనను. సుఖం అందరిదీ ఒకటి కాదు కానీ-కష్టం అందరిదీ ఒకటేనమ్మా! చొరవ తీసుకుని ఇన్ని చెప్పేను-నాకు తోడబుట్టిన అక్కచెల్లెళ్ళు లేరు-మనం కలవడం ఇదే ప్రథమం-అయినా చనువు తీసుకుని సాహసించి అడుగుతున్నాను. జరిగిందంతా పీడకలలా మర్చిపో...."

మీరాకి చాలా ఆవేశం వచ్చింది. ఆవిడని నాలుగు దులిపేయాలని పించింది. 'ఇరవై రెండు సంవత్సరాలు వదిలేసి—ఇప్పుడొస్తే క్షమించేసెయ్యాలి. ఇన్నాళ్ళు బతికినవాళ్ళు ఇప్పుడు వాళ్ళ అండలేకపోతే చచ్చిపోతారు. ఛి, ఛీ!" మీరా ఆవిడ మాటలు వినలేక దొడ్లోకి వెళ్ళిపోయింది.

ఇంకా శాంతమ్మగారు ఓ అర్ధగంటవుంది. తర్వాత "మళ్ళీ సాయంత్రం వస్తాను. అప్పుడు తప్పకుండా నాతో రావాలి" అంది దేనికీ కాంతమ్మ మాట్లాడలేదు. ఆవిడకి కాస్త ఆలోచించు కోవటానికి వ్యవధి ఇవ్వటం మంచిది అనుకుంది శాంతమ్మగారు. అందుకే ఇప్పుడు తనకూడా రమ్మని అడగలేదు.

తర్వాత శాంతమ్మగారు "మీరా" అంటూ మీరా దగ్గరికి వచ్చింది.

వసారా గుమ్మాన్ని ఆనుకుని చలనం లేనట్టుగా నిలబడివుంది మీరా.

"మీరా !" భుజంమీద చెయ్యివేస్తూ ఆప్యాయంగా పిలిచింది.

మీరా బలవంతంగా తల ఎత్తింది. ఆవేశాన్ని—రోషాన్ని అదిమిపెట్టినట్టు బిగించిన ఆ పెదవులు—ఎర్రగా అయిన ఆ ముఖం చెప్తూనే వున్నాయి.

"అంతా విన్నావుగా మీరా ! మళ్ళీ సాయంత్రం వస్తాను. నువ్వు ఒక్కరోజు రాక పోతే నాకు తోచలేదు. ఈ విషయం అరుణకి తెలిస్తే పరుగెత్తుకొస్తుంది" చాలా సంతోషంగా అంటోందావిడ.

మీరా మాట్లాడలేదు.

"వస్తా, మీరా! సాయంత్రం వస్తా" అని అక్కడే తనని వింతగా చూస్తున్న విజయ బుగ్గ పుణికి వెళ్ళిపోయింది.

మీరా మర్యాదకన్నా గుమ్మంవరకూ వెళ్ళలేదు.

మీరా చాలాసేపు అక్కడే—అలాగే నిలబడి పోయింది.

విజయకి ఆకలేసి ఏడుస్తోంటే అప్పుడు బియ్యం కడిగి కుంపటి అంటించి పడేసింది—వాడికి కాసిని పాలు కలిపిచ్చి అక్కడే కూర్చుంది.

ఏ కళనున్నాడో విజయ్ ఏడవకుండా వూరుకున్నాడు లేకపోతే అన్నం వేళకి అమృతం ఇచ్చినా కన్నెత్తి చూడడు. (సశేషం)

చాలీ చాలని సుఖం

అక్కపెద్ది వెంకటేశ్వర శర్మ

"రజనీ...."

గబగబా కోఠీ బస్టాండువైపు నడుస్తూన్న దాన్నల్లా ఎవరో పిలవడంతో ఠక్కున ఆగి వెనక్కి తిరిగాను.

ఆశ్చర్యం!

శేఖర్....! ఆరేళ్ళ తర్వాత యిలా హఠాత్తుగా.... నడిరోడ్డున .... డోర్ తీసి "కమిన్" అన్నాడు.

నిమిషంపాటు నాలో మిడిల్‌క్లాస్ మొరాలిటీ తటపటాయించింది. ఎక్కడమా ....మానడమా....

"ఏమిటి....ఈ ఆరేళ్ళలోనే అంతగుర్తుపట్ట లేనంతగా మారిపోయానేంటి?".... చిత్రంగా భుజాలెగరేశాడు.

అప్పటికే ఓ నలుగురి చూపులు ప్రశ్నార్థకాలుగా చురుక్కున తాకటంతో తప్పని సరిగా ఎక్కి ఒదిగి కూర్చున్నాను.

భుజం చుట్టూ కప్పుకున్న చీరకొంగు వేళ్ళ మధ్య మెత్తగా నలుగుతోంది. ఒళ్ళో హేండ్‌బేగ్ అర్థంకాని భారంలా ఉంది.

"ఎక్కడికి....?"

ఉలిక్కిపడ్డాను....అదేంటి....ఎందుకిలా.. గుటకమింగి యింటి అడ్రసు చెప్పాను.

విశాలమైన రోడ్ మీద అంబాసిడర్ పరుగులు తీస్తోంది. ఎక్కడి శేఖరం....రాజమండ్రిలో డిగ్రీ చదివే కాలంలో ఆయన క్లాస్‌మేట్ శేఖరం....ఇన్నాళ్ళకిలా....అదీ కారులో....!

క్షణంపాటు నాకే తెలీని ఊహా నిట్టూర్పుగా బయట పడింది.

"వెల్....ఆరేళ్ళ తర్వాత కదూ కలుసుకోవటం...." ఎడమ చేత్తో స్టీరింగ్ కంట్రోల్ చేస్తూ కుడి చేత్తో సిగరెట్ స్మోక్ చేస్తున్నాడు. కంటి కొసనించి చూస్తే రూపం స్పష్టంగా కన్పిస్తోంది. అసలే తెలుపు.... బాగా ఒళ్ళొచ్చింది....డబ్బు తెచ్చిన హుందాతనం కారు డ్రైవ్ చేయడంలోనూ పలకరింపులోనూ కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.

"సరిగ్గా నెలయింది....ఇక్కడే కలెక్టరాఫీస్‌లో పోస్టింగ్...." కారు సర్రున మలుపు తిరిగింది. జరుక్కుమన్న ఆ ఊపుకి తూలి పడబోయి విండో పట్టుకుని ఆగాను.

రెండేళ్ళ క్రితం....ఐ.ఏ.యస్....పరీక్షకి నిద్రాహారాలు మానీ చదువుతానన్న శేఖరం....అయిపోయాడా!

రోడ్ గజిబిజిగా వంకర్లు తిరిగి మలక్‌పేట దాటి దిల్‌సుఖ్‌నగర్ వైపు పరుగులు తీస్తోంది.

"ఆ... మీ ఆయన .... అదే మాధవ్ ఎలా ఉన్నాడు?"

"బానే ఉన్నాం...." జవాబు అరిగిపోయిన రికార్డులా సాగదీసినట్టు వచ్చింది.

బి. కాం. చదివే కాలంలో సన్నగా, తెల్లగా, ఎప్పుడూ అదోరకం దురుసుతనంతో కన్పించే శేఖర్ ఇవాళ ఐ. ఏ. యస్సా?

సంశయం, ఆశ్చర్యాల మధ్య క్షణాలు నలుగుతూంటే........

"ఆ రేళ్ళలో ఏమన్నా మార్పువచ్చిందా ....యింకా ఆ కథలు రాసుకుంటూనే ఉన్నావా?........"

పెదవిని పంటికింద బిగపట్టాను. నాకు తెలుసు. నేను నోరుతెరిస్తే యిద్దరిమధ్యా ఓ దుమారం లేవాల్సిందే.

"వాడి పేరు కనబడని పత్రిక ఉండడం లేదు....అందుకని అడిగాను"— ఆ వ్యంగ్యానికి బాధా, ఆ నిజానికి రవంత గర్వమూ కలిగాయి.

"ఇన్‌స్టింక్ట్స్ మార్చుకోవాలన్నా మారవుగా........"

"అఫ్‌కోర్స్ .... కానీ మనిషి తనను తాను కంట్రోల్ చేసుకోవాలి—లేకపోతే పెరుగుదలే ఉండదు."

'పెరుగుదల' అన్నమాటకి నాలో చెప్ప లేనంత ఆ వేశం వెల్లువలా పొంగబో యింది. అతి కష్టంమీద నిగ్రహించుకు న్నాను. మొదటినుంచీ యిదే ధోరణి. ఎదుటి మనిషిని హర్ట్ చేసి ఆనందించే శాడిస్ట్ లక్షణం!

మరో మూడు నిముషాలు నిశ్శబ్దంలో కరిగి పోయాయి.

"క్రిందటేడు పెళ్ళి చేసుకున్నాను...."

క్షణంపాటు తెల్లబోయి అంతలోకే నవ్వుకున్నాను-"పిలవ లేదేం" అని అడుగుదామని వచ్చిన నా ఊహకి! డెఫినెట్లీ తన మ్యారేజ్‌కి ఎవర్నీ పిలవడు. నాకు తెలుసు. బట్ .... ఒకనాడు ఎంతో క్లోజ్ ఫ్రెండ్ .... ఆయన్ని కూడా యిన్వయిట్ చేయలేదు.... కనీసం కర్టసీ కోసం యింటి మేషన్ అయినా........

"చెప్పకుండా చేసుకున్నాననా....అఫ్ కోర్స్.... జస్ట్.... కుదర్లేదంతే...." ఎంత సింపుల్‌గా ఎస్కేప్ అవుతున్నాడు!

కారు కాలనీ రోడ్ మీదికొచ్చింది. నూరంగా మలుపు తిరిగాక కుడివైపుగా ఉన్న తెల్లరంగు డాబా యింటిని చూపించాను.

బద్ధకంగా మూలుగుతూన్న రాజకుమారిలా కారు ఆగింది. వాకిట్లో—ఆయన అప్పటికే వచ్చేశారేమో .... మల్లెచెట్టు పక్కన వాలు కుర్చీలో పేపర్ చదువుతున్నవారల్లా కారు చప్పుడుకు తలతిప్పి గభాల్న లేచి 'ఒరే శేఖరం' అంటూవచ్చి, అమాంతం కావలించేసుకున్నంత పనిచేసి— "నీ కెక్కడ దొరికాడే మావాడు".... అంటూనే 'రారా' అని కుర్చీ చూపించి తనూ పక్కన కుర్చీలో కూర్చున్నారు.

"కోఠీనించి వస్తూంటే కన్పించిందిరా నీ శ్రీమతి....బహుకాలదర్శనం కదా అని యిలా...."

"అబ్బ....యిన్నాళ్ళకి గుర్తు కొచ్చా నన్నమాట...." నిష్టూరంగా అన్నారు.

నేను చాలా బిజీ....యూనో.... అస్సలు తీరికే లేదు...." ఆయనేదో అనబోతూండగానే—" పెళ్ళాడేసేరట క్రిందటేడే-మీ ఫ్రెండు—" అనేసి లోపలికెళ్ళాను.

"నిజం !" నమ్మలేనట్టు ఆయన గొంతు షాక్ కొట్టి నట్టు !!

o o o

కాలాన్ని ఆరేళ్ళు వెనక్కి పట్టిలాగితే— —జీవితం సరిగ్గా అక్కడే మొదలయిందన్పిస్తుంది. అప్పట్లో నేనూ, సుధాకరం, శేఖరం....అంతా బీ.కాం. చదివే రోజులు. రాజమండ్రి విమెన్స్ కాలేజీలో నేనూ, గవర్నమెంట్ కాలేజీలో వాళ్ళూ.... ఇద్దరూ కొవ్వూరునించి రోజు ట్రైన్‌లో వచ్చేవాళ్ళు.

ఓరోజు ఎంతో యాక్సిడెంటల్‌గా ధవళేశ్వరం ఆనకట్ట నిర్మాణానికి పునాదులు ప్రారంభమైన గోదావరి ఒడున భలే చిత్రంగా మా పరిచయం జరిగింది.

ఆ ఆదివారం పూట నేనూ, నా ఫ్రెండ్స్ కల్యాణి, జ్యోతి—ముగ్గురం కలిసి ధవళేశ్వరం పిక్నిక్ వెళ్ళాము.





మూడో నెంబరు బస్సెక్కి ధవళేశ్వరం స్టేజిలో దిగేసరికి మధ్యాహ్నమయిపోయింది. ఎండ విపరీతంగా వుంది.

ఎదురుగా రోడ్ పక్కన చిన్న హోటల్ పేరున్న పాక ఒకటుంది.

"ఓసేవ్....నీకోసం ఈ మండుటెండలో వచ్చాం....మరి....కాసిని కాఫీనీళ్ళేమన్నా పోయిస్తేగానీ అంగుళం కూడా కదలం...." ఓ చెట్టుకింద బైఠాయించేశారిద్దరూ. సర్లెమ్మని తల తిప్పి పాక వైపు కదిలాను.

ముగ్గురం కాలేజీ అమ్మాయిలం రంగు రంగుల చీరల్లో కన్పించే సరికి గబగబా బల్ల తుడిచి "పంకావాలమ్మా" అన్నాడు హోటల్ వాడు.

"మూడు స్ట్రాంగ్ కాఫీ...." అంటూ ఓ మూలగా కూచున్న యిద్దరు కుర్రాళ్ళని చూసి సౌండ్ తగ్గించాను.

"బుట్టబొమ్మల్లా ఉన్నారు కదరా....". తెల్లగా, సన్నగా ఉన్న ఒకతను అంటున్నాడు. పక్కనే కాస్త నల్లగా, పొడుగ్గా ఉన్న మరో కుర్రాడు ఏదో చెప్పి వారిస్తున్నాడు కాబోలు....నాకు ఒళ్ళు మండిపోయింది.

"గుంటనక్కల్లా ఉన్నారు కదే...." అన్నాను కసిగా.

కళ్యాణి. జ్యోతి–యిద్దరూ ఫక్కుమన్నారు.

కాఫీగ్లాసుల్తో కుర్రాడు వస్తూంటే చేయి అడుగా పెట్టి "గురూ....ముందు ముందు తెమ్మన్నది మేం...." అన్నాడు ఆ పోకిరి గ్లాసులు లాక్కుంటూ.

నాకీసారి నిజంగా తిక్క రేగిపోయింది.

"నాన్సెన్స్.... ఓయ్ హోటలాయనా ....ముందు మాకిస్తే తాగుతాం.... లేకపోతే పోతాం...." అన్నా లేచి నిలబడి. నాకు వత్తాసుగా మా యిద్దరూ లేచారు.

"పాపం ఆడపిల్లలు—జస్ట్....దానకర్ణుడిలా కాఫీగ్లాసు వని పిల్లాడిచేతిలో పెట్టాడు. వాడేమో "తీసుకోండమ్మా" అని టేబుల్ మీద పెట్టీ పెట్టగానే తీసి కింద పారబోసి 'డామిట్' అని కసిగా లేచి విసురుగా బయటకు వచ్చేశాం.

"అమ్మా...." హోటల్ వాడేదో అనబోతున్నా విన్పించుకోలేదు.

"ఛ .... ఎంత సిల్లీగా బిహేవ్ చేస్తావురా శేఖరం...." బయట కొచ్చాక మట్టిగోడ కిటికీలోంచి రెండో అతని గొంతు మంద్రస్థాయిలో విన్పిస్తోంది.

—అలా చిరాగ్గా నడుస్తూ కాలవదాటి చాలా చాలా దూరం వచ్చేశాం. ఫిబ్రవరి మొదలైన రోజులేమో....నది అప్పుడేకొద్ది కొద్దిగా యింకిపోతోంది.

ఎక్కడినించో కుప్పలుగా పారేసినట్టున్న బండరాళ్ళ మీంచి బేలెన్స్ చేస్తూ నడుస్తూ వెళ్ళి ఓ చోట నీళ్ళ ఒడున ఇసుకలో కూలబడ్డాము.

"అబ్బ....రజనీ....చూడవే....సీలానే... వెన్నెల.... ఎంత బావుందో.... మరికాస్త దూరం నడుద్దామా...."జ్యోతి వెక్కిరింపు.


"హీట్ మీదుందసలే. నిన్నూ నన్నూ యీగోదాట్లో ముంచేసినా ముంచేయగలదు" కల్యాణి హేండ్ బేగ్ పక్కన పడేసి "హమ్మయ్య.... తల్లీ....నావరాల రజనీ కుమారీ....ఈ వెన్నెల్లో ఫోటోలు కూడా తీసుకుందామని కెమెరాకూడా తెచ్చావు కదూ....అబ్బ....ఎంత బాగుంటాయో కదూ త్వరగా తీసేయ్యవే...."అంది.

"అవునవును....వీటినే పెళ్ళి చూపులకి పంపిస్తే పూర్ ఫెలోస్ ఫెయింటైపోతారు" జ్యోతి ఫక్కుమంది.

నాకసలే తిక్కగా ఉందేమో కాసిని నీళ్ళుతీసి యిద్దరి ముఖానా కొట్టి "ఇలా గోల చేస్తేయిప్పుడే వెళ్ళిపోదాం...."అలక నటించాను.

"ఓకే....నీయిష్టం....నోరెత్తం....సరా" ఇద్దరూ మూగనోము పట్టారు.

మెత్తని పచ్చ తివాసీ పరచినట్టు ఇనుక మేటలు....దూరంగా ఏదో రాతి కట్టడం.... ఎదురుగా ఆవలివైపు ఒంటికాలిమీద నిలబడ్డ ఓ కొంగ....నీళ్ళమీంచి వస్తూన్న తేమ



గాలిలో ఓ థ్రిల్....

"ఎంత బాగుందో కదూ...."

"ఓ....ఫైన్....నీ హనీమూన్ యిక్కడే" ....కల్యాణి నాలికబయట పెట్టి వెక్కిరించింది నామాటకి.

"వై నాట్....అలా గోదారి బ్రిడ్జి మీంచి నడిచి ఈ నీటి ఒడున పారిపోయే చేప పిల్లల్ని చూస్తూ ఆడుకుంటూంటే....ఈ థ్రిల్....ఇంత నేచురల్ బ్యూటీ ఎక్కడ దొరుకుతుందే...."

"అబ్బో....ఊహలు చాలానే ఉన్నాయే ....ఇంతకీ హీరో ఎవడే"

దాని అల్లరికి క్షణంపాటు సిగ్గుతో తలొంచుకున్నాను.

ఇద్దరూ బేగ్స్‌లోంచి బిస్కెట్ల పొట్లాలు తెరిచారు.

కబుర్ల మధ్య కాలం మెల్లిగా నడుస్తోంది....

ఉన్నట్టుండి "ఓసి హీరోయినూ....అడుగోనే యిందాకటి విలన్" జ్యోతి భుజం తట్టేసరికి ఊహల్లోంచి తేరుకుని అటు చూశా. మాకు ఓ రెండొందల గజాల దిగువ వాలు వైపు వాళ్ళిద్దరూ!

"ఈ గ్రహాలు ఇవాళ్టికి వదిలేలా లేరు" కచ్చగా అన్నాను. "అవునే....రాహుకేతువులందామా...." కల్యాణి వంతపాడేలోగానే "ఆగండి....ఓ గమ్మత్తు చేస్తాను...." అని ఓ పేపర్‌ని చదరంగా చించి ఓ పడవ చేసి బాల్ పెన్ తీసి "ఇడియట్స్" అని రాసి నీళ్ళలో వదిలింది.

ప్రవాహం వాలులో వయ్యారంగా కదుల్తూ మహారాణిలా మా కామెంట్‌ని మోసుకెళ్తోంది పడవ.

మా యిద్దరికీ నవ్వొచ్చి ఫక్కుమన్నాం.

—సరిగ్గా ఊహించినట్టుగానే మేం చేస్తూన్నది చూస్తూన్న ఆ శేఖరం అన్న కుర్రాడు అది దగ్గరగా రాంగానే నీళ్ళల్లోంచి తీసి చదివి కోపంగా చించేసి ఫ్రెండ్ చేతిలో పెట్టాడు.

ఆ సీన్ చూసి పగలబడి నవ్వొచ్చింది. "హే" అంటూ మరింతగా గోలపెట్టాం. హుషారు ఆకాశమంతెత్తు ఎగిసి పోతోంది.

దూరంగా పనుల్లో వున్న కూలీలు ఒక్కరొక్కరే వెళ్ళటం మొదలు పెట్టారు-థో౨

నాల వేళ కాబోలు.

వాళ్ళిద్దరూ లేచి మెల్లిగా యిటే వస్తున్నారు.

అల్లరికేం చేశాంగానీ వాళ్ళతో ముఖాముఖీ....బాప్ రే....భయంతో ఒళ్ళు ఝల్లు మంది.

కల్యాణికి ఇట్లాంటి పోట్లాటల్లో ధైర్యం జాస్తి. ఓసారి ఎవడో రోడ్ మీద ఏదో వాగితే ఎడమకాలి చెప్పుతో సత్కరించేసింది.

"ఒసే...." నేను భయంగా లేవబోతే....

"పటప్....ఇలా భయపడ్తేనే వాళ్ళు తిక్క వేషా లేస్తారు.నువు చూస్తూఉండు...." అంటూ కొంగు నడుముకు బిగించిది.

శేఖరం అనే అతను దూరంగా వెళ్ళిపోయాడు. రెండో అతను మెల్లిగా దగ్గరగా వచ్చి ఆ చిరిగిన తడి ముద్దని నా చేతిలో పెట్టాడు.

ముగ్గురం అనుకోని యీ హఠాత్ పరిణామానికి తెల్ల బోయాం.

"చూడండీ....ఓ మనిషిని ఇడియట్ అనేముందు ఆ మనిషిని గురించి పూర్తిగా తెలుసుకోవడం మంచిది. టీజింగ్ కి ఉడుక్కోవడం....హ్యూమర్ ని భరించలేక పోవడం....విచారించాల్సిన విషయాలు....ఓ కే ....మా ఫ్రెండ్ తరఫున నేను అపాలజీ చెపు తున్నాను...."

మేం తేరుకునేసరికి అతను దూరంగా కదిలి వెళ్ళి పోతున్నాడు. చాలాసేపు ఆ మాటలు చెవుల్లో గింగురు మన్నాయి.

—ఆ తర్వాత అతన్ని చాలాసార్లు ఇంటర్ కాలేజియట్ వక్తృత్వ పోటీల్లో చూశాను. ఓసారి నాటక పరిషత్ పోటీల్లో అతను రాసి, హీరోగా వేసిన నాటకానికి బెస్ట్ స్క్రిప్ట్ అవార్డ్ వచ్చింది. అందులో డైలాగ్స్ వింటూ ఎంతగానో యిమ్మర్స్ అయిపోయానెందుకో.

మేం ముగ్గురం ఎప్పుడూ ఎలాకలిసి తిరిగే వాళ్ళమో, ఏ సినిమా దగ్గిర చూసినా, బస్టాండ్ దగ్గర కలిసినా, వాళ్ళిద్దరూ జంటకవుల్లా కన్పించేవాళ్ళు.

ఓ రోజు సాయంత్రం కల్యాణీ వాళ్ళింటి నించి వస్తూంటే రిజా టైరు పంక్చరయింది. తిట్టుకుంటూ దిగి పక్కనే వెళుతున్న ఒక తన్ని రాసుకున్నంత దూరంలో ఆగాను. చూస్తే—

అతను!

పెదాలమీద పలకరింపుగా సన్నని చిరునవ్వు....

అప్రయత్నంగా అతనితో పాటు నడుస్తున్నానని పదడుగులు వేసేదాకా తోచలేదు. తెలిశాక ఎలావిడిగా వెళ్ళాలో అసలే అర్థంకాలేదు.

"ఇంటికా...."

తలూపాను....ఎందుకో అతను మాట్లాడుతూంటే చాలా లైవ్లీగా అన్పించ సాగింది.

"మీ నాటకం బాగుంది...." చీర కొంగుని వేలికి చుట్టేస్తూంటే అనుకోకుండానే అనేశాను. నిశ్శబ్దం గట్లు తెగింది—

"ఎప్పుడు చూశారు...."

"పరిషత్ పోటీల్లో...."

"మీరు నాటకాలు చూస్తారా"

"ఏం మనిషిని కానా...."


అతను సన్నగా నవ్వాడు....చనువు బిడియపు కర్టెన్ ని కొద్ది కొద్దిగా తొలగిస్తోంది....మాటలు గొలుసులా అల్లుకుంటూంటే!

మాటల్లోనే ఇద్దరం గోదావరి స్టేషన్ బ్రిడ్జి దగ్గరకొచ్చాం. నాకు క్షణంపాటు కంగారన్పించింది....ఇలా ఎవతో ముక్కు ముఖం తెలియని వీడితో నడవడం ఎవరన్నా చూసి ఎవరంటే ఏమని చెప్పడం?....

అతను గ్రహించినట్లు "ఇంతదూరం వచ్చాక ఆడపిల్లనని గుర్తొచ్చిందా?" అన్నాడు.

దారికి పోయేసరికి తలొంచుకుని 'వస్తాను' అన్నాను.

"ఎప్పుడు....?"



తలెత్తే సరికి అతని పెదవులమీద కదిలీ కదలని నవ్వు.

జడ విసురుగా వెనక్కి వేసుకుని పుస్తకాల్ని గుండెకు హత్తుకుని గబగబా దూరంగా వచ్చేశాను.

....అప్సరా హోటల్ దాటుతూ ఎందుకో ఉండబట్టలేక వెనక్కి తిరిగి చూస్తే....బ్రిడ్జి మొదట్లో తెల్లని బట్టల్లో చేతులు కట్టుకుని....యిటే చూస్తూ.... అతను!

నా హృదయ స్పందన తొలిసారి చిత్రంగా ధ్వనించింది నాకే!!

—ఆతర్వాత ఏదో సినిమాలో కలిశాడు. నేనూ కల్యాణి, జ్యోతి ఉన్నామా రోజు. తనొక్కడే వచ్చాడు!.... ఆరోజు కొద్దిగా సరదాగా మాట్లాడ గలిగాననిపించింది. ఇంట్రవెల్‌లో అతనే కాఫీలు యిప్పించాడు. అతని పేరు అతని నోటే విన్న అనుభవం....సుధాకర్!

ఎందుకో ఆరాత్రి చెప్పలేని ఆనంద మనిపించింది.

ఏదో తెలీని ఉద్విగ్నత మనశ్శరీరాలను కుదిపేసింది.

పైనలియర్ కొచ్చేసరికి అతనితో చనువు ఫ్రెండ్షిప్ పరిధిని దాటేసింది. తీరిక దొరికితే గోదావరి బ్రిడ్జిమీదో ధవళేశ్వరం గట్టుమీదో....ఎన్ని థ్రిల్స్....ఇంట్లో అమ్మ కోప్పడుతుంది తెలిస్తే? అయినా ఏదో శక్తి నన్ను డ్రైవ్ చేసి ముందుకు నడిపించేది. అనుభూతిగా మారుతున్న ఒక్కో తీయని అనుభవం-అతి చిన్నదే అయినా మధురంగా అనిపించేది.

చూస్తూండగానే పైనల్ పరీక్షలు వచ్చేశాయి.

అప్పటికే ఆయన ఫ్రెండ్ శేఖరంతో కూడా బాగా పరిచయం ఏర్పడింది. ఆయనకీ శేఖర్‌కీ చాలా తేడా ఉంది. మనిషి ఉన్నదాంట్లో సుఖపడాలని ఆయన వాదన. మనిషికి డబ్బు తర్వాతే సెంటిమెంట్స్ అనేవాడు శేఖర్....

శేఖరమంటే కల్యాణికీ జ్యోతికీ ఒళ్ళు మంట. అతనొచ్చినప్పుడు పెదవి మెదిపే వాళ్ళు కాదు-అనలొచ్చేవాళ్ళు కాదు.

పైనల్ పరీక్షలకి చాలాచాలా కష్ట

వేద్దాం, ఎలాగైనా చదివేసి జాబ్స్ చేసేయాలని మా ముగ్గురికీనూ!

"జాబ్సెందుకు ఆడపిల్లలకి-మగాడి జీతం చాలకపోతే తప్ప ఆడపిల్లకి ఉద్యోగం పీర్ వేస్ట్-" ఇలా వాదించేవాడు శేఖర్. ఆ మాటల్తో రాను రానూ నాకే తెలికుండా అతనంటే ఓవిధమైన అయిష్టత పెరిగిపోయేది.

పరీక్షలయాక ఓ రోజు—

ముగ్గురం 'పంచవటి'లో ఫేమిలీ రూంలో కూర్చున్నాం. ఎదురుగా వాళ్ళిద్దరూ!

"చూస్తుండగానే ఫస్టాదినన్నర నిముషంలా గడిచిపోయింది...." సుధా మాట పూర్తి కాకముందే-"నథింగ్. కాలం అలా వెళుతూనే ఉంటుంది. ఒక్కో స్టేజి దాటాక మనం గుర్తిస్తాం. దట్స్ కామన్—" అన్నాడు.

ఎందుకో శేఖర్ మాటల్తో అందరి మధ్యా నిశ్శబ్దం భరించలేనంతగా పేరుకుపోయింది.

మూగజీవాల్లా ఆఖరిసారి అలా వీడ్కోలు చెప్పుకున్నాక—

అందరం పాసయ్యాం... ఆయనకి సెకండ్ క్లాస్....శేఖర్ ఫస్ట్ క్లాస్....!

ఉద్యోగ ప్రయత్నంమీద ఆయన హైదరాబాద్ వెళ్ళిపోయారు. ఇద్దరి మధ్యా పూలజల్లులా ఉత్తరాలు....ప్రతి ఊహకీ సరిగమ....ప్రతి పలుకూ ఓ గలగల.. ఎంత లక్కో....సరిగ్గా ఆర్నెల్లలో అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో ఆయనకి జాబ్ వచ్చింది! ఆ తర్వాత నెల్లాళ్ళకే నాకూ టెలిఫోన్స్‌లో ఆపరేటర్‌గా సెలక్షన్ వచ్చింది.

నాకు ఆనందం పట్టశక్యం కాలేదు. నాకు జాబ్ వచ్చినట్టు రాయగానే ఆయన రెండ్రోజుల్లో వచ్చేశారు. వస్తూ రమ్మని శేఖరానికి టెలిగ్రాం యిచ్చారట. వైజాగ్ యూనివర్సిటీలో యం.కాం. చదువుతున్న శేఖరమూ ఆయన వచ్చేసరికి దిగేశాడు.

ఆ సాయంత్రం—

అదే ధవళేశ్వరం....గోదావరి ఒడున—

—ఇద్దరం కూర్చున్నాం పక్కపక్కనే. ఎదురుగా శేఖరం....చిన్ని చిన్ని గులకరాళ్ళని—దూరంగా నీళ్ళలోకి విసిరేసి అలల్ని సృష్టిస్తూ....

ముగ్గురిమధ్యా క్షణాలు నిశ్శబ్దంగా దొర్లి పోతూంటే....

నీళ్ళ కదలిక వింతగా ధ్వని....చల్లగాలిని ఒంటిని నిమిరే వింతైన గగుర్పు.... నీళ్ళల్లో చేపపిల్లల సజీవమైన కదలిక.... వాతావరణం మొత్తంలోనే ఓ నిసర్గ సౌందర్యం....కడలిఅంచులో గోదారి "కలిసే దెక్కడ?—

నా ఊహాల అలన్ని చెరిపేస్తూ శేఖర్ గొంతు ఖంగు మంది—

—"నేనెందుకో మీరు తొందర పడుతున్నారనుకుంటాను—"

మా మేరేజ్ సంగతి చెప్పగానే చాలాసేపు మాట్లాడకుండా ఉండి అతనన్న మొదటి మాట అది! ఆక్షణాన అతనికి శాడిస్ట్ లక్షణాలుబోలెడున్నాయనిస్థిరంగా అన్పించింది.

"ఎందుకని?" సుధా సూటిగా చూస్తూ అడిగాడు.

"యూ ఆర్ ట్వంటి త్రీ....షి ఈక్ ట్వంటీ....ఈ ఏజ్‌లో మారేజ్ ఏమిటి?.... కనీసం యింకో ఐదేళ్ళు...."


"కానీ తనికి మేచ్ సెటిల్ చేస్తున్నారు"

"ఆగమని చెప్పు....ఇప్పుడే మేరేజ్ అయితే మరో నాలుగేళ్ళ కల్లా పిల్లలూ ....సంసారం....ట్రాప్....లైఫ్‌లో ఎదుగుదల ఉండదు...."

"కానీ పరిస్థితి...."

"అఫ్‌కోర్స్....ఇంటర్ కేస్ట్ అని మీకు పెద్దవాళ్ళు 'హో' అనేదాకా గుర్తుకు రాలేదంటే యూ ఆర్ ఇన్ యిల్యూజన్ ....ఆర్....సే....డమ్‌ప్‌డ్ ఇన్ ది స్లవ్ ఆఫ్ లవ్....మీ పేరెంట్స్ స్ట్రాంచ్ ఎగనెస్ట్....మరి మీరు ఎలాటి స్టెప్స్ తీసుకోదల్చు కున్నారు?"

త్యాగో.



—క్లోజ్ ఫ్రెండ్ గదా అని ఆయన పిలిచి సలహా అడిగినందుకు. అది ఈ సమస్య అతనిముందు పెట్టినందుకు నాకు ఆయన మీద నిజంగా మండి పోయింది.

"వియ్ హేవ్ డిసైడెడ్...."

నామాటకి నవ్వి చేతిలో రాతిని దూరంగా విసిరేసి "ఇట్స్‌యువర్ ఓన్ రిస్క్...." అన్నాడు.

మరో అల కదిలి క్షణాల్లో సర్దుకుంది.

—ఆతర్వాత గోదారి బ్రిడ్జిమీద చేతిలో చెయివేసుకుని మర్నాడు నడుస్తూ—

"శేఖర్ మాటలకు నువ్వేమనుకున్నావు నిన్న ?...."

ఆయన ఎప్పుడు ఆ టాపిక్ కదిలిస్తారా అని ఎదురు చూస్తూ కుత కుత లాడి పోతున్న నేను దులిపేశాను.

"అసలా మనిషికి మనమంటే, మన క్లోజ్‌నెస్ అంటే జలసీ....ఐథింక్ హి ఈజ్ టూ జలస్ ఆఫ్...."

—సుధా చిన్నగా చేత్తో నా నోటి మీద చిన్నదెబ్బకొట్టి "ఓ. కే.—లీవిటాఫ్..." అన్నారు.

అపాయింట్‌మెంట్ వచ్చాక నేనూ హైదరాబాద్ వచ్చేశాను. ఇద్దరం జాబ్స్ చేస్తూ ఓ నెల్లాళ్ళు ఒంటరిగా తరచూ కలుసుకోవడంతో మనసు పెళ్ళివైపు పరుగులు తీసేది-నాకా నాన్న లేరు. అమ్మ నాతోనే వచ్చేసింది. ఆవిడ భయం ఆవిడది. ఆ మూడుముళ్ళూ పడితే తనకి నిశ్చింత.... రోజూ పోరు పెట్టేది.

వాళ్ళ వాళ్ళు ససేమిరా ఒప్పుకోలేదు. ఆయన నాన్నగారొచ్చి నోటికొచ్చినట్టు తిట్టి, నన్నూ తూలనాడి భుజంమీది బట్ట దులిపేసి 'ఎవరికెవరూ కారు' అన్నట్టు వెళ్ళిపోయారు.

-సరిగ్గా వారం తర్వాత-ఆఫీస్ ఫ్రెండ్స్ సమక్షంలో మేం రిజిష్టరు మారేజ్ చేసుకున్నాం. పెళ్ళయ్యాక శేఖరం ఓ లిబర్టీ స్టాట్యూని ప్రెజెంట్‌గా యిచ్చి "యిక్కడితో జీవితం ఆగిపోకుండా ప్రొసీడవండి" అన్నాడు.

శుభమా అని పెళ్ళాడేవేళా అదే పెడసరం....చాన్నాళ్ళనించి అణిగి ఉన్న కోపమంతా ఒక్కసారిగా బయటపడింది. నాలుగూ దులిపేశాను.

ఆ తర్వాత శేఖరం మాయింటి గడప

తొక్కలేదు. యమ్. కాం. డిస్టింక్షన్ వచ్చి నప్పుడు లెటర్రాశాను. అంతే-ఆయన ఓ పడాదిలో కథారచయితగా కొద్దో గొప్పో పేరు తెచ్చుకున్నారు. ఆయన్ని దెప్పుతూ- "పొద్దుకులూ కథలూ, యక్టీసీ జాబూ.... ఎదుగుదల ఎప్పుడు?....కథలు పసితనం లక్షణాలు...."-ఇలా సాగేవి శేఖర్ ఉత్తరాలు.

బేబీ పుట్టాక ఆయన నవలకి ఏదో పోటీలో ఫస్ట్ ప్రైజు వచ్చింది. ఊరంతా అభినందిస్తే "నవలల పిచ్చిలో పడి డిపార్ట్మెంట్ పరీక్షలకు కూర్చోడం మర్చిపోకు-" ఒకే ఒక వాక్యం రాశాడు శేఖర్!

మొట్టమొదటిసారి ఆయన బాధపడ్డారు. చాలా కోపం కూడా వచ్చినట్టుంది. ఆ లెటర్ కి-ఆ విసురుకి జవాబివ్వలేదు-ఉత్తరాల అధ్యాయం అలా ఆగిపోయాక....

....రెండేళ్ళ తర్వాత ఏదో బేంక్ లో ప్రొబేషనరీ ఆఫీసర్ నయాననీ, కలకత్తాలో ఉన్నాననీ ఐ. ఏ. యస్. కి ప్రిపేరవుతున్నాననీ రాశాడు.

-ఇన్నాళ్ళ తర్వాత మళ్ళీ యిలా కలెక్టరై....శేఖరం వస్తాడని కల్లోకూడా అనుకోలేదు!

o o o

భోజనాలయ్యాక అరుబయట మంచాలు వేశాను. శేఖరం మంచంమీద నడుము వాలిస్తే ఎదురుగా వాలుకుర్చీలో ఆయన కూర్చుని కబుర్లు చెబుతున్నారు.

పిల్లలు లోపల నిద్దరోతున్నారు. మెల్లిగా మొన్న కామేశ్వరి దగ్గరనించి తెచ్చిన టేప్ రికార్డర్ ని స్టూల్ మీద పెట్టి "శంకరాభరణం" పాటల్ని వింటున్నాను.

"ఏం బాగుందని ఆ సినిమాని ఊరంతా పడీపడీ చూస్తున్నారు?"-ఉన్నట్టుండి వచ్చిన శేఖరం ప్రశ్నకి నేనేకాదు, ఆయనా తెల్లబోయారు.

"ఏం నీకు నచ్చలేదా?"

"అఫ్ కోర్స్....అంత గొప్పతనం ఏముందని....జస్ట్ నార్మల్...." నాకు తిక్కరేగిపోయింది.

"ఆర్ట్ ని ఎంజాయ్ చేయడం కూడా అదృష్టమే" అన్నాను. "వెల్....ఓ మూవీనే ఆర్టయిపోదు....అసలు లైఫ్ లో డెవలప్మెంట్ కి ఈ సోకాల్డ్ ఆర్టే అవరోధం....ఫీలవడమనేది....జస్ట్ వీక్ నెస్....మనిషి ఊహించే జంతువు-అనే రూల్ ని రూలవుట్ చేయాలి...."

"సామజ వరగమనా...." జానకి గొంతు సన్నగా తీయగా ధ్వనిస్తోంది. ఠక్కున కట్టేశాను.

ముగ్గురిమధ్యా భయంకరమైన నిశ్శబ్దం తాండవిస్తోంది.


"ఓ బ్యూటిఫుల్ గర్ల్ బ్రెస్ట్ ని చూసి బ్యూటీ అనకుండా జస్ట్....ఇట్స్ ఎ వెల్ డెవలప్డ్ పిట్యూటరీ గ్లాండ్....అనుకోవడం మెకానికల్....మొనాటనీ...." మౌనంగా ఉన్న ఆయన మొదటి మాటకి ఉలిక్కిపడ్డాను.

శేఖరం లేచి కూచుని టవల్ భుజం చుట్టూ కప్పుకున్నాడు.

నా కళ్ళు రెపరెపలాడినయ్. మళ్ళీ కోల్డ్ వార్ మొదలవబోతోంది. "బ్యూటీ అనే ఫీలింగ్ ని ఎంజాయ్ చేయడం అనే ఇల్యూజన్ లో మనుషులు ప్రొడక్టివ్ థింకింగ్ ని మర్చిపోతున్నారు. ఫారినర్స్ ని చూడు....ఎంత ప్రాక్టికల్ గా ఉంటారో.."

"ప్రాక్టికాలిటీ....మానెటరీ డెవలప్మెంట్....యివి ఇన్స్టింక్ట్స్ ని డామినేట్ చేయలేవు శేఖరం...."

"చేయాలి. లేకపోతే నో ప్రోగ్రెస్.... కోపం తెచ్చుకోకపోతే ఆలోచించు. ఈ ఆరేళ్ళలోనూ ఆరొందల జీతగాడిలానే ఉన్నావు. పైగా నలుగురు పిల్లలా....? ఇద్దరాడపిల్లల్తో ఫుల్ స్టాప్ పెట్టలేవూ... మగపిల్లాడు కావాలి....జస్ట్ సెంటిమెంటల్ ....చివరికేమైంది....ట్విన్స్ పుట్టారు. నీ జీతం, రజనీ జీతం కలిస్తే పన్నెండొందలు. ఈ ఇంటి అద్దె రెండొందలు...ఈ మధ్య కోవాపరేటివ్ సొసైటీ లోన్ తో ఫ్లాట్



కోన్నానన్నావు. ఎంత కట్ అవుతోంది.... మీ అమ్మా, నాన్నా, చెల్లాయిలిద్దరూ, తమ్ముడూ....వీళ్ళంతా యివాళ యింట్లో లేరు కాబట్టి ఇల్లు కాస్త ప్రశాంతంగా ఉంది. నువ్వు వింటూ ఎంజాయ్ చేస్తూన్న పాటల రికార్డర్ మీది కాదు. ఆరేళ్ళలో కనీసం డిపార్ట్‌మెంట్ పార్ట్ వన్ పరీక్ష అయినా నువు పాస్ కాలేదు. కథల్రాస్తే వచ్చే యాభయ్యా నీ సిగరెట్ ఖర్చుకి చాలవు. రాసినంతకాలమే రచయిత. ఆ తర్వాత పేరేం మోగుతుంది? మనిషికి చప్పట్లు కూడు పెట్టవు. చెప్పు ..నీకూ నాకూ 'రాం రాం' అన్న మీనాన్న కులం కాని పిల్లని చేసుకున్నావని అంతెత్తెగిరిన నాన్న రిటైర్ అయాక ఎందుకు నీ గడప తొక్కాడు... జస్ట్ డబ్బు... మనీ.. ఆలోచించు....నేను సరిగ్గా ఆరేళ్ళ క్రితం చెప్పాను-తొందర పడుతున్నావని....ఏం మిగిలింది... ఏం మిగుల్చుకోగలిగావు? వాట్ ది హెల్ యూ హేవ్ ఎచీవ్డ్ సో ఫార్?"

—ఆయన ముఖం ఆ చీకట్లో ఎంతగా కందిపోయి ఉంటుందో నేనూహించ గల్ను....ఛీ....యింత బ్లంట్‌గా....తన పోజిషన్ బాగుందని....గిరుక్కున లోపలి కొచ్చేసి పడుకున్నాను.

సినిమాకెళ్ళిన మామయ్యా పిల్లలూ వచ్చేసరికి మళ్ళీ ఆలోచించే తీరికే లేక పోయింది.

మామగారి రికమెండేషన్‌తో సాధించిన కలెక్టరీ....వంటాణ్ణి పక్క వేసుకుని పడుకని కసితీరా తిట్టుకున్నాను.

మర్నాడు శేఖరం వెళ్ళిపోయాడు. భార్య కలకత్తాలోనే ఉందట. ఆవిడ వచ్చాక మళ్ళీ వస్తానన్నాడు-

"ఎంత డబ్బుమనిషైయి పోయావు?" ఆఫీసుకి బయల్దేరుతూ కోపంగా అన్నాను.

ఎప్పటిలానే చిన్నగా నవ్వేసి "వాడు ఐ. ఏ. యస్. సాధించగలడని నాకు తెలుసు కానీ తృప్తిని ఎప్పుడు సాధిస్తాడో...." స్వగతంగా అనుకుని సైకిలెక్కారు.

నెలాఖరు వారం—

మధ్యాహ్నం బస్టాప్‌లో చిరాగ్గా చెమట తుడుచుకుని అసహనంగా బసు కోసం ఎదురు చూస్తూ నిల్చున్నాన్న చేబదులు తెచ్చిన రెండొందలూ ఝుమ్మని కాత్యాయని సూటిగా అడిగేసింది. తల

కొట్టేసి నట్టనిపించింది. రెండ్రోజుల్లో యిచ్చేయాలి...ప్చ్.... పన్నెండొందలు వస్తుందని పేరు. ఆయనగారి సంసారంలో ఖర్చుతడిసి మోపెడవుతోంది. కానీ ఎలా కాదనడం....రిటైరైన ఆయన .... పెద్ద కూతురి పెళ్ళికి చేసిన అప్పుకి పైసా మిగలక నాయింటి మీదకి దండయాత్ర.... అసహనంతో ఆలోచన్లు పక్కదారి పడు తున్నాయి. ఇంత పెద్ద హేండ్ బేగ్‌లో రూపాయిన్నర మించి లేదు....ఆయన దగ్గరెంతుందో, అసలుందో లేదో తెలీదు.... కనీసం రిక్షాలో వెళ్ళడమైనా కుదరని బ్రతుకై పోయింది.

మొదటిసారిగా నన్ను నేను తిట్టు కున్నాను.

వారం రోజులుగా నాకే తెలియ కుండా నాలో శేఖం మాటలు దయ్యాల్లా అంతె త్తై ఎదిగి దర్శన మివ్వ సాగాయి.

అవును....జీవితానికేం మిగిలింది ?.... యల్డీసీనుంచి యూడీసీగానైనా మార లేదాయన....తనూ....ఎన్ని పరీక్షలు రాసినా తనూ ఏ బేంక్‌లోనూ సెలక్ట్ గాలేదు....స్టేటస్ అనేది అదృష్టమూ లేక సామర్థ్యమూ ?

నాలో చిరాకు నా ప్రవర్తనలో నాకే స్పష్టంగా కన్పిస్తోంది.

పెద్ద ఆడపడుచుకి సంబంధం కుదిరింది. పదివేలు కట్నం....ఎక్కడనించి తేవాలి ?.. మొదట్లో పరాయికులం పిల్ల....వద్దన్న వాళ్ళు యివాళ తనడబ్బెలా తింటు న్నారు ? —నాకు తెలీని పిశాచమేదో నన్ను ఆవహిస్తోంది. తెలిసీ రెసిస్ట్ చేయ లేక బలహీనంగా లొంగి పోతున్నాను.

మర్నాడు—

సరిగ్గా పెళ్ళయిన ఆరో ఏడు!

కొత్త చీర ఇన్‌స్టాల్‌మెంట్ వాడిదగ్గర తీసుకున్నాను.

రాత్రి-

సినిమా కెళ్ళొచ్చేసరికి రాజీ, చిన్నా యిద్దరూ ఇల్లెగిరిపోయేలా యేడుస్తు న్నారు. ముసలాళ్ళు నిద్దరోతూంటే ఆడ పడుచు లిద్దరూ నవలా పఠనంలో....

-రాంగానే....తిట్లు......ఏడుపులు.... మూడంతా పాడై పోయింది.

ఛీ....ఇవాళకూడా బ్రతుక్కి విశ్రాంతి లేకుండా పోయింది. శేఖరంలా ఈయనా ఎందుకు ప్రోగ్రెసివ్‌గా ఆలోచించరు-నా కొచ్చిన ఆలోచనకి నేనే నిలువెల్లా వణికి పోయాను.

పదకొండు దాటాక-

ఎంతో యాంత్రికంగా....సెక్స్ కూడా జీవితంలో ఓ యాంత్రిక చర్యగా మారి పోతోందా... ఆయన గుడ్‌నైట్ చెప్పి పడుకున్నారు.

నిద్ర....నిద్ర...నిద్ర....

ఊహలు పిశాచాల్లా నృత్యం చేస్తు న్నాయి.

గుండె డప్పులా మ్రోగుతోంది.... ఎక్కడో.....ఎక్కడో......ఎక్కడో...... సర్క్యూట్ బ్రేక్ అవుతోంది....ఎందుకీ అసంతృప్తి ?


లేచి వెళ్ళి టేబుల్ లైట్ వేసి బీరువా లోంచి ఆల్బం తీసి పెళ్ళినాటి ఫొటోలన్నీ చూస్తూ కూర్చున్నాను... ....ఎన్ని ప్రేమ లేఖలు....సుధా కలం చిందించిన సుధా బిందువులు....కానీ ఆరో పెళ్ళిరోజుకల్లా...?

ఒక్కసారి చుట్టూ చూశాను. పక్క గదిలో ముసలావిడా, కూతుళ్ళూ, వరం డాలో మావగారూ, మరిదీ........ఎన్ని సంకెళ్ళమధ్య ఆనందాన్ని వెతుక్కోవడం....

"ఈ పిచ్చిగూటిలో మీరు నిజంగా ఎంజాయ్ చేస్తున్నారంటే నేను నమ్మ లేను...." శేఖర్ మాటలు షాక్స్‌లా జలదరింపచేస్తున్నాయి.

"మనిషి ఎప్పుడు సుఖపడతాడు?— తృప్తి ఉన్నప్పుడు—తృప్తి ఎక్కడుంది? అది ఇన్‌స్టింక్ట్‌ని బట్టి మారుతూం టుంది...." ఆయన మాటల్లో నాకెందుకో మొదటిసారిగా జీవం లేనట్టన్పించింది.

"తను సాధించలేడు—అనే మిస్టిక్



థాట్‌ని పెంచుకున్నప్పుడే మనిషి స్టేట్‌మెంట్స్ యిచ్చుకుంటాడు. చరిత్రలోంచీ, సాహిత్యంలోంచీ, సైకాలజీలోంచి ఉదాహరణలు వెతుక్కుంటాడు"—శేఖర్ మాటలు ఈతెల్లా....నిలువెల్లా వణుకు.... నుదుట చెమటలు పడుతున్నాయి.

ఈ ఐదు నిముషాల్లో ఈ గుసగుసల నిశ్శబ్దపు చప్పుళ్ళు పక్క గదిలోకి విన్పిస్తాయా? చంటి బాబులు లేస్తారా.... ఎంత భయం....ఎంత ఇరుకు....చాలీచాలని క్షణాలమధ్య, అందీ అందని స్వర్గాన్ని అందుకున్నామని ఊహించేసుకుని తృప్తి పడటం....

కదుల్తూన్న చేతులు అప్రయత్నంగానే ఆగాయి. కాలేజీ రోజుల్లో ఆయనా, శేఖర్ కలిసి తీయించుకున్న ఫోటో—

ఈయనఆ రోజు తన తొందరకి వత్తాసు పాడి పెళ్ళి అనక పోతే....లేదా ఈయనే శేఖరంలా కలెక్టరై....

మైగాడ్ !—

పిడుగు పడ్డట్టు ఉలిక్కి పడ్డాను.

కోటి పాములు కోరలుసాచి కాటేసినంత షాక్....ఏమిటి? తన అంతశ్చేతనలో ఊహాలిలా వక్రగతిన తిరుగుతున్నాయా?

—గభాల్న మూసేసి. లేచి లైటార్పి పక్కదగ్గరికి నడిచాను. ఫోమ్‌బెడ్స్ కొనాలన్న ఆరేళ్ళ కోరిక....ప్చ్....యిదే పట్టె మంచం నలుగురికి జన్మనిచ్చింది....

మెల్లిగా పక్కనే పడుకున్నాను.

మెత్తగా చేయి నా జుట్టు నిమురుతోంది...."నిద్ర పట్టడంలా...."

"............"

"ఎందుకు?"

జవాబు లేని ప్రశ్న....ఎందుకు? ఈ అసంతృప్తి....అశాంతి? బాధగా కళ్ళు మూసుకున్నాను....ఎంత అమాయకంగా ప్రశాంతంగా పడుకున్నారు....ఎంత తృప్తి....అలాంటిది....ఛీ....శేఖర్ లా ఈయన....ఈయనలా శేఖర్....భగవాన్ చర్య మాత్రమే నేరమా? ఊహాపాపం కాదా?

మరో అరగంట కాలం గాలం నాగుండె పొరుని అధికం చేస్తూ బరువుగా కదిలిపోయింది. సముద్రం తిరగబడ్డట్టు

ఊహాలు భయంకరంగా తాండవిస్తున్నాయి. నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోతున్నాను.

లేస్తూంటే....అదురు....వణుకు....చెమటలు....గిల్టీ....గిల్టీ....ఎంత నీచపుటాలోచన....

వంటింట్లో ఓ మూలగా గూట్లో ఉన్న దేవీ పటం ముందు నిలబడి కుంకుమ పెట్టుకుని చెంపలు వాయించుకున్నాను....కళ్ళు జలపాతాల్లా వర్షిస్తున్నాయి....నిశ్శబ్దం నిశ్శబ్ద మథనం....హారతి....అరచేతిలో ప్రమిదలా వెలిగించి ఈ ఊహని ప్రక్షాళనం చేసుకోవాలి....హారతి కర్పూరం....అరచేతిలో....అరక్షణం....క్షణం రెండు క్షణాల్లో చెయి భగ్గుమంది. కర్పూరం కిందపడిపోయింది.....ఊహ కీ వాస్తవానికీ ఎంత తేడా?!

ప్రక్షాళనం చేసుకోవడంకూడా డ్రెమటిక్‌గా యిమిటేట్ చేయబోయిన నానాకే నవ్వొచ్చింది...."ఎవరన్నారు మన జీవితంలో డ్రామా లేదని...."—ఆయన నాటకంలో డైలాగ్ గుర్తొచ్చి ఉలిక్కిపడ్డాను.

చెప్పెయ్యాలి....ఈ పాపపు ఊహని ఆయనకి చెప్పేయాలి....లేకపోతే తనకు శాంతిలేదు....బ్రతకలేదు....యింఫాసిబుల్....

వెనక్కి తిరిగేసరికి గుమ్మానికి చేతులాన్చి సూటిగా తదేకంగా చూస్తూ నిలబడి ఆయన....!

"ఏ పాపం చేశావని యిలా ప్రక్షాళనం చేసుకోవాలనుకుంటున్నావో నేనడగను....నీ మనసు కుదుట పడితే చాలు....నీ నుదుట ఆ కుంకుమ ఎంత ఎర్రగా మెరుస్తోందో నీ మనసూ అంత స్వచ్ఛమైంది....నేను నమ్మతాను...." చేయి చాపారు.

పరుగున వెళ్ళి ఆ గుండెల మీద వాలిపోయాను.

నడిపిస్తూ గదిలోకి తీసికెళ్ళారు.

చంటాడు కెవ్వుమన్నాడు.

ఆయన డ్రాయరు సొరుగంతా వెదికి సైబాల్ తీసి చేతికి రాశారు....మెకానికల్....అక్కడి కక్కడే ఆ మందురాస్తే—ఎంత డ్రెమటిక్....సిల్లీ....నేనెంత సిల్లీగా ఊహిస్తున్నాను....ఇదేం రకపు ఫోబియా?

ఆయన గుండెలు మీద వడుకుని—చెప్పేయాలి....చెప్పేయాలి....

నుదుటిమీది జుట్టు సవరిస్తూ—"ఈమధ్య నీకసలు విశ్రాంతి కరవైపోతోంది కదూ...."

లేదు....కాదు కాదు....లేదు....అనాలి.. మాటలు పెగలడం లేదు. ...."నిన్ను సుఖపెట్టపోకలేక పోతున్నానురా రాణీ...." రాణీ....ఏ కాంతంలో పిలిచే పిలుపు....అయినా తనని హాంట్ చేయలేక పోతోంది....భగవాన్....చెప్పేయాలి....

"ఇందాక....ఇం....దా....క...."

"చెప్పు....ఎందుకోసం ఈ అశాంతి...."

అబ్బా....ఎంతలాలన....ఎలా....ఎలా.. పెదవి కదలదు....ఊహూ....మరి....మరి...

"మనం ఇల్లెప్పుడు కట్టుకుంటామా అని"....మోసం....చీటింగ్ .... ఇదేంటి.... ఒకటనబోతే....యిదా బయట కొచ్చింది... గుండెకి గుండె తాకినంత దగ్గర్లో ఉన్నా ....నో....హారైజన్ చోట నింగికీ నేలకీ ఉన్నంత దూరం....కన్పించని ఎడం....

కాదు ....కాదు .... శేఖర్, క్షణంపాటు....మీకంటే గొప్పగా కన్పించాడని ....ఎలా.... ఎలా .... ఎలా .... ఏభాషలో చెప్పగలను....

జుట్టుని సుతారంగా నిమురుతూ.... పిచ్చి....అందుకా దిగులు....నీ అంతగా కోవాపరేట్ చేసే భార్య దొరకడం నా లక్...."

"నో....నేను....నేను...."ఆయన నాకు చెప్పే అవకాశాన్నియలేదు.

"నేనే పరీక్షా పాస్ కాలేక పోయాను... లక్ ఉందోలేదో తెలీదు...." —నాన్సెన్స్.. లక్ ఎందుకు....శేఖరంలా....ఛట్ ....

విసురుగా లేచాను.



"నేను పరీక్షలు పాస్ కాలేదని కోపం కదూ...కథల్రాస్తూ లైఫ్‌లో ఎదగడంలేదని నువ్వూ శేఖరంలానే అంటావా?"

ఎలా...ఎలా...చెప్పడం...కాదు...ఔను... ఔను...కాదు..ఊహూ—జీవించడం..వాస్తవం.. బ్రతకడం...మనిషికి ఏది కావాలి?

"శేఖరం అన్నట్టు మనంగానీ తొందర పడ్డామంటావా?"

"ఏమండీ..." చప్పున నోరుమూసి భోరుమని గుండెల్లో తలదాచుకున్నాను...ఈ మనిషివల్ల తను తీర్చుకోలేని కోరికల్ని... ఈ మనిషి గుండెల్లోనే తలదాచుకుని రాజీ పడటం...ఇది తృప్తికాదు....రాజీ....రాజీ పడడం...

ఊహలు ఆలోచనలు....డైలాగులు.

"తృప్తికీ—రాజీకి తేడా ఏంటో తెల్సా...."

"........"

"ఒకటి సహజంగా కలిగేది—రెండోది కలిగించుకునేది...."

స్టేట్‌మెంట్స్ మనిషి సాధించలేని దానికి చరిత్రలోనూ సాహి....చెవులు గట్టిగా మూసేసుకున్నాను. ఒళ్ళంతా ఆవిర్లు, చెమటలు భయంకరమైన ధ్వనులు వికృతంగా చీకటి నాల్కలు సాచి మీది మీది కొస్తున్నట్టు, దయ్యాలు, ఊహల పిశాచాలు చీకటి మంటలు చుట్టేస్తున్నాయి. నో వద్దు నాకీ జీవితం చాలు-అనుకోవడం రాజీపడటం తృప్తి కాదు, ఔనుకాదు కెవ్వుమన్నాను కీచుగా ఓ రాత్రి వేళ!

బల్లిలా హత్తుకుపోతున్న నన్ను బుజ్జగిస్తూ "ఏమైందిరా" లాలనగా అడిగారు

"క....క....కలొచ్చింది...."

అబద్ధం—కోరికలు దయ్యాల్లా వెంటాడితే పారిపోయే పరుగుపందెంలో లొంగిపోయేవేళ అరచిన అరుపు.

గుండెకు గుండె శబ్దం వినిపించేంత చేరువులోనూ ఒకగుండె మరొక గుండెకు చెప్పలేని బలహీనత!

ఆయన నవలలో రాస్తారు భార్యాభర్తలమధ్య కూడా చెప్పలేని రహస్యాలుంటాయి...


జీవితంలో మొదటిసారి షాక్!

"కలా....సిల్లీ ....నీ పిచ్చి"

ప్రేమగా గుండెల్లోకి తీసుకుంటున్నారు. ఏడుపు తన్నుకొస్తోంది "వద్దు....నన్ను వదిలిపోవద్దు...నాకీ జీవితం చాలు...చాలు" వెక్కివెక్కి ఏడ్చాను చంటిపిల్లలా..,ఏమిటి ఏమంటున్నాను?

పసిపాపలా జోకొట్టి నిద్రపుచ్చుతున్నారు.

అయిపోయింది...లోపలి ఊహలలోనే... నిద్రపోతే..,ఏమన్నాను... ఇందాక... ఏమన్నాను...కలా..కలా...అబద్ధం... భగవాన్ మనిషి ఎంత ఎస్కేపిస్టు—మరెంత హిపోక్రైట్..,!


యస్.యల్.మూవీస్
భోగభాగ్యాలు
కలర్
స్క్రీన్‌ప్లే. దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి B.A.
నిర్మాత. యస్. వరదామరెడ్డి B.A., B.L.
శ్రీ తారకరాము

జరీ ప్రశ్న

ఆకెళ్ళ రామచంద్రరావు

ఆరోజు—అమ్మాయిల కాలేజి దేవలోకంలా వుంది! ఆడిటోరియమ్ ఇంద్ర సభని మరిపిస్తోంది.

అక్కడికొచ్చిన ప్రేక్షకులు పుణ్యం చేసుకొన్న మానవుల్లా వున్నారు.

[illegible] అదలిస్తూ అజమాయిషీ చేస్తూ న్న లెక్చరర్స్ దిక్పాలకుల్లా వున్నారు.

స్టేజీమీద హడావుడిగా తిరుగుతున్న మేడమ్స్ మేనకా రంభల్లా వున్నారు.

ప్రత్యేక ఆహ్వానితులుగా పెద్ద కార్లలో వచ్చిన ఖరీదైన మనుషులు గంధర్వుల్లా వున్నారు.

కాలేజి కమిటీ ప్రెసిడెంట్‌గారు మాత్రం దేవేంద్రుడిలా లేరు!

సెక్రెటరీ ఆనందాదేవిగారు దేవేంద్రుణ్ణి దండించడానికి వచ్చిన అపరకాళిలా వున్నా ప్రసన్నంగా వున్నారు.

నిజానికి ఆవిడ [illegible] ప్రెసిడెంట్ [illegible] వాట్లు వేస్తూ వుంటారని [illegible] [illegible] గుమస్తాలు చెవులు కొరుక్కుని [illegible]టారు.

[illegible] తమ [illegible] పనులు చేసేస్తూ వుంటారు! [illegible] ప్రదోశ్నతి పాటకి సంతోషించి [illegible] మాతలా చిరు మందహాసా [illegible]న్నారు సెక్రెటరీ ఆనందాదేవి

ఫంక్షన్ ఆరుగంటలకే ఆరంభం కావాల్సివుంది. రాత్రి తొమ్మిది గంటల కల్లా ఎట్టిపరిస్థితుల్లోనూ కల్చరల్ ప్రోగ్రామ్స్ అన్నీ అయిపోవాలనీ, అమ్మాయిల్ని ఇళ్ళకి పంపించేయాలనీ ఆనందాదేవిగారు గట్టిగా చెప్పారు. క్రితంరోజు ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారికి.

ఆవిడ వెంటనే "అలాగేనండి. అయిదు గంటలకే ప్రారంభించి ఎనిమిది గంటలకే పంపేద్దాం." అని కూడా సలహా ఇచ్చారు.

ఈ విషయమై కల్చరల్ అసోసియేషన్ సెక్రెటరీ కనకవల్లిని కూడా హెచ్చరించారు. కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నయనతార కూడా "అలాగే మేడమ్" అంది కళ్ళు తిప్పేస్తూ.

ప్రోగ్రాం లేట్ అయితే అమ్మాయిలు ఇళ్ళకి వెళ్ళడానికి పడే అగచాట్లను వివరించి చెప్పారు. తెలుగు హెడ్ హనుమాయమ్మగారు, ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారికి వంత పాడుతూ.

"ఎందుకు మేడమ్! మీరు చూస్తారుగా!" చిటికెలు వేసింది కాలేజి ఛైర్మన్ ప్రియంవద.

ప్రస్తుతం ప్రత్యేక ఆహ్వానితులు ఆవులిస్తూ చిటికెలు వేస్తున్నారు. జాప్యాన్ని తాళలేక.

కనువిందుగా అమ్మాయిల్ని చూసుకుందామని ఎలాగోలా ఆహ్వానాన్ని సంపాదించుకు

వచ్చిన కుర్రాళ్ళు తమతమ పనుల్లో బిజీగా వున్నారు.

అక్కడక్కడ అమ్మాయిలు గుంపులు గుంపులుగాచేరి మాచింగ్‌ల గురించీ, మ్యాటినీల గురించీ పోట్లాడు కుంటున్నట్టుగా మాట్లాడు కుంటున్నారు.

కావాల్సిన కళ్ళు నిశ్శబ్దంగా తియ్యని కథలు చెప్పుకుంటున్నాయ్!

మనో వీధుల్లో యుగళ గీతాలు చిత్రీక రింపబడు తున్నాయ్!

అంతా రొద

మధురమైన గోల!

మీనా బజార్

ఫాషన్ పెరేడ్!

టైమ్ రాత్రి ఏడు దాటేసింది.

కానీ ఛీఫ్ గెస్ట్ శ్రీమతి సుమిత్రా మల్హోత్రా ఇంకా రాలేదు!

ఆవిడ రాకకోసమే అంతా నిరీక్షిస్తున్నారు; ముఖ్యంగా కాలేజి పాలకవర్గ సభ్యులు.

అందరికంటా ఆత్రంగా ఆనందా దేవి!

ఆనందాదేవి ఆ వూళ్ళో కాస్త హడావుడి కార్యక్రమాలున్న మహిళ. ఆవిడ కీర్తితోపాటు శరీరాన్ని, దాని వల్ల వచ్చే ఆయాసాన్ని, వయసు తెచ్చిన బి.పి.ని భరిస్తోంది.

ఆ వూళ్ళో మహిళా ఉద్యమానికి ఆద్యురాలు ఆనందాదేవే అంటే ఆశ్చర్యంలేదు. దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం 'గాజులు ఆడవాళ్ళు ఎందుకు వేసుకోవాలి?!' అని పెద్ద ఉద్యమం లేవదీసి తనువేసుకున్న గాజులు వున్నపళంగా తీసేసి వాళ్ళాయనకి వేసేసింది.

అలా ఇంటగెల్చిన తర్వాతే నెమ్మదిగా ఆవిడ ఊరుగెల్చు కుంది!

అసలు ఆడపిల్లలకి ప్రత్యేకమైన కాలేజీలు వుండాలని ఆవిడ చిన్నతనం లోనే బలంగా విశ్వసించింది. పెద్దయ్యాక తన ఆశయ సిద్ధికోసం అహర్నిశలూ శ్రమించింది.

ఊళ్ళో పెద్దల్ని కలుసుకుని వాళ్ళ సహకారం తీసుకుంది. చందాలు వసూలు చేసింది. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి నిధిపోగుచేసింది.

ఈ విషయంలో నీలకంఠయ్య ఆవిడకు ఆసరాగా వున్నాడు. అందుకే తరువాత అతను కాలేజీ కమిటీ ప్రెసిడెంట్ అయ్యాడు.

హైదరాబాద్ చుట్టూ తిరిగి హైరానపడి మొత్తానికి కార్యం సాధించుకు వచ్చింది ఆనందాదేవి. ఇందుకోసం ప్రత్యేకంగా కొనుక్కున్న ఖద్దరుచీరలు ఇంకా ఆవిడ బీరువాలో భద్రంగా వున్నాయి. మళ్ళీ వాటికి పని పడవచ్చు!

"విమెన్స్ కాలేజి కట్టిస్తుందట........ బొమ్మరిల్లుఅనుకుంది కాబోలు...." అంటూ వెటకారం చేసినవోళ్ళే. "మొత్తానికి ఘటికురాలే....అలావుండాలి. పట్టుదలఅంటే...." అనేసిప్లేటు ఫిరాయించేశాయి.

—ఉన్నట్టుండి కాలేజి ఆవరణలో కలకలం బయలుదేరింది!

సమయం ఎనిమిది కావస్తోంది!

అందరి దృష్టి మెయిన్ గేట్ కేసి మళ్ళింది. రోడ్ మీంచి ఇంపాలా కారు దూసుకొచ్చి కాలేజీ ఆవరణలో మెత్తగా ఆగింది.

ఆనందాదేవిగారు. నీలకంఠంగారు, ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారు— తదితర పెద్దలూ కారుకేసి పరిగెత్తారు.

శ్రీమతి సుమిత్రా మల్హోత్రా కారు దిగారు. ఆవిడకి స్వాగతం చెప్పారు. ఆనందాదేవి కమిటీ సభ్యుల్ని, ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారినీ పరిచయం చేశారు.


"గ్లాట్టూ మీట్ యూ....

"ఐ సీ............"

"వెరీ నైస్ ఆఫ్ యూ........"

-ఈ రకమైన పీసెస్‌ని తుంచితుంచి వాడుతోంది సుమిత్రా మల్హోత్రా.

ఆమె వయస్సు అలంకరణ వెనకాల దాగుండి భయంభయంగా బయటికి తొంగి చూస్తోంది!



చతుర్ముఖం

అర్థంకాని గందరగోళంలో
అంతా నాదనుకోవటం
'బాల్యం'-
'అర్థం'కాని దేదీ లేదని
చుక్కలా దిక్కులు చూసి
శూన్యానికి కాంతివ్వాలనే ప్రయత్నం
'యౌవనం'-
వయసుకూ మనసుకూ
శృతి కుదరని సంగీతం
'వృద్ధాప్యం'-
అంతా అయిపోయాక
అనుభవాల కుప్పముందు
మిగిలిందేమిటన్న ప్రశ్న
'జీవితం'-

శైలకుమార్

ఆమె మామూలుగా హిందీ సినిమాలలో కనిపించే జమిందారిణి పాత్ర ధారిణిలా వుంది!

"శ్రీమతి సుమిత్రా మల్హోత్రా గారినీ, ఆనందాదేవిగారినీ వేదికమీదికి రావలసిందిగా కోరుతున్నాం...." మైక్‌లో అప్పుడే అనౌన్స్ చేసేసింది మైక్ ప్రక్క వున్న మైనా మేడమ్.

చీఫ్ గెస్ట్ శ్రీమతి సుమిత్రామల్హోత్రా వేదిక ఎక్కారు. ఆమెతో పాటే ఆనందాదేవి, నీలకంఠం, ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారు వేదిక నలంకరించారు.

సభ ప్రారంభమయింది.

"శ్రీమతి సుమిత్రా మల్హోత్రాగారి గురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిందేమీ లేదు. మీ కందరికీ తెలిసే వుంటుంది. ఈ నాడు బొంబాయిలో వారులేకపోతే విమెన్ లిబ్ మూవ్‌మెంట్ లేదు అంటే అతిశయోక్తి కాదు. బొంబాయిలోనే కాదు; దేశం మొత్తం మీద అనేక సాహితీ సాంస్కృతిక సంస్థలతోను, మహిళా సంఘాలతోనూ వారికి దగ్గర సంబంధాలున్నాయి. మురికి పేటలకీ, దైన్య స్త్రీలకీ వారుచేసిన సహాయాలూ, త్యాగాలూ అన్నీఇన్నీ కావు. ఆవిడ క్రితం సంవత్సరమే 'పిల్లలకి తల్లులే పాలు ఇవ్వాలా?' అనే అంశంమీద స్విట్జర్లెండ్ వెళ్ళి ఉపన్యాసాలు ఇచ్చి వచ్చారు. అలాంటి ఆవిడ మనవూరు రావడం, మన కాలేజీకి చీఫ్ గెస్ట్‌గా రావడం నిజంగా మన అదృష్టం. వారు రాసిన "అబల ఆర్తనాదం" అదే గ్రంథాన్ని రష్యాలో ప్రచురించారు. ఆమెది పొగడ్తలకూ సన్మానాలకూ విముఖత చూపించే స్వభావం. ఏదైనా పని చేసి చూపెట్టాలిగాని వట్టిమాటలు కాదు అంటారామె. ఆవిడచేతలకారిణిగాని మాటకారికాదు" అంటూ సుమిత్రా మల్హోత్రా గారిని పరిచయం చేశారు ఆనందాదేవి.

కాలేజి ఆవరణంతా చప్పట్లతో మారుమ్రోగిపోయింది.

వెంటనే ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారు మైక్ దగ్గరికి వచ్చారు. గొంతు సరిచేసుకున్నారు. మరో పదినిమిషాలు సుమిత్రా మల్హోత్రా గారి గుణగణాలనూ, సేవానిరతినీ కొనియాడారు.

స్టేజికి అవతల పక్కన నిలుచున్న నయనతారను రమ్మని సైగచేశారు.

ఆ పట్టుచీర ఖరీదెంత? అనేతర్కాన్ని అంతటితో ఆపేసి నయనతార, కనకవల్లి, హారప్రియ కదలి వచ్చారు. కనకవల్లి చేతిలో ఓ ఖరీదైన కుంకుమ భరిణె కూడా వుంది!

ప్రిన్సిపాల్ పిచ్చెమ్మగారు కనకవల్లి దగ్గరనుంచి పట్టుచీర తీసుకుంటూ "సుమిత్రా మల్హోత్రాగారిని సన్మానించడం కాదు—ఇది వారి సేవాతత్పరతకూ, వ్యక్తిత్వానికీ ఏమిచ్చినా తీరదు. ఏదో చంద్రుడికో నూలుపోగులా.... కొండంత దేవుణ్ణి

అంత పత్రికోనూ పూజించలేంకదా...."
అంటూ పట్టుచీర, కుంకుమభరిణ సుమిత్రా మల్హోత్రా గారికి అందించారు.

వెంటనే ప్రేక్షక విద్యార్థినులు హర్ష ధ్వానాలు చేశారు.

స్టేజికి దగ్గరగావున్న మేడమ్స్ కళ్ళు అప్రయత్నంగా ఆచీరకి వెలకట్టనారంభించాయి. పట్టుచీర వాళ్ళ కళ్ళల్లో పడి జిగేల్ మంది!

తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శ్రీమతి సుమిత్రామల్హోత్రా అయిదు నిమిషాలు ఆంగ్లంలో ప్రసంగించారు.

అమ్మాయిల్ని బూజుపట్టిన సనాతన ఆచారాలకూ, మూఢనమ్మకాలకూ దూరంగా వుంటూనే భారతీయతను విడనాడవద్దని హెచ్చరించారు.

భావి జీవితంలో వ్యక్తిస్వాతంత్ర్యాన్ని ఆత్మగౌరవాన్ని అలవరచుకోమ్మని ఉద్బోధించారు.

వెంటనే కాలేజి కమిటీ ప్రెసిడెంట్ నీలకంఠంగారు మైక్ దగ్గరికి వచ్చారు. ఆయన ప్రసంగం ఆంగ్లంలో మొదలై ఆంధ్రంలోకి ఆగింది!

ఈలోగా అమ్మాయిలు మూడుసార్లు చప్పట్లు కొట్టేశారు.

ఆనందాదేవిగారికి ఆగ్రహం వచ్చింది. మైక్ అందుకుని రాణిరుద్రమలా గర్జించారు. ఛీఫ్ గెస్ట్ సమక్షంలో కాలేజి పరువు తీసి తనకు తలవంపులు తేవద్దు అని హితవు చెప్పారు.

టైమ్ రాత్రి తొమ్మిదిన్నర.

ఆరుగంటలకే మేకప్ చేసుకునికూర్చున్న అమ్మాయిలంతా తోటకూర కాడల్లా వాడిపోయారు.

కల్చరల్ ప్రోగ్రామ్స్ మొదలయ్యేసరికి మెల్లిగా పదిగంటలయింది.

అన్నీ పూర్తయ్యేసరికి అర్ధరాత్రి అయింది.

అప్పటిదాకా కూర్చోలేక శ్రీమతి సుమిత్రా మల్హోత్రా కల్చరల్ ప్రోగ్రామ్స్ అయిదు నిమిషాలుచూసి అర్జెంట్ పనుందని చిరునవ్వుతో బాధ కార్లో వెళ్ళి పడిపోయారు.

o o o o

ఆ రాత్రి-

ఆనందాదేవి గారికి నిద్ర పట్టడంలేదు, ఆనందంతో. పదేపదే వేదిక, సన్మానం. సుమిత్రా మల్హోత్రా ప్రసంగం, ఆ వైభవం-

చాలా మంది కాలేజి మేడమ్స్ కి కూడా నిద్ర పట్టడంలేదా రాత్రి! ఏవేవో ఆలోచనలు జంగిడి మీద ఈగల్లా ముసురుతున్నాయ్! వద్దన్నా సుమిత్రా మల్హోత్రా ఖరీదైన రూపం కళ్ళముందు కనిపిస్తోంది.

ఆమె కారు దిగిరావడం, స్వాగత వచనాలు, వేదిక ఎక్కడం, ఆంగ్ల ప్రసంగం, పట్టుచీర బహూకరణ-ఆపట్టుచీర, దాని మీద జరీ పువ్వులు—అడుగు ఎత్తు వున్న బార్డర్-వద్దన్నా ఆచీరే కనిపిస్తోంది! ఒక్కసారన్నా అలాంటి అవకాశం అదృష్టం తమకు వస్తుందా?

వాళ్ళు ఈ రకంగా ఆలోచించడానికి కారణంలేకపోలేదు. "కాలేజీకి ఫండ్స్ లేవు ఈసారికి మీరంతా కంట్రిబ్యూట్ చెయ్యాలి' అని ప్రిన్సిపాల్ నోటీసు పంపించేది స్టాఫ్ కి ఫలితంగా వాళ్ళ జీతాలలో తలో వంద కాయితానికి రెక్కలొచ్చాయి!

నిజానికి ఆరోజు రాత్రి అనేక మందికి రకరకాల ఆలోచనల్తో నిద్ర పట్టలేదు- అది వేరే విషయం!

వారం రోజుల తర్వాత ఆనందా దేవికి ఉత్తరం వచ్చింది.

మమ్మీ!

నువ్వు కులాసా అని తలుస్తాను. ఫంక్షన్ బ్రహ్మాండంగా జరిగింది, తలుచుకుంటేనే ఏదోలావుంది. మీ అల్లుడితో చెబితే ఒకటే నవ్వు! వచ్చేపడు తను ఛీఫ్ గెస్ట్ట! మమ్మీ! చీర బావుంది కానీ ఆ బార్డరే ఏమిటోగా వుంది. ఎనీవే మెనీమెనీ థాంక్స్,

వుంటా,
సుమిత్ర ■

కొత్త పుస్తకంతో కొంతసేపు

శ్రీ జయకాంతన్‌కు తమిళ సాహిత్యంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నది. ఆయనను విప్లవాత్మక భావాలుగల రచయితగా గుర్తిస్తారు. పీఠికలో "50—60ల మధ్య లక్షల సంఖ్యలో ప్రచురిత మయే బహుళ ప్రచార పత్రికల్లో సాహిత్యస్థాయినందుకున్న కథానికలు రావడంలేదన్న విమర్శ నామూలంగా ఖండించబడినది" అని రచయిత చెప్పుకొన్నారు. ఈ పుస్తకంలో మొత్తం 15 కథలు ఉన్నాయ్.

తెలుగు సాహిత్యంలో గొప్ప కథలు వ్రాసిన వారిలో ఒకరుగా పేరు పొందిన శ్రీ మధురాంతకం రాజారాంగారు ఈ కథల్ని తమిళం నుంచి తెలుగులోకి అనువదించడం ఒక విశేషం.

మొదటి కథ "అగ్నిప్రవేశం" ఇతి వృత్తం మీద తెలుగులో కూడ అనేక కథలు వచ్చాయి ఒక డబ్బుగల పెద్దమనిషి అప్పుడే యవ్వనంలో అడుగుపెట్టిన ఒక ఆడపిల్ల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆమె శీలాన్ని హరిస్తాడు. ఇది మామూలు ఇతివృత్తమే. కాని జయకాంతన్ ఆలోచనలలోని గొప్పతనం ముగింపులో కన్పిస్తుంది. కూతురు చెడపోయిందని తెలుసుకున్నతల్లి తలమీద నిప్పులు గుమ్మరించాలన్నంత ఆవేశానికిగురి అవుతుంది. కాని ఆమె అలా చెయ్యదు. కూతురికి తలంటి పోస్తుంది; ఎవరితోనూ ఈ విషయం చెప్పవద్దన్నది. చండాలం తొక్కి కాలును నరిగిపారేయం. కడుక్కొని శుభ్రంచేసుకుంటాం. మనసు పవిత్రంగా ఉన్న ఆ పసిది పాపం చెయ్యలేదంటుంది. "నా బుజ్జితల్లి! పరీక్షల్లో బాగా మార్కులు తెచ్చుకుంటుందనుకొనే దాన్ని, ఇప్పుడంటున్నా బ్రతుకులోనూ అలాగే బంగారాలు పండించుకోవాలమ్మా" అంటూ దేవుని ముందు నుంచి విభూది తీసుకొని కూతురి నొసటన విభూతిరేఖలు దిద్దుతుంది. "ఇకముందు జాగ్రతగా ఉండు, నువ్వు తప్పు చెయ్యలేదు-అసలు ఆ విషయమే మర్చిపో అని చెబుతుంది.

"నందన వనంలో సన్యాసి"

నందనవనం ఒక స్మశానం. కాటి కాపరి పేరు సన్యాసి. ఎందరో బిడ్డల్ని అతను గొయ్యితీసి పూడ్చిపెట్టాడు. కాని ఏనాడూ బాధపడలేదు. చాలా కాలానికి అతనికి ఒక కొడుకు పుట్టాడు. ఆ కొడుకు చని పోయి. నప్పుడు తన చేతుల మీదగానే పూడ్చిపెట్టాడు. అంతకు ముందు అతను పసిబిడ్డను పాతిపెట్టడంకొరకు త్రవ్వేగొయ్యికీ పూల మొక్కను పెట్టడానికి త్రవ్వే గొయ్యికీ భేదం తెలిసేదికాదు. కాని కొడుకుని పాతిపెట్టాక పసివాళ్ళ శవాలను చూస్తే పూతబడిఉన్న పెదవులను పెగల్చుకొని దుఃఖం ముంచుకొస్తుంది. కథ చెప్పిన తీరు బాగుంది.

మంచిమనసుకు మంచి కథలు-మధురాంతకం తెచ్చిన జయకాంతన్

"ఎవరి అంతర్యం వారిది"

వయసు వచ్చిన కొడుకు తండ్రికి మరో స్త్రీతో సంబంధం ఉన్నదని తెలిసి బాధ పడతాడు. అతను అంతవరకు ఒక పల్లెలో తాతగారింట్లో పెరుగుతాడు. తండ్రిని నిల దీసి తన తల్లికి అన్యాయం చేస్తున్నాడని అడుగుతాడు. కొడుకుబాధ చూసి తండ్రి మనసు కరుగుతుంది. గుంభనగా అతన్ని శాంతపర్చడానికి ప్రయత్నిస్తాడు. తను వారి కొడుకుగా ఈ విషయంలో కలుగజేసుకోవడం తన బాధ్యత అంటాడు. "అబ్బే కాదు బాబూ! ఇదినీ బాధ్యతేం కాదు. ఇందులో తలదూర్చేపాటి చొరవ పకుమారుడు న్నూ తీసుకోకూడదు." అంటాడు తండ్రి. కుమారుడు తల్లి దగ్గరకు వెళ్తాడు. తల్లి నుంచి కూడా అలాంటి సమాధానమే వస్తుంది. అది తమ దాంపత్యానికి సంబంధించిన విషయమనీ, తండ్రిని ఈ విషయంలో కలుగజేసుకొని బాధపెట్టడం సంస్కారం కాదని మెత్తగా చివాట్లు వేస్తుంది. కోపంతో కొడుకు పట్నంనుంచి మళ్ళీ పల్లెకు వెళ్ళి పోతాడు.

"పాతకాలపు వాసనలనేవి జెబ్బయి పళ్ళకు పైబడిన వాళ్ళల్లోనే వుంటాయని లేదు. ఇరవయ్యేళ్ళవారిలోనూ వుండవచ్చు." భార్యముఖంలోకి చూస్తాడు కొడుకుని తల్చుకుంటూ. ఇది గొప్ప కథ అనడానికి సందేహంలేదు.

"చీకటిలోకి"

చాలాకాలానికి ఇద్దరు స్నేహితురాళ్ళు కలుసుకుంటారు. ఒక అమ్మాయి వ్యభిచారం చేస్తూ జీవిస్తున్నది. రెండో అమ్మాయి నగ్నంగా చిత్రకారుల ముందు మోడల్‌గా నిలబడుతుంది. ఈ కథ సాధారణంగానే ఉన్నది. వ్యభిచరించే అమ్మాయి చీకట్లో బ్రతుకుతున్నట్టూ, మోడల్‌గా ఉండే అమ్మాయి వెలుగులో ఒక కళాసేవకోసం బ్రతుకుతున్నట్టూ చెప్పబడుతుంది. కాని ఆ

జయకాంతన్ కథలు

రచన : శ్రీ జయకాంతన్

వెల రు. 10-75

ప్రచురణ :

నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

న్యూఢిల్లీ.

అమ్మాయికళాసేవకోసం మోడల్‌గా తయారుకాలేదు. కేవలం కడుపుకక్కుర్తికే.

"గురుపీఠం"

సాధువులూ, సన్యాసులూ, మనదేశంలో ప్రజల మూర్ఖత్వాన్ని ఆధారంచేసుకొని బ్రతుకుతున్నారు. ఒకసోమరిపోతు ఎంగిలి తిండి తింటూ, కాల్చిపారేసిన బీడీపీకల్ని కాలుస్తూ, సంతలోపుకూ, రైలుకట్టకూనడుమ ఉన్నకోనేటిలోస్నానంచేసి స్త్రీ సౌందర్యాన్నిలొట్టలు వేసుకుంటూ సత్రం అరుగు మీద ఆ జీవితం గడుపుతూ ఉంటాడు. గడ్డంపెరిగి, మురికి ఓడుతూ బద్ధకం చేత కూర్చున్న చోటు నుంచి కదలని అతన్ని చూసి ఒకడు గురువుగా భావిస్తాడు. శుశ్రూషలు చేస్తాడు. క్రమంగా భక్తులూ పెరుగుతారు. ఉన్నట్టుండి శిష్యుడు మాయమైపోతాడు. మళ్ళీ అతను మామూలు స్థితికి వస్తాడు. మంచి సెటైర్.

"నేనున్నాను"

ఒకే సంఘటన ఇద్దరివ్యక్తులమీద విభిన్నమైన ప్రభావాన్ని కలిగిస్తుంది. ఒక కుష్ఠు బిచ్చగాడు రైలు క్రిందపడబోయిన పెద్దింటి కుంటి యువకుణ్ణి రక్షిస్తాడు—అతనికి మళ్ళీ జీవితం మీద ఆశను కలిగిస్తాడు, కాని తెల్లవారేసరికి ఆ కుష్ఠు బిచ్చగాడే రైలు కింద

పడి చనిపోతాడు—ఈ కథను మరీ సాగదీసి చెప్పడం వల్ల కొంత విసుగును కలిగిస్తుంది.

"ఆత్మదర్శనం"

ఒకరకంగా ఈ కథ బ్రాహ్మణత్వం మీద దెబ్బతియ్యడానికే రాసినట్టు కన్పిస్తుంది. ప్రతివాడూ అంటే బ్రాహ్మణకులంలో పుట్టిన ప్రతివాడూ బ్రాహ్మణుడనిపించుకోతగడు. మంత్రాలు వల్లించే చాలా మంది బ్రాహ్మణులకు ఆ మంత్రాల అర్థాలు తెలియవని తెలియ జెప్పే కథ. ఈ కథలో బ్రాహ్మణ ద్వేషం కన్పించదు.

"పొరపాట్లు నేరాలు కావు"

• ఉదయకాంతన్ కథల పేర్లు కొన్ని తమాషాగా ఉంటాయి. పేరు చదివి అదొక చిన్న కథ (Short Story) పేరు అనుకోబుద్ధి పుట్టదు. అందులో ఈ కథ పేరు ఒకటి. ఈ కథ ఇతివృత్తం దృష్ట్యా, శిల్పం దృష్ట్యా కూడా పెద్ద చెప్పుకో తగిన కథకాదు. చదవటానికి విసుగును కలిగిస్తుంది.

"అగ్రహారపు పిల్లి"

ఈ పుస్తకంలో ఉన్న కథలన్నింటిలో ఆణిముత్యం లాంటి కథ. తల్లి ఎప్పుడూ ఏదో విధంగా తప్పులు పడ్తూనే ఉంటుంది. ఆ పసి హృదయంలో కసి పెరుగుతుంది. శాడిస్టుగా తయారౌతాడు. పైకి దేవుడిలా కన్పిస్తాడు. తల్లినుంచి తప్ప ఇరుగుపొరుగు వారి సానుభూతిని సంపాదిస్తాడు. గండు చీమ కన్పిస్తే దానికాళ్ళు విరగి అదితన్నుకుంటూ ఉంటే అతని హృదయంఆనందంతో నిండిపోతుంది. ఇలాగే పందికొక్కును చంపినప్పుడు, కుక్కల్ని రాళ్ళుతీసుకు కొడితేఅది "కుయ్యో!" అంటూ పారిపోతున్నప్పుడూ ఎంతో సంతోషం కలుగుతుంది. ఇలాంటి పనులు ఎన్నో చేస్తాడు. ఎవరూ చూడకుండా పైకి మహాసాధువులా కల్పిస్తాడు. పిల్లిని గోతంలో మూసి చంపడానికి తీసుకెళ్తాడు. పిల్లిని చంపకూడదని పెద్దలు చెప్పే ఉపన్యాసాలమీద అతనికి నమ్మకం ఉండదు. చివరకు ఊరంతా చూసి భయపడే కటిక వాడి మాటలకు ఆ కుర్రవాడు మారిపోతాడు. మానవత్త్వపు విలువల్ని చాటి చెప్పిన అద్భుతమైన కథ.

"ఒక పగటివేళ ప్యాసింజరులో"

మనిషి కేవలం తన కోసమే బతకలేడు. యుద్ధం నుంచి తిరిగి వచ్చిన ఓ నడివయసు వ్యక్తికి తన ఊళ్ళో "నా" అనేవాళ్ళెవరూ ఉండరు. చెల్లెలి వరసైన ఒక దూరపుబంధువున్నా చూడాలని మద్రాసు బయలుదేరతాడు. రైల్లో ఒక స్త్రీ చనిపోతూ తన పసి బిడ్డబాధ్యతను అతనికి అప్పగిస్తుంది. అతనికి మళ్ళీ జీవితంమీద ఆశ కలుగుతుంది. ఆ బిడ్డకు తన మనమరాలని చెబుతాడు అడిగిన వాళ్ళకు.

"మూతబడిన ఇల్లు"

దొంగతనం చేసి పట్టు పడి తన్నులు తిన్నవాడు జైలునుంచి తిరిగి వస్తాడు. ఆ ప్రదేశంలోనే ఇల్లు అద్దెకు తీసుకుంటాడు. అతన్ని చూడగానే అందరికీ భయం, అసహ్యం కలుగుతాయి. అతను మారినమనిషి. కానీ అతని అంతర్యాన్ని ఎవరూ అర్థంచేసుకోరు, తెల్లవారేసరికి మళ్ళీ కన్పించకుండా ఆ ప్రాంతం నుంచి వెళ్ళిపోతాడు. అతన్ని ఒక మనిషిగా మాత్రం అర్థంచేసుకున్న ఓ పాప పాత్ర పిల్లల నిష్కల్మష హృదయానికి ప్రతీక.

"నేనేం చెయ్యను చెప్పండి"

ప్రభుత్వమే లాటరీలను నడిపించడం మనుషుల్లో జూద ప్రవృత్తిని రెచ్చగొట్టటమేనని ఈ కథలో రచయిత చెప్పారు.

"కొత్త చెప్పులు కరుస్తాయి"

మగవాడు ఆడదాని నుంచీ సుఖాన్ని పొందడానికి వెనుదియ్యడు. తానుమాత్రం వివాహానికి ముందు స్త్రీ సంపర్కాన్నిపొంద

డం తప్పులేదని భావిస్తాడు. పెళ్ళి మాత్రం అనాఘ్రాణిత పుష్పంతోనే చేసుకుంటాడు. విషయం మామూలే. అయినా చాలా బాగా చెప్పారు రచయిత.

"నిక్కి"

ఇందులోని ప్రధాన పాత్ర ఒక ఊరకుక్క. అదీ ఆడకుక్క. అవసరానికి ఓ తిరుగుకుక్క దాని వెంట పడుతుంది. దానికి పుట్టిన పిల్లల్ని ఎగబడి అందరూ తీసుకెళ్తారు. మళ్ళీ సీజన్ వస్తుంది. అది ఊరకుక్కను వెతుక్కుంటూ బయలు దేరుతుంది. ఇందులో సటిల్‌గా చెప్పిన సెటైర్ ఉన్నది. కాని సెటైర్ అందరికీ అర్థంకాక పోవచ్చును. అలాంటప్పుడు ఈ కథ అతి సాధారణంగా కనిపిస్తుంది.


జయకాంతన్ పేరు దాదాపు భారత దేశంలో అన్ని ప్రాంతాలవారికీ తెలిసే ఉంటుంది.

శ్రీ జయకాంతన్ కథల్ని చదివాక అంతకంటే చాలా గొప్పగా, ప్రతిభావంతంగా, ప్రగతిశీల భావాలతో కథలు వ్రాసినవారు తెలుగులో ఎందరో ఉన్నారని పించింది. జయకాంతన్ కథలలో స్పష్టత లేదు: స్పష్టత కథకు ఉండవలసిన ప్రధాన గుణం.

అసాధారణమైన విషయాలను కూడా అతి సరళంగా, హృదయాలకు హత్తుకునేట్లు చెప్పే నేర్పు ఈ రచయితకు ఉన్నది.

ఒక మంచి రచయిత కథలను ఎన్నో భాషలలో ప్రచురించిన నేషనల్ బుక్ ట్రస్టువారు అభినందనీయులు. ఇలాగే రాచకొండ, కాళీపట్నం, బీనాదేవి, మధురాంతకం మొదలైనవారి కథల్ని కూడా అన్ని భాషలలోకి అనువదించి ప్రచురించే బాధ్యతను నేషనల్ బుక్ ట్రస్టువారు తీసుకుంటే తెలుగులోని గొప్ప కథల్ని అన్ని భాషలవారూ చదివే అవకాశాన్ని కల్పించినట్టు అవుతుంది.

-వాసిరెడ్డి సీతాదేవి



బళ్ళు తెరిచారు

పిసుపాటి ఉమామహేశ్వరమ్

బళ్ళు తెరిచారు.

మధ్యతరగతి కుటుంబరావులకి మరో సారి ఎమర్జెన్సీ పెట్టేశారు.

పెళ్ళిళ్ళ సీజనూ, ఊరగాయల సీజనూ, ఆ వెనక స్కూల్స్ రీఓపెనింగ్ సీజనూ.... అయ్యా—ఇదీవరస....

కొత్తబట్టలు....కొత్త పుస్తకాలు (బ్లాకులో....అవీగుడా ప్రభుత్వపు అప్పు తచ్చుల్తో)....యూనీ ఫామ్సైతే మరీ ఎమర్జెంటు....వెహికిల్స్‌కి ఆక్సెసరీస్ ఉన్నట్టు యూనీఫారం నంటిపెట్టుకుని షూస్, సాక్స్, బెల్ట్, టై, రిబ్బన్స్, బాడ్జెస్.... గట్రా...., గట్రా ఎన్నెన్నో....ఫీజుల సంగతి సరే సరి.... కుటుంబ నియంత్రణ పాటించని కొంపల్లో సాక్షాత్తూ ఆ సరస్వతీదేవి వేసే ఉరిశిక్ష—ఈతంతులూ.... తమాషాలూ....

వెకేషన్సులో విశ్రాంతి తీస్కునే తల్లులకి మళ్ళీ ఏడాది పొడుగు డ్యూటీలు.... పిల్లలందరికీ మేలుకొలుపులు....బాత్రుం దగ్గర క్యూలు....కంచాల దగ్గర కుయ్ కుయ్‌లూ....బాక్సులూ, వాటర్ బాగ్‌లూ ....డ్రెస్సులూ, మేకప్పులూ....మధ్యమధ్య పైకప్పు ఎగిరిపోయే ఏడుపులూ....శ్రీవారి హడావుడిలమధ్య రిక్షావాడి తొందరలు.... నడకా పరుగూ కాని స్థితిలో నరములు విరిగే పని. పగలూ రాత్రీ యింట్లో 'చదివింపులకై "వొడ్డింపులు'....వీటితో ప్రాణం చావొచ్చి సన్యాసం మీదికి మనసు పోవడం....

ఇవన్నీ ఇలా ఉంటే....

కొత్తగా స్కూల్లో చేర్పించవల్సిన తలిదండ్రుల కేసులు మరీ దారుణం....

వీధిబళ్ళో చదూకున్న తలిదండ్రుల గ్గూడా కాన్వెంట్ స్కూల్స్ కావాలి.... చింకిలాగూ చీమిడిముక్కు పిల్లలు గూడా 'మమ్మీ'....'డాడీ'....అనాలి....వీళ్ళ నాదుకోడానికి ఎన్ని 'తడికె! 'పాకల' 'సెయింట్ కాన్వెంట్స్' లేచినా ఇంకా కొరతే.... కడుపుతో ఉన్నప్పట్నించీ కాకా పట్టినా, డొనేషన్ స్కూల్స్‌లో రిజర్వేషన్స శూన్యం. బోర్డులు చూసి బోల్తా పడ్డ వాళ్ళు లేచేసరికి ఆర్నెల్ల పరీక్షలు 'హలో' అంటాయి....ఆ దెబ్బతో కట్టిన డొనేషన్లకీ, స్పెషల్ టర్మ్ ఫీజులకీ నీళ్ళొదులుకోలేక కళ్ళొత్తుకుంటూ....

మరో ప్రహసనం ట్రాన్స్‌ఫర్స్....

ఏళ్ళతరబడి ఎదురు చూసిన ట్రాన్స్‌ఫర్ వెళ్ళబోయే ఊళ్ళో అన్ని స్కూల్స్ లోనూ సీట్లయిపోయేక వస్తుంది....సంసారం ఎత్తలేక ఉంచలేక....రిలీవర్ కోసం జపం చేస్తూ....అపూరూ ఈవూరూ మధ్య మీటర్ రాళ్ళను పలకరిస్తూ....ఆడిట్లూ ఇన్‌స్పెక్షన్స్ అవాంతరాలకి బలైపోతూ కొత్త ఊళ్ళలో కొత్త ఇన్‌ఫ్లుయెన్సులు పుట్టించలేక....స్టాండర్డ్ ఉన్న స్కూల్లో సీటు దొరక్క....సీటు దొరికే స్కూలు స్టాండర్డ్‌కి సర్దుకుపోలేక........కొండొకచో ఎందుకొచ్చిన గొడవలే అని పాత ఊళ్ళో కంటిన్యూ ఐపోడం....దాంతో రెండూళ్ళ మధ్య షటిల్....లీవ్ వేస్ట్....మనీ వేస్ట్.... హెల్త్ డౌన్....అక్కడ అదుపులేక పిల్లలు కట్టు తప్పిపోతుండడం.....అయ్యా......ఈ కష్టాలనంతం....

ఇక పోతే ప్లేటుకి రెండోవేపు....

బళ్ళు తెరిచారు,

నిన్నటివరకూ నిర్మానుష్యంగా ఉన్న స్కూల్స్‌లో మళ్ళీ పిల్లల సందడి....(శెల వుల్లో అద్దె కిచ్చుకుంటే పెళ్ళిళ్ళ సందడి తప్పించి)....చాలామంది ప్యాసయ్యి పై క్లాసులోకెళ్ళేవాళ్ళూ.... కారణాంతరాల చేత కొంతమంది అదే క్లాసులో దిగడి పొయ్యేవాళ్ళు....అన్ని క్లాసుల్లోనూ కొన్ని న్యూ ఎడ్మిషన్స్ కొత్తమొహాలూ...

ఓవక్క శెలవుల తర్వాత ఫ్రెండ్స్‌ని కల్సుకున్న ఆనందమైతే....మరోపక్క ట్రాన్స్‌ఫర్ కేసుల కొత్త ఊరు బెదురు చూపులు....తప్పి సీనియర్లయిపోయిన ఆకతాయి కుర్రాళ్ళ దుడుకు చేష్టలు.... ప్యాసైన వాళ్ళదంతా ఓ ప్రపంచమైతే ....తప్పినవాళ్ళదంతా ఓ ప్రపంచం....

ఎంతైనా....,కొత్తబట్టలూ......కొత్త పుస్తకాలూ....కొత్త మొహాలూ....కొత్త స్నేహాలూ.....కొత్త వాతావరణం........ కొత్త....కొత్త....అంతా కొత్త........ఈ కొత్తలో పాఠాలుండక......బోలెడు తీరిక ....అంచేత పాత స్కూలు విశేషాలూ.... కొత్త టీచర్ల మేనరిజమ్స్....కొత్తవారి ముందు పాతవారి వినయాలూ....కొత్త పిల్లల ముందు పాత టీచర్స్‌మీది జోక్స్.. పక్కఊరి పిల్లలమీద స్థానిక రౌడీపిల్లల ఆగడాలూ....కొత్తగా జతపడే జట్లూ.... అంచేత విడిపోయే పాతజట్లూ....అదో తమాషా.

ప్రెస్‌నించి ఫ్రెష్‌గా వొచ్చిన పుస్తకాలు స్కూలు తెరిచిన కొత్తలో పిల్లల చిరునవ్వుల కేమాత్రం తీసిపోవు. పైగా అభిమాన తారల అట్టబొమ్మల్తో మరీ పేట్రేగిపోతాయి. హైక్లాసు పుస్తకాలు కాబట్టి పెద్దవాళ్ళమైపోయామన్న భ్రమలో ఒకటికి పదిసార్లు తిరగేస్తారు. నోట్సు లెంతో శ్రద్ధగా రాయడం మొదలెడ్తారు. కొత్తలో హోంవర్క్ తక్కువుంటుంది గనకా, పాఠాలు తేలిగ్గా ఉంటాయి కనకా యమ ప్రాంప్ట్‌గా ఉండి బండబ్బాయిలు గూడా టీచర్ల మెప్పు సంపాయిస్తారు. కొత్త మోజులో పాఠాలు శ్రద్ధగా వింటారు కాబట్టీ, కవరైన పోర్షను కొద్దిగానే ఉంటుంది కాబట్టి మొదటి టెస్టులో వాళ్ళు మంచి మార్కులే తెచ్చుకుంటారు. ఆల్‌టైం ఫస్ట్ రాంకర్సుతో పోల్చుకుని మనమూ ఫర్లేదనుకుంటారు.

కానీ-రోజులు గడిచేకొద్దీ కొత్త పాత బడిపోతుంది. పాఠాలు పరమ బోరని పిస్తాయి. హోంవర్కు తలకి మించిన బరువౌతుంది. పరిచయాలు పాతబడతాయి. స్నేహాలు సమసిపోతాయి. వీటికి తోడు మధ్యమధ్యలో పరీక్షలొచ్చిపోతూంటాయి. మార్కులు తక్కువొస్తుంటాయి. తిట్లూ, చీవాట్లూ ఎక్కువౌతూంటాయి. దాంతో.. స్కూలు కెళ్ళి రావడం దినచర్యలో ఒక భాగమైపోతుంది....ఫ్లడ్ లైటేసి వెతికినా పిల్లల మొహాల్లో కళాకాంతులుండవ్.... జీవితం యాంత్రికమైపోతుంది. మొదట్లో ఉన్న సంబరం....ఉత్సాహం మళ్ళీ రావాలంటే పరీక్షలు పెట్టి శలవు లిచ్చేసి మళ్ళీ బళ్ళు తెరవాల్సిందే. ■

'అవిరామం'

నా చూపుల పాదాలకింద
రోడ్డు ముక్కలు ముక్కలుగా తెగి
బావురుమంటోంది
నా కాళ్ళమీద మొలిచిన కళ్ళకు
ఆకాశం అంతా అలుక్కుపోయి
వెదికే అరుణవర్ణం అగుపించదు
అయినా—
నా ఆశల అమృతం తాగి
పైకెగసిన మనో విహంగం
మాత్రం
తన ప్రయత్నం మానదు

బి. చంద



దాసరి పుట్టినరోజు పండగ

దర్శకత్వం, స్క్రీన్ ప్లే, మాటలు, పాటలు, కథ సినిమాకి సమకూర్చగల బహు కొద్దిమందిలో దాసరినారాయణరావుఒకరు ఈ మధ్యనే ఆయన పుట్టిన రోజు పండుగ జరిగింది. రంగురంగులు గా భారీఎత్తులో పండుగ జరిపారు. సినిమా పరిశ్రమలో ప్రముఖులంతా వచ్చేరు—దాదాపు సినిమా పరిశ్రమ కదలివచ్చింది ఆయన్ని అభి నందించడానికి — ఇంచేత ఆయనమీద వాళ్ళందరికి ఎంత ప్రేమాభిమానాలు వున్నాయో ఇట్టే తెలిసి పోతుంది.

"పాలు - నీళ్ళు"

నిర్మాత శ్రీ రామినేని సాంబశివరావు ఇటీవల హోటల్ నటరాజ్, విజయవాడలో గెట్-టు-గెదర్ ఏర్పాటుచేసి తమ పిక్చర్ తెలుగుచిత్ర ఇంటర్ నేషనల్, పాలు-నీళ్ళు తాలూకు హిందీ గాయని ఆశాభోంస్లే ఆలాపించిన.

1) "ఇది మౌనగీతం ఒక మూగరాగం"
2) "ప్రేమ, ప్రేమ, ప్రేమ
3) "నేనే.... నేనే....స్త్రీమూర్తిని;
నేనే స్త్రీ మూర్తిని
4) "ఆశ....నూరేళ్ళు, పాశం మూన్నాళ్ళు

పాటలను వినిపించారు. పాలు - నీళ్ళు టైటిల్ కు సంబంధించిన విధంగా పాటలు విలేఖరులందరికి ఇచ్చారు. పత్రికా విలేఖరులందరు నిర్మాత శ్రీ రామినేనిని అభినందించారు.

'తెలుగు తెరకు భగవద్గీత'

పుస్తకం, రేడియో, రికార్డులువున్నాయి భగవద్గీతప్రచారం నిమిత్తం-కాగా మొదటిసారిగా "ఈ మద్భగవద్గీత" చిత్రంగా రూపొందిస్తున్నారు-రంగుల్లోకి. విదేశాల్లో కూడా విడుదల చెయ్యడం కోసం సబ్ టైటిల్ ఏర్పరిచే ఆలోచన లేక పోలేదు.

"సౌమిత్రి" దర్శకత్వంలో ఈ చిత్రానికి అంతా కొత్త తారలే!

దర్శకత్వం, మాటలూ సౌమిత్రి కాగా కెమెరా యస్. రామకృష్ణారావు నిర్వహిస్తున్నారు. బి. గోపాలం సంగీతం చేపట్టారు. అతి త్వరలోనే తారకరత్నఫిలిమ్స్ వారు హైదరాబాద్ లో నిర్మిస్తారు.

తెరకెక్కిన నవల

ప్రముఖ రచయిత శ్రీ ఎర్రంశెట్టిశాయి నవల "ప్రేమకు ఫుల్ స్టాప్ వుందా" ఎందరో చదివే వుంటారు-ఈ నవలనిఆధారం చేసుకుని ఓ హాస్యచిత్రం నిర్మాణమవుతోంది-పేరు" మా యింటిప్రేమాయణం" చంద్రమణి ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్న


దాసరి నారాయణరావు
తెలుగు చిత్ర ఇంటర్నేషనల్
ప్రేమకు అర్థం! పెళ్ళికి నిర్వచనం!!
పాలు - నీళ్ళు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: రామినేని
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS

ఈ చిత్ర నిర్మాణం ఆరంభమైంది.

ఈ చిత్రానికి కథ, మాటలు ఎర్రంశెట్టి శాయి సమకూర్చారు. పాటలు ఆరుద్ర, జాలాది, గోపీ రాశారు. సంగీతం జె. వి. రాఘవులు నిర్వహిస్తున్నారు. కెమెరా వి. ఎస్.ఆర్, కృష్ణారావు. చిత్రానువాదం, దర్శకత్వం అలూరు రవి.

చంద్రమోహన్, సులక్షణ, ప్రసాద్ బాబు, జ్యోతి, నూతన్‌ప్రసాద్, రమాప్రభ, హరిబాబులు—ఒప్రత్యేక పాత్రలో చిరంజీవి-నటిస్తున్నారు.

"సీతాకోకచిలుక"

శంకరాభరణం, ఏడిద నాగేశ్వరరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకులు 'భారతీ రాజా'. ఈ మధ్య ఏర్పాటు చేసిన సమా వేశంలో చిత్రంలోని ముఖ్యపాత్ర ధారులు మురళీ, అరుణలను పరిచయం చేశారు ఆయన.

పెద్దఖర్చుతో కన్యాకుమారిలోనిర్మించ దలిచారు ఈ చిత్రాన్ని నిర్మాతలు. భాష గాని భాషాదర్శకులు, పాత్రంగాని ప్రాంతంలో ఆరంభిస్తున్నారా చిత్రాన్ని-గొప్ప ధైర్యమే! ఈ చిత్రంలో ముఖ్యపాత్రల్లో శరత్ బాబు, అల్లురామలింగయ్య, సాక్షి రంగారావు, రాళ్ళపల్లి, ధమ్ నటిస్తున్నారు లక్ష్మి ఫిలింస్ విడుదల చేస్తారు ఈ చిత్రాన్ని.

మౌనగీతం

క్రియేటివ్ కమర్షియల్స్ బేనర్ మీద ఈ వర్ణ చిత్రాన్ని కె. యస్. రామారావు నిర్మిస్తున్నారు.

మహేంద్ర దర్శకత్వంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహంచేస్తున్నారు చిత్రానికి పాటలు ఆత్రేయ, సంగీతం ఇళయరాజా సమకూర్చారు. కెమెరా అశోక్ కుమార్ నిర్వహించారు-ఈచిత్రంలో ముఖ్యపాత్రలను సుహాసిని, శరత్ బాబు, ప్రతాప్, మొహన్ ధరిస్తున్నారు.

పక్కింటి అమ్మాయి

ఈ హాస్యరస వర్ణ చిత్రం నాగార్జునా ప్రొడక్షన్స్ పతకంపై నిర్మిస్తున్నారు. "గోపాలరావుగారి అమ్మాయి" చిత్రం నిర్మించిన ఎ. సారధి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, దర్శకత్వం, కె. వాసు చేపట్టారు మాటలు, సత్యానంద్ సంగీతం చక్రవర్తి, కెమెరా ఎన్. గోపాల రెడ్డి, కళ, బి. ఎన్. కృష్ణ, కూర్పు ఎన్. మహేశ్వరరావు సమ కూరుస్తున్నారు. జూన్‌లో జరిగే ఆఖరి షెడ్యూల్‌తో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది.

ముఖ్యపాత్రలు జయసుధ. సారధి, చక్రవర్తి ధరిస్తున్నారు.

రామాపురంలో సీత

ఈ చిత్రాన్ని ఆర్. కె. మువీస్ పతకంపై నటుడు రామకృష్ణ సమర్పిస్తున్నారు ఈ వర్ణ చిత్రం పాటల రికార్డింగ్ జరిగింది.

ఈ చిత్రానికి దర్శకత్వం ధవళసత్యం వహిస్తున్నారు. సంగీతం జె. వి. రాఘవులు, కెమెరా ఉదయరాజ్ సమకూరుస్తున్నారు.


ప్రధానపాత్రలలో రామకృష్ణ, సుజాత, చంద్రమోహన్, పి. యల్. నారాయణ, సాక్షిరంగారావు, భీమరాజు, చిట్టిబాబు, పుష్పకుమారి, రమాప్రభ, మమత నటిస్తున్నారు.


జ్వాల

ఈ వర్ణచిత్రాన్ని అన్నపూర్ణా మూవీ క్రియేషన్స్ పతకంపై నిర్మిస్తున్నారు.

ఈ చిత్రానికి సలీమ్ జావేద్‌లు కథ సమకూర్చారు. పాటలు, మాటలు వేటూరి సుందరమూర్తి (సమ) కూరుస్తున్నారు. సంగీతం యం. ఎస్. విశ్వనాధన్ నిర్వహిస్తున్నారు.

రజనీకాంత్, లక్ష్మి, శ్రీప్రియ, రాజన్ బాబు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.


మురళీమోహన్ సమర్పించు
కె.బాలచందర్
తప్పక చూడండి!
రామదండు
దర్శకత్వం: N.S. మణి
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS.



ప్రతాప్, సుహాసినిల "మౌనగీతం"

Edited & Published by V. Leelavathy Raghavaiah, at 1-8-4/1/1 Chikkadpalli, Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers, 1-8 4/1/1 Chikkadpalli, Hyderabad-500 020